SAMAYAM

epaper.samayamdaily.net

APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక

తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131



సంపుటి: 19 | సంచిక: 90 | ఎడిటర్ : విక్రం కుమార్ | మంగళవారం 20 జనవరి 2026 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 14 | వెల:రూ.10 |




# భారత్‌కు యూఏఈ అధ్యక్షుడు

## స్వయంగా వెళ్లి స్వాగతించిన ప్రధాని

- ఇరాన్ సంక్షోభం వేళ.. భారత్‌లో పర్యటన..

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మొహమద్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్ ఇండియా పర్యటనపై ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. కేవలం రెండు గంటల పర్యనటలో భాగంగా సోమవారం ఇండియా చేరుకోగా, ఏకంగా ప్రోటోకాల్ బ్రేక్ చేసి ప్రధాని మోదీ ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లి ఆహ్వానించారు. ఇద్దరు నేతలు కౌగిలింతలు ఇచ్చుకుంటూ.. శుభాకాంక్షలు చెప్పుకుంటుండటం చూస్తుంటే దేశాల మధ్య ఉన్న వ్యక్తిగత బంధం ఏంటో స్పష్టంగా అర్థమవుతోంది. రెండు దేశాల మధ్య రక్షణ, వాణిజ్య, ఇంధన, ప్రాంతీయ భద్రతలో భాగంగా ఇది చాలా ప్రాముఖ్యతతో కూడుకున్నదిగా రాజకీయ విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు.

4



# మేడారంలో గద్దెల పునఃప్రారంభం

## కుటుంబంతో కలిసి పాల్గొన్న సీఎం రేవంత్

**ములుగు, జనవరి 19:** మేడారంలో గద్దెలు, ఆలయ ప్రాంగణాన్ని సీఎం రేవంత్‌రెడ్డి పునఃప్రారంభించారు. అనంతరం తన కుటుంబంతో కలిసి వనదేవతలు సమ్మక్క, సారలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మనవడితో కలిసి నిలువెత్తు బంగారాన్ని సీఎం సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా గద్దెల ప్రాంగణంలో పైలాన్‌ను రేవంత్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు కోమటిరెడ్డి, సీతక్క, కొండా సురేఖ, వరంగల్ మేయర్ సుధారాణి ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సిఎం మేడారం రాక సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.





# మరోసారి వార్తల్లో సత్యం కంప్యూటర్స్ స్కామ్



**హైదరాబాద్, జనవరి 19:** భారతదేశ ఆర్థిక చరిత్రలోనే అతిపెద్ద కార్పొరేట్ మోసాల్లో ఒకటిగా పేరుగాంచిన సత్యం కంప్యూటర్స్ స్కామ్ మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ స్కామ్‌కు సంబంధించిన జన్వాడ భూముల వ్యవహారం చర్చనీయాం శంగా మారింది. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉన్న విలువైన భూములు, ముఖ్యంగా జన్వాడ ప్రాంతంలోని ల్యాండ్స్, సత్యం స్కామ్‌లో భాగంగా అక్రమంగా కొనుగోలు చేశారనే ఆరోపణలు చాలా కాలంగా ఉన్నాయి.

మిగతా 2 లో



### జన్వాడ భూములపై నాంపల్లి ప్రత్యేక కోర్టు విచారణ

### సత్యం రాజుతో పాటు 213 మందికి న్యాయస్థానం నోటీసులు

4

# బీజేపీ నూతన అధ్యక్షుడిగా నితిన్



- ఆయనకు మద్దతుగా నామినేషన్లు
- పోటీలో ఎవరూ లేకపోవడంతో ఏకగ్రీవం
- నేడు ప్రముఖుల సమక్షంలో ప్రమాణ స్వీకారం

బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబిన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్ష పదవి కోసం జరిగిన ఎన్నికలో ఆయనొక్కరే నామినేషన్ వేయడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. నేడు(మంగళవారం) బీజేపీ 12వ జాతీయ అధ్యక్షుడిగా ఆయన పదవి బాధ్యతలు స్వీకరించనున్నారు.

4



# ప్రతి ఇంటిని సోలార్ ఎనర్జీ కేంద్రంగా మార్పు

- ఆదాయంతో పాటు విద్యుత్ ఆదా.. 81 పైలట్ ప్రాజెక్టులు
- బోనకల్లులో ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2



## మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ ఇన్‌చార్జులు

ఆదిలాబాద్‌కు సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్‌కు ఉత్తమ్

2



## ఉన్నతాధికారులకు లంచాలు

- మంత్రి కోమటిరెడ్డి కుటుంబానికి చెందిన సుశీ ఇన్‌ఫ్రాకు సీబీఐ షాక్
- కేసుకు సంబంధించి ఎఫ్ఐఆర్ కాపీని విడుదల

2





# గ్రీన్ హైడ్రోజన్‌కు చిరునామాగా ఏపీ

- తిరుపతిలో స్పేస్ సిటీ ఏర్పాటు చేశాం
- ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేశాం
- తెలుగు డయాస్పోరా సమావేశంలో సీఎం చంద్రబాబు
- జ్యూరిచ్‌లో ఎన్నారై టీడీపీ నేతల ఘన స్వాగతం

**అమరావతి :** ఏపీ ప్రజలకు బంగారు భవిష్యత్ కల్పించే బాధ్యత తనదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. ప్రస్తుతం గ్రీన్ హైడ్రోజన్‌కు ఏపీ చిరునామాగా మారిందని పేర్కొన్నారు. విశాఖపట్నం, తిరుపతి, అమరావతి రీజియన్లుగా విభజించి అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. తిరుపతిలో స్పేస్ సిటీ ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. విశాఖపట్నానికి వేల కోట్ల రూపాయలపెట్టుబడులు వస్తున్నాయని వివరించారు. ప్రపంచంలోనే అతి తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని తెలిపారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేశామని వెల్లడించారు. 2026లో డ్రోన్ ట్యాక్సీ, డ్రోన్ అంబులెన్స్‌లు వస్తాయని వివరించారు. ప్రతి ఒక్కరి డిజిటల్ హెల్త్ రికార్డులు తీసుకొస్తామని సీఎం ప్రకటించారు. స్విట్జర్లాండ్ జ్యూరిక్‌లో

మిగతా 5 లో



## పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా చర్యలొద్దు

తెలంగాణ హైకోర్టు విచారణ..

ఫిబ్రవరి 25కు వాయిదా

2

## ప్రపంచంలో మానవ వనరుల కొరత

### అందుకు భారత్ వద్ద సమాధానం ఉంది

భారత రాయబారి మృదుల్ కుమార్‌తో భేటీలో చంద్రబాబు

5






# పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా చర్యలొద్దు

## తెలంగాణ హైకోర్టు విచారణ.. ఫిబ్రవరి 25కు వాయిదా

**హైదరాబాద్, జనవరి 19:** కాళేశ్వరం పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. కాళేశ్వరంలో జరిగిన అక్రమాలు, అవినీతి ఆరోపణలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టును సవాలు చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ చీఫ్ సెక్రటరీ ఎస్‌కె జోషి, సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ దాఖలు చేసిన పిటిషన్లపై సోమవారం హైకోర్టు విచారణ జరిపింది. కేసీఆర్, హరీష్ రావ్ తరఫున సుప్రీం కోర్టు సీనియర్ కౌన్సిల్ సుందరం వాదనలు వినిపించారు. ఈ కేసుపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కౌంటర్ దాఖలు చేసింది. ప్రభుత్వ కౌంటర్‌కు పిటిషనర్లు రిప్లై ÷ల్ చేశారు. రిప్లైకు ప్రభుత్వం రిటన్ సబ్మిషన్ ఇచ్చేందుకు సమయం కావాలని హైకోర్టును అడ్వకేట్ జనరల్ కోరారు. ఫిబ్రవరి 20లోపు లిఖితపూర్వకమైన సబ్మిషన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు.. తదుపరి విచారణను ఫిబ్రవరి 25కు వాయిదా వేసింది. అప్పటి వరకు పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు స్పష్టం చేసింది.

# ఉన్నతాధికారులకు లంచాలు సుశీ ఇన్‌ఫ్రాకు సీబీఐ షాక్

**న్యూఢిల్లీ, జనవరి19:** తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కుటుంబానికి చెందిన సుశీ ఇన్‌ఫ్రా కంపెనీకి సీబీఐ షాకిచ్చింది. కాంట్రాక్టు పనుల కోసం ప్రభుత్వ ఉద్యోగులకు లంచం ఇస్తూ సుశీ ఇన్‌ఫ్రా కంపెనీ అడ్డంగా దొరికిపోయింది. ఈ సుశీ ఇన్‌ఫ్రా లంచాల బాగోతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దాంతో సుశీ ఇన్‌ఫ్రా నేరపూరిత కుట్రకు పాల్పడిందంటూ ఢిల్లీ సీబీఐ అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.సీబీఐ నమోదు చేసిన ఆ ఎఫ్ఐఆర్‌లో మంత్రి కోమటిరెడ్డి కుటుంబానికి చెందిన సుశీ ఇన్‌ఫ్రా కంపెనీ ఎ-15 గా ఉన్నది. సీనియర్ సెక్షన్ ఇంజనీర్ సంతోష్ కుమార్‌కు భారీగా లంచాలు ఇచ్చినట్టు సీబీఐ విచారణలో బయటపడింది. నార్త్ ఈస్ట్ ఫ్రాంటియర్ రైల్వేలోని పనుల కోసం అధికారులకు సుశీ ఇన్‌ఫ్రా లంచాలు ఇచ్చినట్లు గుర్తించింది. సెక్షన్ ఇంజనీర్ సంతోష్ కుమార్ అకౌంట్లలో దాదాపు రూ.1 కోటి వరకు సుశీ ఇన్‌ఫ్రా లంచాలు జమచేసినట్లు తేలింది. దీన్ని సీబీఐ ఆధారాలతో సహా బయటపెట్టింది. కేసుకు సంబంధించి ఎఫ్ఐఆర్ కాపీని విడుదల చేసింది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు సిట్ నోటీసులు

## నేడు విచారణకు హాజరు కావాలని ఆదేశం

**హైదరాబాద్, జనవరి 19:** తెలంగాణ రాష్ట్ర ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసును దర్యాప్తు చేస్తున్న సిట్ నోటీసులు ఇచ్చింది. మంగళవారం ఉదయం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని హరీష్ రావుకు పంపిన నోటీసుల్లో పేర్కొంది. ఈ కేసులో ఇతర నిందితులు ఇచ్చిన సమాచారం ఆధారంగా హరీష్ రావుకు సిట్ నోటీసులు పంపించింది. ఇటీవల ఫోన్ ట్యాపింగ్ కేసులో సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రభాకర్ రావు విచారణపై దర్యాప్తు సంస్థను సుప్రీం కోర్టు ప్రశ్నించింది. ఇప్పటికే రెండు వారాల కస్టడీకి అనుమతించామని, ఇంకెంత కాలం విచారణ కొనసాగిస్తారని ప్రశ్నించింది. ఈ కేసులో విచారించడానికి ఇంకా ఏమి మిగిలి ఉందని ప్రశ్నించింది. ప్రభాకర్ రావు విచారణను త్వరగా పూర్తి చేయాలని సుప్రీం కోర్టు ఆదేశించింది.


# స్పీకర్‌పై బీజేపీ కోర్టు ధిక్కరణ కేసు

## నోటీసులు జారీ చేసిన సుప్రీం

**హైదరాబాద్, జనవరి 19:** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డ ప్రసాద్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది. బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ వ్యాజ్యం దాఖలు చేయడంతో సర్వోన్నత న్యాయస్థానం ఆ పిటిషన్‌పై విచారణను వాయిదా వేసింది. అయితే మహేశ్వర్‌రెడ్డి పిటిషన్‌పై సమాధానం చెప్పాలని స్పీకర్‌కు నోటీసులు ఇచ్చింది. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో సుప్రీంకోర్టు తీర్పును స్పీకర్ అమలు చేయలేదని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పిటిషన్ వేశారు. దాంతో సమాధానం చెప్పాలంటూ స్పీకర్‌కు సంజయ్ కరోల్ ధర్మాసనం నోటీసులు ఇచ్చింది. అదేవిధంగా మహేశ్వర్‌రెడ్డి పిటిషన్‌ను పాడి కౌశిక్‌రెడ్డి, కేటీఆర్ పిటిషన్‌లతో జతచేసింది. అన్ని పిటిషన్‌లపై కలిపి విచారణను ఫిబ్రవరి 6వ తేదీకి వాయిదా వేసింది.

# మంత్రి వివేక్‌ను అడ్డుకున్న భూ నిర్వాసితులు

**మంచిర్యాల, జనవరి 19:** జిల్లాలోని చెన్నూరు పట్టణంలో మంత్రి వివేక్ ను, అధికారులను భూ నిర్వాసితులు నిలదీశారు. నూతన ఏటీసీ అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ భవనానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన భూనిర్వాసితులు మాట్లాడుతూ ఏటీసీ భవన నిర్మిస్తున్న ప్రాంత భూములు తమవని తమకు కనీస సమాచారం లేకుండా భూములను ప్రభుత్వం లాక్కోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక దశలో కలెక్టర్ భూనిర్వాసితులపై మండిపడ్డారు, ఈ భూములన్ని ప్రభుత్వ భూములని, ఎలా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ప్రశ్నించారు. ఎవరికి డబ్బులు ఇచ్చారు. వాళ్లని అడగాలని మండిపడ్డారు.అదేవిధంగా చెన్నూరు పట్టణంలో చెన్నూరు మున్సిపాలిటీలోని పలు వార్డులలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభానికి వచ్చిన మంత్రికి మహిళలు నిలదీశారు. తమకు సంక్షేమ పథకాలు రావడం లేదంటూ మండిపడ్డారు. పట్టణంలో సరైన రోడ్లు, నాళాలు త్రాగునీటి వసతులు లేవని వివరించారు.



# ప్రతి ఇంటిని సోలార్ ఎనర్జీ కేంద్రంగా మార్పు

- ఆదాయంతో పాటు విద్యుత్ ఆదా.. 81 పైలట్ ప్రాజెక్టులు
- బోనకల్లులో ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ఖమ్మం, జనవరి 19:** రాష్ట్రంలో ఒక సరికొత్త సోలార్ విప్లవానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శ్రీకారం చుట్టారు. ఈ పథకం ప్రధాన ఉద్దేశం ప్రతి ఇంటిని ఒక విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చడమేనని అన్నారు. ఇకపై ప్రజలు విద్యుత్ శాఖకు బిల్లులు చెల్లించే రోజులు పోయి, విద్యుత్ శాఖే ప్రజలకు డబ్బులు చెల్లించే రోజులు వచ్చాయని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలోని రావినూతల గ్రామం సాక్షిగా దీనికి భట్టి శ్రీకారం చుట్టారు. తెలంగాణ ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం అత్యంత భారీగా నిధులను వెచ్చిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 81 గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుగా దీనిని అమలు చేస్తుండగా, ఒక్క బోనకల్ మండల పరిధిలోనే 306 కోట్ల రూపాయలను కేటాయించారు. అందులోనూ రావినూతల గ్రామంలోని ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్ వ్యవస్థల ఏర్పాటు కోసమే 24 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం గమనార్హం. ఈ పథకం ద్వారా ప్రజలకు చేకూరే ఆర్థిక ప్రయోజనాలు అత్యంత ఆకర్షణీయంగా ఉన్నాయి. ప్రతి కుటుంబం తమ ఇంటిపై ఏర్పాటు చేసుకున్న సోలార్ ప్యానెళ్ల ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకుని, తమ అవసరాలకు వాడుకోగా మిగిలిన కరెంటును ప్రభుత్వానికి విక్రయించవచ్చు. ఇలా విక్రయించిన ప్రతి యూనిట్‌కు ప్రభుత్వం రూ. 2.57 పైసల చొప్పున నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తుంది. దీనివల్ల ప్రతి ఇంటికి ఏడాదికి సుమారు 15 వేల రూపాయల వరకు విద్యుత్ ఆదా అవ్వడమే కాకుండా, అదనపు విద్యుత్ అమ్మకం ద్వారా మరో 5 వేల రూపాయల వరకు నగదు ఆదాయం లభిస్తుంది. అంటే ప్రతి ఏటా ఒక కుటుంబం సుమారు 20 వేల రూపాయల ఆర్థిక వెసులుబాటును పొందుతుంది. ఈ మొత్తాన్ని మహిళలు తమ పిల్లల చదువులకో లేదా ఇతర ఇంటి అవసరాలకో వాడుకోవచ్చని భట్టి విక్రమార్క సూచించారు. కేవలం గృహ వినియోగదారులకే కాకుండా, రైతులకు కూడా ఈ పథకం ద్వారా 'డబుల్ ధమాకా' లభించనుంది. పొలాల్లోని వ్యవసాయ పంపుసెట్లకు ప్రభుత్వం తన సొంత ఖర్చుతో సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేస్తుంది. పంట లేని సమయంలో లేదా మోటార్లు వాడనప్పుడు కూడా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేయడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం కలుగుతుంది. అంతేకాకుండా, ఈ సోలార్ ప్యానెళ్లను ఎనిమిది అడుగుల ఎత్తులో ఏర్పాటు చేయడం వల్ల వాటి కింద ఒక పక్కా షెడ్డు లాంటి వసతి ఏర్పడుతుంది. అక్కడ రైతులు పశువులను కట్టుకోవడానికి, వ్యవసాయ పరికరాలు దాచుకోవడానికి లేదా మధ్యాహ్న సమయంలో విశ్రాంతి తీసుకోవడానికి వీలుంటుంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా 'గ్రీన్ ఎనర్జీ'ని ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, రైతులు కూడా వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు పొలాల్లో చెత్తను కాల్చవద్దని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు.



# పేద ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు

- నిమ్స్‌లో స్టెమ్ సెల్ ల్యాబ్‌ను ప్రారంభించిన దామోదర

**హైదరాబాద్, జనవరి 19:** పేద ప్రజలకు అత్యాధునిక వైద్యాన్ని అందించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. పీపీపీ పద్ధతిలో తులసి థెరప్యూటిక్స్‌తో కలిసి స్టెమ్ సెల్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేశారు. నిమ్స్‌లో స్టెమ్ సెల్ ల్యాబ్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ మాట్లాడారు. అమెరికాకు చెందిన తులసి థెరప్యుటిక్స్ సహకారంతో ఈ ల్యాబ్‌ను ఏర్పాటు చేసుకున్నామని వెల్లడించారు. ఒక పెద్ద వృక్షానికి విత్తనం ఎంత ముఖ్యమో.. మన శరీరానికి స్టెమ్ సెల్స్ అంతే ముఖ్యమని వివరించారు. స్టెమ్ సెల్స్ నుంచి కొత్త కణాలను, అవయవాలను తయారు చేయొచ్చని మంత్రి దామోదర్ రాజనర్సింహ వివరించారు. మన శరీరంలో ఏదైనా భాగం దెబ్బతిన్నప్పుడు భాగాన్ని రిపేర్ చేసే అద్భుతమైన శక్తి.. మూల కణాలకు ఉంటుందని వెల్లడించారు. మందులతో నయం కాని మొండి వ్యాధులను కూడా నయం చేయగలిగే శక్తి ఈ స్టెమ్ సెల్స్‌కు ఉందని తెలిపారు. క్యాన్సర్, రక్త సంబంధిత వ్యాధులు, తలసేమియా వంటి జబ్బులతో బాధపడేవారికి ఈ చికిత్స సంజీవని లాంటిదని చెప్పుకొచ్చారు. ఆయా వ్యాధుల వల్ల శరీరంలో దెబ్బతిన్న కణజాలాన్ని మళ్లీ కొత్తగా సృష్టించేందుకు ఈ చికిత్స ఉపయోగపడుతుందని వెల్లడించారు. ప్రస్తుతం స్టెమ్ సెల్ చికిత్స కొన్ని కార్పొరేట్ హాస్పిటల్స్‌లోనే అందుబాటులో ఉందని... అది కూడా లక్షల రూపాయల ఖర్చుతో కూడుకున్న పని అని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సామాన్యులకు కూడా అత్యాదునిక వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో నిమ్స్‌లో స్టెమ్ సెల్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ప్రస్తుతం ఈ ల్యాబ్‌లో స్టెమ్ సెల్స్‌పై లోతైన పరిశోధనలు జరుగుతాయని చెప్పుకొచ్చారు. పరిశోధనల ఫలితంగా, భవిష్యత్తులో నిమ్స్‌లోనే పేషెంట్లకు అతి తక్కువ ఖర్చుతో స్టెమ్ సెల్ థెరపీ అందించగలుగుతామని తెలిపారు. త్వరలోనే ఈ ల్యాబ్ రీసెర్చ్ ఫలాలు ప్రజలకు అందుతాయని మంత్రి పేర్కొన్నారు.



# మహాపూజతో నాగోబా జాతర ప్రారంభం

**ఆదిలాబాద్, జనవరి 19:** ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ నాగోబా జాతర ఆదివారం అర్ధరాత్రి మహాపూజతో అట్టహాసంగా ప్రారంభమైంది. ఆదివాసీ సంప్రదాయ రీతిలో సన్నాయి మోతలు, డోలు వాయిద్యాలు, దివిటీల కాంతుల మధ్య మెస్రం వంశీయులు.. నాగోబాను గంగా జలంతో అభిషేకిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆదిలాబాద్ ఎంపీ నగేశ్ నాగోబాను దర్శించుకుని పూజలు చేశారు. జాతర సందర్భంగా పోలీసులు ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేశారు. దర్శనానికి భారీగా భక్తులు తరలివస్తున్నారు.నాగోబా జాతర.. ఆసియాలోనే రెండో అతిపెద్ద గిరిజన జాతరగా ఖ్యాతి గాంచింది. పుష్యమాసంలో నెలవంక కనిపించిన అనంతరం మెస్రం వంశీయులు.. ఈ నాగోబా జాతరకు శ్రీకారం చుడతారు. డిసెంబర్ 30న మెస్రం వంశీయులు కేస్లాపూర్ నుంచి పాదయాత్రగా హస్తినమడుగుకు చేరుకొని.. అక్కడ సేకరించిన పవిత్ర గంగాజలంతో కేస్లాపూర్ చేరుకున్నారు. ఆ గంగాజలంతో ఆదివారం అర్ధరాత్రి ఆదిశేషుడికి అభిషేకం చేసి మహాపూజలు నిర్వహించడం ద్వారా ఈ జాతరను ప్రారంభించారు.నాగోబా మహాపూజతో ఆదివారం ప్రారంభమైన జాతర.. ఈనెల 23వ తేదీ వరకూ కొనసాగనుంది. ఈ జాతరలో భాగంగా 20న పెర్సపేన్, బాన్ పేన్ పూజలు, 22న నాగోబా దర్బార్ నిర్వహించనున్నారు. 23న బేతాల్ పూజ, మండగాజాలింగ్ పూజలతో నాగోబా జాతర ముగియనుంది. ఈ జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకండా సరిహద్దు రాష్ట్రాల నుంచీ అధిక సంఖ్యలో భక్తులు భారీగా తరలి రానున్నారు. ఈ నేపథ్యంలో ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలుగకుండా జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.



# మరోసారి వార్తల్లో సత్యం కంప్యూటర్స్ స్కామ్

మొదటి పేజీ తరువాయి

సత్యం కంప్యూటర్స్ ద్వారా దారి మళ్లించిన నిధులను వినియోగించి ఈ భూములు కొనుగోలు చేశారని ఈడీ దర్యాప్తులో తేలింది. సీబీఐ గతంలో చేసిన విచారణలో కొన్ని అంశాలు వెలుగులోకి వచ్చినప్పటికీ, హైదరాబాద్ చుట్టుపక్కల వందల ఎకరాల భూముల వివరాలు పూర్తిగా బయటపడలేదని ఈడీ అధికారులు తెలిపారు. జన్వాడ ల్యాండ్స్ వ్యవహారం రాజకీయ, వ్యాపార వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీసింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో ఈ భూముల కొనుగోలు పెద్ద సంచలనం సృష్టించింది.సత్యం కంప్యూటర్ స్కామ్‌లో జన్వాడ భూములపై నాంపల్లి ప్రత్యేక కోర్టు సోమవారం విచారణ చేపట్టింది. జన్వాడ ల్యాండ్ కేసులో సత్యం రాజు, నందిని రాజు, తేజ రాజులతో పాటు 213 మందికి న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఈ వ్యవహారంలో ఈడీ అధికారులు కౌంటర్ దాఖలు చేయాలని నాంపల్లి ప్రత్యేక కోర్టు ఆదేశించింది. ఈ కేసులో తాజాగా.. అభినవ్ అనే వ్యక్తి కీలకంగా మారాడు. జన్వాడ భూముల వ్యవహారంపై తనకు తెలిసిన విషయాలను కోర్టు ముందు వెల్లడించేందుకు సిద్ధంగా ఉన్నానంటూ అభినవ్ నాంపల్లి ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. తాను ఈ స్కామ్‌లో జరిగిన అసలు విషయాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నానని, సాక్షిగా వాంగ్మూలం ఇవ్వడానికి అవకాశం ఇవ్వాలని కోరాడు. ఈ నేపథ్యంలో ఈ కేసును మరింత సమగ్రంగా తీసుకెళ్లే అవకాశముందని న్యాయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అభినవ్ వాంగ్మూలం కొత్త ఆధారాలను బయటపెట్టే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటివరకు తెలియని బినామీ లావాదేవీల వివరాలు, రాజకీయ, వ్యాపార సంబంధాల వంటి కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. కోర్టు ఆయనను సాక్షిగా అనుమతిస్తే, కేసు దిశ పూర్తిగా మారే అవకాశం ఉంది. జన్వాడ భూముల కేసును ఈడీ అధికారులు సీరియస్‌గా తీసుకుని విచారణ చేస్తున్నారు. సత్యం రాజు(రామలింగ రాజు), నందిని రాజు, తేజ రాజుతో పాటు మొత్తం 213 మందికి నాంపల్లి ప్రత్యేక కోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసుల ద్వారా అక్రమ ఆస్తుల వివరాలు, భూముల కొనుగోలు విధానం, నిధులు తదితర అంశాలపై వివరణ ఇవ్వాలని ఈడీ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. సత్యం కంప్యూటర్స్ స్కామ్‌పై గతంలో సీబీఐ విస్తృతంగా విచారణ చేసింది. ఆ విచారణలో నిధుల దారి మళ్లింపు, తదితర అంశాలు బయటపడ్డాయి. అయితే.. అప్పట్లో భూముల కొనుగోలు అంశం పూర్తిస్థాయిలో వెలుగులోకి రాలేదని ఈడీ అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్ పరిసరాల్లో వందల ఎకరాల భూములు ఈడీ విచారణలో అత్యంత కీలకంగా మారాయి. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో భారీగా భూములు కొనుగోలు చేసినట్లు ఆధారాలు లభించినట్లు సమాచారం. ఈ భూముల విలువ ప్రస్తుతం.. వేల కోట్ల రూపాయలకు చేరినట్లు ఈడీ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ అంశంపై 2014లో ఈడీ మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది. సత్యం స్కామ్ ద్వారా అక్రమంగా సంపాదించిన డబ్బును రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెట్టడం, బినామీ పేర్లతో భూములు కొనుగోలు చేయడం షెల్ కంపెనీల ద్వారా లావాదేవీలు నిర్వహించడం వంటి అంశాలపై ఈడీ కేసు నమోదు చేసింది. ఇప్పుడు అదే కేసులో భాగంగా జన్వాడ భూ వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చింది.



# నైనీ బొగ్గు గనుల టెండర్లపై సీబీఐ విచారణ

- అక్రమార్కులపై ఎందుకు చర్యలు తీసుకోరు
- పోలీస్ అధికారులకు హరీష్ రావు సూటి ప్రశ్న



**హైదరాబాద్, జనవరి 19:** నైనీ బొగ్గు గనుల టెండర్లపై సీబీఐ విచారణకు ఆదేశించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. భాజపా, కాంగ్రెస్ మధ్య చీకటి ఒప్పందం ఉందని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ఆరు గ్యారంటీలను పక్కన పెట్టి వాటాల కోసం కొట్టుకుంటున్నారని విమర్శించారు. ఔట్ సోర్సింగ్ సీఎంకు.. అసలైన కాంగ్రెస్ వాదులకు మధ్య వార్ నడుస్తోందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నాయకుల అరాచకాలపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. వ్యాపారులను తుపాకులతో బెదిరించి, కమీషన్లు వసూలు చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ కుమార్తె చెప్పిందని గుర్తుచేశారు. సీఎం సన్నిహితుడు రోహిన్ రెడ్డి బెదిరించాడని మంత్రి కుమార్తె చెప్పిందని తెలిపారు. అలంపూర్‌లో రేవంత్ రెడ్డి సన్నిహితుడు, ఏఐసీసీ నేత ఎమ్మెల్యే సంపత్ కుమార్ రూ.8 కోట్లు కావాలని కాంట్రాక్టర్లను బెదిరించాడని తెలిపారు. ఈ ఘటనపై స్వయంగా కాంట్రాక్టరే వచ్చి ఫిర్యాదు చేశాడని.. అయినా ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. దీనిపై సిట్ ఏది అని నిలదీశారు. జర్నలిస్టులను వేధించడానికి సిట్‌లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులను వేధించడానికి సిట్‌లు, కమీషన్లు ఏర్పాటు చేస్తున్నారని.. మరి సంపత్ మీద సిట్ ఉండదా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఖాకీ బుక్ అందరికీ సమానమే అని నీతులు చెప్పారు కదా.. ఇప్పుడు ఏమైందని డీజీపీ శివధర్ రెడ్డిని ప్రశ్నించారు. మీ ఖాకీ బుక్‌ను కాకి ఎత్తుకుపోయిందా అని ఎద్దేవా చేశారు. జర్నలిస్టులను బెదిరించిన సీపీ సజ్జనార్ రూల్ బుక్ ఏమైందని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి తెల్వకుండా సిట్ వచ్చిందని చెబుతున్నారని హరీశ్‌రావు అన్నారు. రేవంత్ రెడ్డికి తెల్వకుండా సిట్ వస్తే ముఖ్యమంత్రిగా ఫెయిల్ అయినట్లే కదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి తెలియకుండా సిట్ ఎలా వస్తుందని నిలదీశారు. రాష్ట్ర అడ్మినిస్ట్రేటర్ అయిన సీఎం ఏం చేస్తున్నాడని అడిగారు. ఇకపోతే బీఆర్ఎస్ జెండాలను కూల్చాలని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ధ్వజమెత్తారు. బిడ్డా రేవంత్! బీఆర్ఎస్ జెండా గద్దెల జోలికొస్తే.. నీ గద్దె కూలడం ఖాయం, జాగ్రత్త అని హెచ్చరించారు. బీఆర్ఎస్ గద్దెలను కూల్చితే దుమ్ము.. దుమ్ము అయిపోతావ్ అని వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణ ప్రజల గుండెల్లో పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. హౌలా మాటలు బంద్ పెట్టి.. ముందు ఆరు గ్యారంటీలు అమలు చేయాలని హితవు పలికారు. కేబినెట్‌లో రైతుబంధు, ఎరువులు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చ జరగలేదని హరీశ్‌రావు తెలిపారు. 20 లక్షల విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి ఆటలాడుకుంటున్నాడని మండిపడ్డారు. రాజీవ్ గాంధీ అప్పటి సీఎం అంజయ్యను అవమానించారని, ఆ అవమానంతోనే టీడీపీ ఆవిర్భవించిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ భూస్థాపితం కావాలనే టీడీపీని నెలకొల్పారని తెలిపారు. కాంగ్రెస్ భూస్థాపితం చేయడానికి గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఎన్టీఆర్ పోరాడాడని పేర్కొన్నారు. ఎన్టీఆర్‌కు మనశ్శాంతి కలగాలంటే కాంగ్రెస్ భూస్థాపితం కావాలన్నారు. ఎన్టీఆర్ గురించి మాట్లాడే అర్హత రేవంత్ రెడ్డికి లేదనే స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి టీడీపీ గురించి మాట్లాడుతున్నాడంటే బీజేపీతో అక్రమ సంబంధం ఉన్నట్టే కదా అని ప్రశ్నించారు.

### సిరిసిల్ల పవర్‌లూమ్‌పై కేంద్రం వివక్ష

సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరు విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్దేశపూర్వక జాప్యం , వివక్షాపూరిత వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కె. తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ రాశారు. సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు డిమాండ్ నిన్న మొన్నటిది కాదని, గత పదేళ్లుగా తాము నిరంతరాయంగా పోరాడుతున్నామని గుర్తు చేశారు. తెలంగాణ అంటే కేంద్రానికి ఎందుకంత కక్ష? అని ప్రశ్నించారు.



# మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ ఇన్‌చార్జులు

**ఆదిలాబాద్‌కు సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్‌కు ఉత్తమ్**

**హైదరాబాద్, జనవరి 19:** తెలంగాణలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలను అధికార కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ ఎన్నికలకు ఇన్‌ఛార్జ్‌లుగా మంత్రులను నియమిస్తూ కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది. పార్లమెంట్ వారీగా ఆయా మంత్రులకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించింది. 15 నియోజకవర్గాలకు గానూ 15 మంది మంత్రులు ఇన్‌ఛార్జ్‌లుగా బాధ్యతలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. సంబంధిత రిజర్వేషన్లు ఇప్పటికే ఖరారయ్యాయి. త్వరలో నోటిఫికేషన్ వెలువడే అవకాశముంది. ఫిబ్రవరి మొదటి లేదా రెండో వారంలో ఎన్నికలు జరగనున్నట్లు సమాచారం. మున్సిపల్ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌లుగా మంత్రులకు బాధ్యతలు అప్పగించారు. అయితే ఆదిలాబాద్‌కు మాత్రం ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డిని ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. ఈ క్రమంలో నిజామాబాద్‌కు ఉత్తమ్ కుమార్ రెడ్డి నియమితులయ్యారు. మల్కాజిగిరి – కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, చేవెళ్ల–దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కరీంనగర్–తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం–కొండా సురేఖ, మహబూబాబాద్ – పొన్నం ప్రభాకర్, మహబూబ్‌నగర్ – దామోదర రాజనరసింహ, జహీరాబాద్ – అజారుద్దీన్ మెదక్ – వివేక్ వెంకటస్వామి, నాగర్‌కర్నూల్ – వాకిటి శ్రీహరి, నల్గొండ – అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భువనగిరి – సీతక్క, వరంగల్ – పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పెద్దపల్లి – జూపల్లి కృష్ణారావులను నియమిచారు. తమ పరిధిలోని మున్సిపాలిటీల్లో గెలుపే లక్ష్యంగా వీరు కృషి చేయాల్సి ఉంటుంది.

# ఉన్నావ్ దోషి కుల్దీప్ సింగ్‌కు చుక్కెదురు

**శిక్ష నిలిపివేత పిటిషన్ తోసిపుచ్చిన ఢిల్లీ కోర్టు**

**న్యూఢిల్లీ, జనవరి 19:** ఉన్నావ్ అత్యాచార బాధితురాలి తండ్రి కస్టోడియల్ డెత్ కేసులో దోషిగా తేలి 10 ఏళ్ల జైలుశిక్ష అనుభవిస్తున్న బీజేపీ బహిష్కృత నేత కుల్దీప్ సింగ్ సెంగర్‌కు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురైంది. ఈ కేసులో పదేళ్ల శిక్షను నిలిపివేయాలంటూ దాఖలు చేసిన ఆయన పిటిషన్‌ను న్యాయస్థానం తోసిపుచ్చింది. శిక్షలో ఉపశమనం కల్పించేందుకు సరైన కారణాలు లేవని జస్టిస్ రవీందర్ పేర్కొన్నారు. తదుపరి విచారణను ఫిబ్రవరి 3కు వాయిదా వేశారు. ఉన్నావ్ అత్యాచారం కేసులో కుల్దీప్ సెంగర్ దోషిగా తేలి జీవితఖైదు అనుభవిస్తున్నారు. ఇటీవల ఈ శిక్షను నిలిపివేస్తూ ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. అంతేకాదు షరతులపై బెయిల్ కూడా ఇచ్చింది. అయితే.. ఈ తీర్పుపై సీబీఐ అధికారులు, బాధితురాలి తరఫు న్యాయవాదులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దాంతో శిక్ష నిలిపివేతపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. కస్టడీ నుంచి విడుదల చేయవద్దని పోలీసుశాఖను ఆదేశించింది. 2017లో కుల్దీప్ సింగ్ సెంగర్ ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఉన్నావ్ ప్రాంతానికి చెందిన ఓ మైనర్ బాలికను కిడ్నాప్ చేసి, అత్యాచారానికి పాల్పడ్డాడు. 2018 ఏప్రిల్‌లో ఆమె తండ్రి పోలీసు కస్టడీలో మృతిచెందాడు. 2019 ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అత్యాచారం కేసు, సంబంధిత ఇతర కేసులను ఉత్తరప్రదేశ్‌లోని ట్రయల్ కోర్టు నుంచి ఢిల్లీకి బదిలీ చేశారు. సెంగర్‌కు అత్యాచారం కేసులో జీవిత ఖైదు, బాధితురాలి తండ్రి మృతి కేసులో పదేళ్ల జైలుశిక్ష పడింది.




# ఏసీబీ కేసుల నమోదులో రికార్డు

**డీజీ చారు సిన్హా**

**హైదరాబాద్, జనవరి 19:** తెలంగాణ రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ గతేడాది పనితీరుపై ఏసీబీ డీజీ చారు సిన్హా సమీక్ష నిర్వహించారు. గత 14 ఏళ్లలో లేని విధంగా కేసుల నమోదు చేశామని వెల్లడించారు. 2025 చివరి త్రైమాసికంలో రికార్డు స్థాయిలో కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. సిబ్బంది అప్రమత్తత, కృషిని అభినందనలు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు రివార్డులు అందజేశారు. ఈ సందర్భంగా డీజీ మాట్లాడుతూ.. అవినీతిపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసం పొందేలా నైతిక విలువలతో పనిచేయాలని, కేసుల నాణ్యత.. సాక్ష్యాల సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. దర్యాప్తులో సాంకేతిక వినియోగం పెంచాలని డీజీ ఆదేశించారు.

# వీధి కుక్కలను చంపడం దారుణం

**వాటికి జీవించే హక్కును హరిస్తారా ● సినీనటి రేణూదేశాయ్ ఆగ్రహం**



**హైదరాబాద్, జనవరి 19:** వీధి కుక్కలను చంపడంపై ప్రముఖ సినీనటి రేణూదేశాయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో వీధి కుక్కల దాడుల పేరుతో వాటిని హతమార్చడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. ఈ భూమిపై ప్రతి జీవికీ జీవించే హక్కు ఉందని స్పష్టం చేస్తూ, కుక్కలను చంపడం దారుణమని ఆమె వ్యాఖ్యానించారు. వీధి కుక్కలపై ద్వేషంతో మాట్లాడుతున్న కొందరిపై రేణూ దేశాయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కుక్కలను వ్యతిరేకిస్తున్నవారికి పిచ్చి పట్టిందంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కుక్కల దాడులపై వస్తున్న విమర్శలపై ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. '100 కుక్కల్లో ఐదు కుక్కలు కరిస్తే మిగతా అన్నింటినీ చంపేయాలా?' అంటూ ప్రశ్నించారు. సమస్యకు పరిష్కారం హింస కాదని, సరైన నిర్వహణ, వ్యాక్సినేషన్ అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. 'కేవలం కుక్కల వల్ల మృతి చెందినవారివే ప్రాణాలా?' అంటూ ప్రశ్నించారు. రోడ్డు ప్రమాదాల్లో, దోమల వల్ల వచ్చే వ్యాధులతో చనిపోయిన వారి ప్రాణాలకు విలువ లేదా? అని ప్రశ్నిస్తూ, సమస్యలను సమగ్రంగా చూడాలని సూచించారు. వీధి కుక్కల హత్యలను ఖండిస్తూ.. 'ఈ భూమిపై ప్రతి జీవికి జీవించే హక్కు ఉంది' అని స్పష్టం చేశారు. మనుషుల నిర్లక్ష్యం వల్లే చాలా సమస్యలు తలెత్తుతున్నాయని, జంతువులపై నింద వేయడం సరికాదని ఆమె పేర్కొన్నారు. కుక్కలను చంపడం దారుణమని, ఇది మానవత్వానికి మచ్చ అంటూ వ్యాఖ్యానించారు. చట్టపరంగా కూడా జంతువులను హతమార్చడం నేరమని గుర్తు చేశారు. ఈ అంశంపై మాట్లాడుతున్న సమయంలో మీడియా ప్రతినిధులతో జరిగిన వాగ్వాదంపై కూడా రేణూదేశాయ్ స్పందించారు. 'ఓ వ్యక్తి నన్ను ఉద్దేశించి మాట్లాడారని.. అందుకే ఆ వ్యక్తి గురించి మాట్లాడాల్సి వచ్చింది' అని స్పష్టం చేశారు. తాను ఎవరినీ అనవసరంగా అవమానించలేదని క్లారిటీ ఇచ్చారు. ఈ వివాదాన్ని రాజకీయ రంగుకు ముడిపెట్టడంపై రేణూదేశాయ్ అసహనం వ్యక్తం చేశారు. 'నాకు పాలిటిక్స్ ఇష్టం లేదని... నేను ఏ రాజకీయ పార్టీలోకి వెళ్లడం లేదు. నా వ్యాఖ్యలను రాజకీయ కోణంలో చూడొద్దు. అలానే నా వ్యక్తిగత జీవితాన్ని ఈ అంశానికి ముడిపెట్టకండి. నా పిల్లలను ఇందులోకి లాగొద్దు' అంటూ మీడియాకు రేణూదేశాయ్ విజ్ఞప్తి చేశారు.

# డీజీపీ స్థాయి అధికారి రాసలీలలు

**కార్యాలయంలోనే మహిళలతో ముద్దుముచ్చట**

**బయటపడ్డ వీడియోలు..విచారణకు ఆదేశం**



**బెంగళూరు, జనవరి 19 :** డీజీపీ ర్యాంక్ ఐపీఎస్ అధికారి రాసలీలలు బయటపడ్డాయి. తన కార్యాలయంలో మహిళలతో సన్నిహితంగా ఉన్న వీడియోలు బయటకు రావడంతో కర్ణాటకలో వివాదం చెలరేగింది. సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన దృశ్యాలపై దర్యాప్తు కొనసాగుతోందని.. అవి నిజమని తేలితే సదరు అధికారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వీడియోల్లో కర్ణాటక సీనియర్ పోలీసు అధికారి కె.రామచంద్రరావు తన కార్యాలయంలో పలువురు మహిళలతో సన్నిహితంగా ఉన్నట్లు కనిపిస్తోంది. డీజీపీ కార్యాలయంలోని సిబ్బంది ఈ దృశ్యాలను రహస్యంగా చిత్రీకరించినట్లు తెలుస్తోంది. విధి నిర్వహణ సమయంలో సీనియర్ అధికారి ఇలా ప్రవర్తించడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వివాదం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దృష్టికి వెళ్లడంతో ఘటనపై దర్యాప్తు చేసి, వివరణ ఇవ్వాలని సంబంధిత శాఖకు సూచించారు. అయితే సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వీడియోలు నిజం కావని.. తన ఫొటోలను మార్ఫింగ్ చేశారని సీనియర్ పోలీసు అధికారి రామచంద్రరావు పేర్కొన్నారు. తనను ఉద్యోగం నుంచి తొలగించడానికి నా పైఅధికారులు ఉద్దేశపూర్వకంగా ఇలా చేశారని ఆరోపించారు. కాగా గతేడాది బంగారం అక్రమరవాణా కేసులో అరెస్టైన కన్నడ నటి రన్యారావుకు రామచంద్రరావు సవతి తండ్రి. అప్పట్లో బంగారం అక్రమ రవాణా కేసులో ఆయన పేరు వాడుకునే విమానాశ్రయాల్లో రన్యారావు భద్రతా తనిఖీలను తప్పించుకునేదని ఆరోపణలు వచ్చాయి.

# పార్టీ వ్యవహారాలపై కవిత వేగంగా అడుగులు

**పలువురు ప్రముఖులతో వరుస భేటీలు**

**వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్‌తో సమాలోచనలు**




**హైదరాబాద్, జనవరి 19:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి తెలంగాణ రాజకీయాల్లో బలమైన ముద్ర వేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత భావిస్తున్నారు. ఇప్పటికే ఆమె ఆ దిశగా కసరత్తు మొదలు పెట్టారు. బలమైన శక్తిగా తిరిగి వస్తానంటూ ఆమె మండలిలో భావోద్వేగ ప్రసంగం చేశారు. తెలంగాణ జాగృతినే పార్టీ మార్చి ముందుకు వెళ్లాలన్న సమాలోచనలు చేస్తున్నారు. సొంత పార్టీని స్థాపించడం ద్వారా ఎన్నికలకు వెళ్లాలని ఆమె నిర్ణయించినట్లు తెలుస్తోంది. అందుకోసం ఆమె వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగా ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్‌తో కవిత వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. దాదాపు 60 రోజుల వ్యవధిలో రెండుసార్లు ప్రశాంత్ కిశోర్ హైదరాబాద్ వచ్చి.. కవితతో భేటీ అయినట్లు సమాచారం. సంక్రాంతి పండగ వేళ.. హైదరాబాద్‌లో కవిత, పీకేలు సమావేశమయ్యారని తెలుస్తోంది.. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజల కోసం పార్టీ ఏర్పాటు.. తమ పార్టీని ప్రజలు ఓన్ చేసుకోవడం.. ప్రజల కోణంలో ఎలా పనిచేయాలనే అంశంతో పాటు వివిధ అంశాలపై ప్రశాంత్ కిశోర్‌తో కవిత సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. ఇక పార్టీ విధానాల రూపకల్పన కోసం ఇప్పటికే 50 కమిటీలతో కవిత అధ్యయనం చేయిస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణ స్వీయ రాజకీయ అస్తిత్వ పరిరక్షణ కోసం పార్టీ ఏర్పాటు ప్రయత్నాల్లో కవిత వేగం పెంచిన విషయం విదితమే. ఇప్పటికే ప్రజల్లోకి వెళుతూ బిఆర్ఎస్‌ను దునుమాడుతున్నారు. తండ్రి కెసిఆర్ పాలనపై విమర్శలు గుప్పిస్తున్నారు. అలాగే కాంగ్రెస్ పైనా విమర్శలు చేస్తున్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు కవిత క్రియాశీలక పాత్ర పోషించారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది. అదే సమయంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో నాటి టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కవిత గెలుపొందారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో అంటే.. 2019లో అదే స్థానం నుంచి మళ్లీ బరిలో దిగి.. బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ చేతిలో ఆమె ఓటమి పాలయ్యారు. టీఆర్ఎస్ తరఫున కవితను శాసనమండలికి ఆ పార్టీ అధినేత కేసీఆర్ పంపారు. ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా చేశారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలిగా కవిత ప్రజల్లోకి వెళ్లారు. జనం బాట పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ.. ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలపై ప్రభుత్వాన్ని ఆమె నిలదీస్తున్న విషయం విదితమే. సొంత పార్టీ స్థాపించడం ద్వారా.. రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రముఖ రాజకీయ పార్టీలకు బలమైన పోటీగా నిలవాలని కవిత భావిస్తున్నారు. అందుకోసం ఆ దిశగా అడుగులు వేస్తున్నారామె. ఈ నేపథ్యంలో ఇలా ప్రశాంత్ కిశోర్‌తో వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. గతంలో 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ తెలంగాణలో ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భావించారు. అప్పట్లో ప్రశాంత్ కిశోర్‌తో కేసీఆర్ పలుమార్లు హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. కానీ ఆ ఎన్నికల్లో తెలంగాణ ఓటర్లు.. కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన సంగతి తెలిసిందే. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ క్రమంలో మళ్ళీ బిఆర్ఎస్‌కు అధజకారం కల్ల అని తెలిసిపోయింది. దీంతో పార్టీ నుంచి బయటకు వచ్చిన కవిత సొంత ఎజెండతా రాజకీయాలు సాగిస్తున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలు లక్ష్యంగా పోరాటం చేస్తున్నారు.



సంపాదకీయం

# అవినీతి బురదలో పాలకులు!

ప్రత్యేక తెలంగాణతో దగాపడ్డది ఇరు రాష్ట్రాల ప్రజలే అని నిత్యం చెప్పుకోవాల్సిందే. ఇక్కడ తెలంగాణ ప్రజలు, అక్కడ ఆంధ్రా ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. రాజకీయ నేతలు బాగుపడ్డారు. ఇంకా బాగుడడానికి కావాల్సిన ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రత్యేకించిం తెలంగాణలో పదేళ్ల పాలనా కాలంలో బీఆర్ఎస్ చేయని అవినీతి లేదు. చివరకు అప్పులు చేసి కుప్పగా మార్చారు. ఎదురుదాడి విమర్శలతో రాజకీయాలు నెరుపుతున్నారు. ఏపీలో కూడా జగన్ అరాచకీయం తారాస్థాయికి చేరింది. ఐదేళ్లలోనే ఎపి గందరగోళంలోకి నెట్టబడింది. ఇప్పుడు చేసిన అప్పులను తీర్చే బదులు ఇరు రాష్ట్రాల్లో మళ్లీ అప్పులు చేస్తున్నారే తప్ప ఆర్థిక క్రమశిక్షణ పాటించడం లేదు. తాజాగా తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాలు రెండేళ్లలోనే బీఆర్ఎస్‌ను మించి సాగుతున్నాయి. మంత్రులు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఎవరికి వారు సొంత ఖాతాలు తెరిచారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. తాజాగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై వచ్చిన ఆరోపణలు కంపు లేపాయి. దీంతో సింగరేణి నైనీ బొగ్గు టెండర్ల ప్రక్రియ రద్దయ్యింది. ఇక్కడే మరిన్ని అనుమానాలు కలుగుతున్నాయి. అవినీతి లేకుంటే టెండర్లు ఎందుకు రద్దు చేశారో చెప్పాలి. తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాలు నానాటికీ తీసికట్టు అన్నట్లుగా తయారయ్యాయి. నిత్యం బీఆర్ఎస్‌ను తిట్టిపోస్తూ వారు చేస్తున్నది కూడా అదే. నేటి వరకు ఒక్క విప్లవాత్మక నిర్ణం తీసుకోలేదు. రేషన్ కార్డులు ఇవ్వడం, సన్నబియ్యం పంపిణీ చేయడం, పెన్షన్లు ఇవ్వడం, ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ఇదే అభివృద్ధిగా చూపుతున్నారు. ఇవి చూపి తప్పించుకుందామని అనుకున్నా..దందాల బాగోతం మంత్రుల మధ్య చిచ్చు రేపుతోంది. తమ శాఖల్లో ఏం జరుగుతుందో పరివీలించి పర్యవేక్షించే బాధ్యతను మంత్రులు మరిచిపోయారు. కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భట్టి విక్రమార్కల తీరు రాజకీయంగా చిచ్చు రేపుతోంది. అవినీతి చుట్టూ వీరి పాలన సాగుతోంది. మంత్రులపై బురదచల్లడాలు, అనుకూల మీడియాతో అవినీతి ఆరోపణలు, అధికారులపై వ్యక్తిత్వ హననాలు ప్రస్తుతం చర్చగా మారాయి. ముఖ్యనేత అనే గౌరవం లేకుండా కొండా సురేఖ కూతురు దారుణంగా దూషించారు. ఆమెకు దేవాదాయ శాఖలో ఏం జరుగుతుందో తెలుసుకునే వీలు పడడం లేదు. అలవీశాఖలో ఏం జరుగుతుందో తెలియదు. ఎన్ని దేవాలయాల భూములు అన్యాక్రాంతం అయ్యాయో, వాటిని ఎలా వెనక్కి తీసుకోవాలో కూడా తెలియడం లేదు. ఆమె మంత్రిగా ఉండడం దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. ఆమె ముందూ వెనకా ఆలోచించకుండా నాగార్జునపై నోరు పారేసు కున్నారు. తరవాత నాలిక కరుచుకున్నారు. ఒకవైపు కుమ్ములాటలు, కీచులాటలతో కాంగ్రెస్ చుక్కాని లేని నావలా తయారయ్యింది. అధికారం వస్తే కాంగ్రెస్‌కు పట్టాపగ్గాలు ఉండవన్న పాత నానుడిని నిజం చేస్తున్నారు. గోతులు తవ్వుకునే సంస్కృతి ఆ పార్టీలో ఎప్పటి నుంచో ఉన్నది. కాంగ్రెస్‌లో ఒకరు ఎక్కువ కాదు..ఒకరు తక్కువా కాదు. ఆధిపత్య కుమ్ములాటలో అందరూ అందరే అనే భావన ప్రజల్లో ఉన్నది. నీచ, నికృష్టపు, దిగజారుడు రాజకీయాల కోసం అల్లే కట్టుకథలు నన్నేం చేయలేవు అంటున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎందుకు సింగరేణి టెండర్లు రద్దు చేశారో చెప్పడం లేదు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మీద ఓ మీడియా సంస్థ ప్రసారం చేసిన అనైతిక కథనం వెనుక నిగ్గు లేఆల్సి ఉంది. సింగరేణి టెండరల్ వ్యవహారంలోనూ నిగ్గులేల్చాలి. పలువురు మంత్రులు అవినీతికి పాల్పడుతున్నారంటూ ఫిర్యాదులు వస్తున్నా ..ఎవరు పట్టించుకుంటారో..వారిని ఎవరు కంట్రోల్ చేస్తారనో కూడా తెలియని దుస్తితి నెలకొంది. మేడారం అభివృద్ధి పనుల టెండర్లకు సంబంధించి రూ.100 కోట్ల విలువైన కాంట్రాక్ట్ పనుల విషయంలో మంత్రులు పొంగులేటి, సురేఖ మధ్య విభేదాలు బట్టబయలయ్యాయి. మేడారం జాతర దేవాదాయ శాఖ పరిధిలోనిదని, పైగా తన జిల్లాకు చెందినదని, ఇందులో పొంగులేటి చొరబడి కాంట్రాక్టులు తన అనుచరులకు ఇప్పించుకున్నారని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు, సీఎంకు సురేఖ ఫిర్యాదు చేశారు. సిమెంట్ ఫ్యాక్టరీ యజమాని కణతకు మంత్రి కొండా సురేఖ ఓఎస్డీ గన్ను గురిపెట్టిన వ్యవహారం రాష్ట్రంలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. బొగ్గుగని కోసం ఇద్దరు మంత్రులు కొట్లాడుకుం టున్నారని విమర్శలు చెలరేగాయి. కోట్ల విలువైన కాంట్రాక్టు పనులు దక్కించుకోవడానికి కోమటిరెడ్డి, భట్టి ఒకరిపై ఒకరు కత్తులు నూరుకుంటున్నారని చివరకు తేలింది. లాభదాయకమైన వ్యాపారం కోసం ఇద్దరు మంత్రులు తగువు పడుతున్నది ముమ్మాటికీ నిజం. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీద ప్రసారమైన అనైతిక కథనం ఇందులో భాగమేనని తేలింది. దీంతో ఇద్దరి మధ్యన లొల్లితో అవినీతి మరింత బట్టబయలు అయ్యింది. ఏతావాతా కాంగ్రెస్ గత పాత వాసనలను వదులుకోవడం లేదు. అవినీతికి దూరంగా ఉండలేక పోతున్నది. బీఆర్ఎస్ పదేళ్ల అవినీతిపై విరుచుకు పడుతున్నవారు తము చేస్తున్నది గుర్తించడం లేదు. కళ్లు మూసుకుని పిల్లి పాలు తాగిందన్న చందంగా కాంగ్రెస్ మంత్రుల వ్యవహారం నడుస్తోంది. పరిస్థితి ఇలాగే ఉంటే తెలంగాణ మరింత భ్రష్టు పోవడం ఖాయం. అభివృద్ధి పక్కకు పోయి, అప్పుల్లో మరింత కూరుకు పోవడం ఖాయం. పాలకుల దుర్మార్గాలకు బలవడం ఎంతో దూరం లేదు. అవినీతి బురద నుంచి బయటపడక పోతే ప్రజల చేతిలో పరాభవం తప్పదు.



# భారత్‌కు యూఏఈ అధ్యక్షుడు

- స్వయంగా వెళ్లి స్వాగతించిన ప్రధాని మోడీ
- ఇరాన్ సంక్షోభం వేళ.. భారత్‌లో పర్యటన..



**న్యూఢిల్లీ, జనవరి 19:** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ భారత్ పర్యటనకు వచ్చాశారు. దిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు ప్రధాని మోదీ స్వయంగా స్వాగతం పలికారు. కరచాలనం చేసి, ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరూ ఒకే కారులో ప్రయాణించారు. అయితే, విదేశాంగ శాఖ ఇచ్చిన సమాచారం ప్రకారం.. అల్ నహ్యాన్ కేవలం రెండు గంటలే దిల్లీలో ఉండనున్నట్లు తెలుస్తోంది. సోదరుడు, యూఏఈ అధ్యక్షుడు అల్ నహ్యాన్‌కు స్వాగతం పలికేందుకు విమానాశ్రయానికి వెళ్లాను. ఇరుదేశాల మధ్య స్నేహానికి ఆయన ఇస్తున్న ప్రాధాన్యాన్ని ఈ పర్యటన చాటుతోంది' అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఇరు దేశాధినేతలూ చర్చలు జరపనున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఇంధన రంగాల్లో సహకారం తదితర అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. అల్ నహ్యాన్‌కు ప్రధాని మోదీ చెక్కతో కళాత్మకంగా రూపొందించిన ఓ పెద్ద ఊయలను కానుకగా ఇచ్చారు. దీన్ని గుజరాత్‌లో తయారు చేశారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలూ కలిసి కాసేపు ఆ ఊయలపై కూర్చుని సంభాషించుకున్నారు. అదేవిధంగా తెలంగాణలో తయారు చేసిన వెండి పె÷-టటెలో కశ్మీరీ పశ్మీనా శాలువాను బహుమతిగా ఇచ్చారు. అల్ నహ్యాన్ తల్లికి కూడా పశ్మీనా శాలువాతోపాటు కుంకుమ పువ్వు అందజేశారు.ఇరాన్- అమెరికా మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతినడం, యెమెన్ విషయంలో సౌదీ అరేబియా, యూఏఈల మధ్య ఉద్రిక్తతలు, గాజాలో రాజకీయ అస్థిరతలు నెలకొన్నవేళ ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. యూఏఈ అధ్యక్ష హోదాలో అల్ నహ్యాన్ భారత్‌లో అధికారికంగా పర్యటించడం ఇది మూడోసారి. 2022లో ఇరుదేశాల మధ్య సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం అనంతరం సంబంధాల్లో గణనీయ-ఎమైన పురోగతి కనిపిస్తోంది.

# బీజేపీ నూతన అధ్యక్షుడిగా నితిన్

- నబీన్‌కు మద్దతుగా నామినేషన్లు
- పోటీలో ఎవరూ లేకపోవడంతో ఏకగ్రీవం
- నేడు ప్రముఖుల సమక్షంలో ప్రమాణ స్వీకారం





**న్యూఢిల్లీ, జనవరి 19:** భారతీయ జనతా పార్టీ చరిత్రలో సరికొత్త అధ్యాయం ప్రారంభం కానుంది. పార్టీ అధ్యక్షుడిగా అత్యంత పిన్న వయస్కుడైన నేత నితిన్ నబీన్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. నామినేషన్లు అన్నీ ఆయన ఒక్కరి పేరు మీదే దాఖలు అయ్యాయి. నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ మంగళవారం అధికారికంగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు ఢిల్లీలో నితిన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను బీజేపీ నేతలు పరిశీలించారు. భారతీయ జనతా పార్టీకి కొత్త సారథి వచ్చారు. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ సిన్హా సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డా పదవీకాలం ముగియడంతో ఈ ఎన్నిక జరిగింది. మంగళవారం ఉదయం 11 గంటలకు ఆయన పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. బిహార్‌కు చెందిన 46 ఏళ్ల నితిన్ నబీన్ ను భాజపా కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమిస్తూ గతేడాది డిసెంబరులో పార్టీ అనూహ్య ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ఆయన్ను పార్టీ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు అప్పుడే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. కాయస్థ సామాజికవర్గానికి చెందిన నబీన్ సిన్హాకు ఆరెస్సెస్ నేపథ్యం ఉంది. గతేడాది జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బాంకీపుర్ నుంచి నాలుగోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. బిహార్ నుంచి పార్టీలో అధ్యక్షుడి స్థాయికి చేరిన తొలి నేతగా నబీన్ గుర్తింపు పొందారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ ఎంపిక చేయడంతో పార్టీ సంస్థాగత నిర్మాణంతో పాటు ప్రధాని మోదీ మంత్రివర్గంలోనూ భారీ మార్పులు ఉంటాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇదే సమయంలో 2029 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని.. 55ఏళ్ల లోపు వయసున్న నేతలకు జాతీయ స్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించబోతున్నారనే ప్రచారం జరుగుతోంది.

# బీర్ల పోటీలో ఇద్దరు యువకుల దుర్మరణం

## అతిగా బీర్లు తాగి మృత్యువాత



**తిరుపతి, జనవరి 19 :** పీలేరు నియోజకవర్గంలో గుండెలు పిండేసే విషాద ఘటన చోటుచేసుకుంది. కేవీపల్లి మండలం బండవడ్డీపల్లి గ్రామంలో బీర్ల పోటీల పేరుతో అతిగా మద్యం సేవించిన ఇద్దరు యువకులు మృతిచెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. మృతిచెందిన ఇద్దరు యువకులు.. ఒక్కొక్కరు 19 బీర్లు తాగినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బండవడ్డీపల్లికి చెందిన ఆరుగురు యువకులు.. బీర్లు తాగేందుకు పోటీ పెట్టుకున్నారు. ఈ క్రమంలో వారు ఏకంగా 19 బీర్లు తాగినట్లు పోలీసులు తెలిపారు. మద్యం మత్తులో పరిమితికి మించి బీర్లు తాగడంతో ప్రాణపాయ స్థితికి చేరుకున్నారని పోలీసులు పేర్కొన్నారు. బీర్లు తాగుతున్న సమయంలో యువకుల్లో ఒకడైన మణికుమార్ అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే సహచరులు అతడిని పీలేరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే ఆస్పత్రికి తీసుకెళ్లే లోగానే మణికుమార్ మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనలో మరో యువకుడు పుష్పరాజ్ కూడా తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. అతడిని వెంటనే ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించారు. అయితే పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ పుష్పరాజ్ కూడా మృతి చెందాడు. ఒకే ఘటనలో ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోవడం గ్రామంలో తీవ్ర కలకలం సృష్టించింది.బండవడ్డీపల్లి గ్రామంలో ఈ ఘటనతో శోకసంద్రం అలుముకుంది. మృతిచెందిన యువకుల కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. గ్రామ-స్థులు ఈ ఘటనను తలచుకుని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న కేవీపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. అతిగా మద్యం సేవించడమే మృతికి కారణమని ప్రాథమికంగా నిర్ధారించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన యువతకు ఒక కఠిన హెచ్చరికగా నిలుస్తోంది. మద్యం సేవనంలో హద్దులు దాటితే ప్రాణాలకే ప్రమాదమని వైద్యులు సూచించారు. మద్యం పోటీలు, అతిగా సేవించడం ప్రాణాంతకంగా మారుతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

# ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదు

- పోలండ్ విదేశాంగ మంత్రితో భేటీలో జైశంకర్
- ఉగ్రవాద నిర్మలనకు కలసి పనిచేస్తామని పోలండ్ హామీ



**న్యూఢిల్లీ, జనవరి 19:** ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ భారత్ సమర్థించదని, ప్రపంచ దేశాలను కూడా ఇదే కోరుతోందని విదేశాంగ మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు. పోలండ్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి అయిన రాడోస్లావ్ సికోర్స్కి బజీలి తో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ దిల్లీలో సమావేశమ య్యారు. ఈసందర్భంగా ఇరుదేశాల మధ్య సంబంధాలపై చర్చలు జరిపారు. కాగా గతేడాది అక్టోబర్‌లో పాక్ పర్యటనకు వెళ్లిన సమయంలో పోలండ్ విదేశాంగ మంత్రి జమ్మూకశ్మీర్‌పై చేసిన సూచనలపై జైశంకర్ ఆయనకు చురకలు అంటించారు. ఉగ్రవాదాన్ని భారత్ ఎప్పుడూ వ్యతిరేకిస్తూనే ఉంటుందని.. భారత్‌తో స్నేహాన్ని కోరుకునే దేశాలు కూడా ఉగ్రవాదంపై మెతక వైఖరి వీడాలన్నారు. ఉగ్రవాదులు ఎప్పటికైనా ప్రపంచ దేశాలకు ముప్పుగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. సరిహద్దు ఉగ్రవాదం వల్ల భారత్ ఎన్ని సమస్యలు ఎదుర్కొంటుందో రాడోస్లావ్‌కు తెలుసని జైశంకర్ అన్నారు. దానిని తగ్గించడానికి చర్యలు తీసుకోవాలే గానీ సరిహద్దుల్లో ఉగ్రవాదానికి ఆజ్యం పోయకూడదని చురకలు అంటించారు. ప్రపంచం ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్న సమయంలో ప్రత్యేకంగా భారత్‌ను మాత్రమే లక్ష్యం చేసుకోవడం అన్యాయమన్నారు. భారత్-పోలండ్ ద్వైపాక్షిక సంబంధాలపై మాట్లాడుతూ.. ఇరుదేశాల మధ్య సంబంధాలు స్థిరంగా ముందుకు సాగుతున్నాయన్నారు. అయినప్పటికీ వాటిని కాపాడుకోవడానికి నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉందన్నారు. జైశంకర్ వ్యాఖ్యలపై రాడోస్లావ్ సికోర్స్కి స్పందిస్తూ.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్‌తో కలిసి పని చేస్తామన్నారు. పోలండ్ కూడా ఉగ్ర సమస్యలను ఎదుర్కొంటుందని తెలిపారు. కాగా గతేడాది పోలండ్ విదేశాంగ మంత్రి రాడోస్లావ్ పాకిస్థాన్ పర్యటనకు వెళ్లిన సమయంలో అక్కడ మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ సమస్యను సామ-రస్యంగా పరిష్కరించాలని ఆ దేశ నేతలతో కలిసి ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు.

# గ్రీన్ హైడ్రోజన్‌కు చిరునామాగా ఏపీ

మొదటి పేజీ తరువాయి

జరిగిన తెలుగు డయాస్పోరా సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. సీఎం వెంట కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ మంత్రులు నారా

లోకేశ్, టీజీ భరత్ ఉన్నారు. జ్యూరిక్‌లో రెండోసారి తెలుగు డయాస్పోరాతో సీఎం, మంత్రులు సమావేశమైయ్యారు. డయాస్పోరా భేటీ కోసం జ్యూరిక్ వచ్చిన ఐరోపాలోని 20 దేశాల ఎన్‌ఆర్‌ఐలు పాల్గొన్నారు. సంక్రాంతి పోటీలు నిర్వహించిన స్విట్జర్లాండ్ తెలుగు సంఘం విజేతలకు సీఎం చంద్రబాబు బహుమతులు అందజేశారు. అనంతరం సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ప్రపంచానికే సేవలు అందించే నాయకత్వం భారత్ సొంతమని వ్యాఖ్యానించారు. ఇతర దేశస్థులతో భారతీయులు పాలునీళ్లలా కలిసిపోతారని అన్నారు. తన ఆలోచలను అన్నీ ఎప్పుడూ నూతనంగా ఉంటాయని తెలిపారు. ఉద్యోగాలు చేయడం కాదని.. ఉపాధి కల్పించేలా తయారుకావాలని సీఎం చంద్రబాబు సూచించారు. వన్ ఫ్యామిలీ - వన్ ఎంటప్రెన్యూర్ నినాదంతో తాము ముందుకెళ్తున్నామని స్పష్టం చేశారు. ఎన్‌ఐఆర్‌లను పారిశ్రామికవేత్తలుగా మార్చేందుకు రూ.50 కోట్ల కార్పస్‌ఫండ్ ఇస్తామని తెలిపారు. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌తో సన్‌రైజ్ కనెక్ట్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వెల్లడించారు. భారత్‌కు





వచ్చే పెట్టుబడుల్లో ఒక్క ఏపీకే 25 శాతం వస్తున్నాయని తెలిపారు. భారత్‌కు అతిపెద్ద ఆస్తి... యువ జనాభా అని వ్యాఖ్యానించారు. 2028 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ మారుతుందని వివరించారు. 2047 నాటికి నెంబర్‌వన్ కమ్యూనిటీగా భారత్ ఉండాలని ఆకాంక్షించారు. 2047 నాటికి ప్రపంచంలోనే నెంబర్ వన్ కమ్యూనిటీగా తెలుగువాళ్లు ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## ప్రపంచంలో మానవ వనరుల కొరత

### అందుకు భారత్ వద్ద సమాధానం ఉంది

### భారత రాయబారి మృదుల్ కుమార్‌తో భేటీలో చంద్రబాబు



**అమరావతి :** ప్రపంచంలోని అనేక దేశాల్లో మానవ వనరుల కొరత ఉందని, ఆ కొరతకు భారత్‌లో సమాధానం లభిస్తుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. స్విట్జర్లాండ్‌లో అక్కడి భారత రాయబారి మృదుల్ కుమార్‌తో సీఎం భేటీ అయ్యారు. ఏపీ పాలసీల గురించి వివరించి.. రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చేలా సహకరించాలని మృదుల్‌కుమార్‌ను కోరారు. మానవ వనరుల కొరత తీర్చేందుకు భారత్‌లో యువత సిద్ధంగా ఉందన్నారు. ఈ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు. స్విట్జర్లాండ్‌లోని కంపెనీల వివరాలు, పెట్టుబడుల సాధన అవకాశాలపై చర్చించారు. స్విట్జర్లాండ్ ఫార్మా కంపెనీలు, వర్సిటీలు ఏపీకి సహకరించాలని లోకేశ్ కోరారు. వివిధ కంపెనీలతో ఏపీని కనెక్ట్ చేసేందుకు రాయబారి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కంపెనీలకు మానవ వనరులు అందించేందుకు ఏపీ సిద్ధంగా ఉందన్నారు. మరోవైపు సీఎం చంద్రబాబుతో ఈరోస్ ఇన్నోవేషన్ సంస్థ ఛైర్మన్ కిషోర్ భేటీ అయ్యారు. 'దావోస్ మ్యాన్' అంటూ చంద్రబాబును ఆయన కొనియాడారు.

## ఏడాదిన్నరలో రూ.23.5 లక్షల కోట్ల పెట్టుబడులు

### ఏపీ ఐటిశాఖ మంత్రి లోకేశ్ వెల్లడి

**అమరావతి :** తెలుగువారు అన్ని రంగాల్లో నంబర్‌వన్‌గా ఉండాలని ఏపీ ఐటిశాఖ మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు. స్విట్జర్లాండ్‌లో పర్యటిస్తున్న ఆయన జ్యూరిక్‌లో తెలుగు డయాస్పోరాతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ..సముద్రాలు దాటి వచ్చినా మన సంప్రదాయాలు కొనసాగిస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమానికి 20 దేశాల నుంచి ప్రతినిధులు వచ్చారు. ఈ సమావేశం కూటమి ప్రభుత్వానికి అదృష్టం లాంటిది. ఏడాదిన్నరలో ఏపీకి రూ.23.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. వీటి ద్వారా 16 లక్షల మంది యువతకు ఉద్యోగాలు వస్తాయి. అభివృద్ధి, ఐటీ, క్వాంటమ్ అంటూ ఏపీని సీఎం చంద్రబాబు ముందుకు నడిపిస్తున్నారు అని లోకేశ్ అన్నారు. అంతకుముందు మంత్రి నారా లోకేశ్ స్విట్జర్లాండ్‌లోని జ్యూరిక్ చేరుకున్నారు. విమానాశ్రయం వద్ద ఆయనకు ఎన్‌ఆర్‌ఐ తెదేపా నేతలు, ప్రవాసాంధ్రులు ఘనస్వాగతం పలికారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు లోకేశ్ అక్కడి నుంచి దావోస్‌కు వెళ్లనున్నారు. ఏపీని నమ్మకమైన గ్లోబల్ గమ్యంగా నిలపడమే తమ ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 90వ దశకంలోనే భారత్‌కు తొలి గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్లలో సీఎం చంద్రబాబు ఒకరని పేర్కొన్నారు.

## నేతన్నలకు ప్రభుత్వం శుభవార్త

### థ్రిఫ్ట్ నిధులు విడుదల చేసినట్లు మంత్రి సవిత వెల్లడి

**అమరావతి :** ఏపీలో నేతన్నలకు కూటమి ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది. చేనేతలకు సంబంధించి త్రిఫ్ట్ ఫండ్ నిధులను విడుదల చేసింది. ఇందుకు సంబంధించిన వివరాలను ఏపీ మంత్రి సవిత మీడియాకు వెల్లడించారు. 2025-26కు సంబంధించి మొదటి విడత నిధులను విడుదల చేశామని పేర్కొన్నారు. 133 చేనేత సహకార సంఘాల బ్యాంకు ఖాతాల్లో రూ.1.67 కోట్లు జమ చేశామని వెల్లడించారు. నిధుల విడుదలతో 5,726 నేతన్నలకు లబ్ధి చేకూరనుందని చెప్పుకొచ్చారు. సంక్రాంతి ముందు రూ.5 కోట్ల ఆప్కో బకాయిలు చెల్లించామని మంత్రి సవిత ప్రస్తావించారు. డిసెంబరులో రూ.2.42 కోట్ల బకాయిలను ఆప్కో చెల్లించిందని గుర్తుచేశారు. రెండు నెలల వ్యవధిలో రూ.9 కోట్లకు పైగా నేతన్నలకు అందజేశామని వివరించారు. చేనేత రంగ అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా త్రిఫ్ట్ ఫండ్ నిధుల విడుదలపై కూటమి ప్రభుత్వానికి, మంత్రి సవితకు చేనేత సహకార సంఘ ప్రతినిధులు, నేతన్నలు ధన్యవాదాలు తెలిపారు.ం

## ప్రేమ పేరుతో యువతికి మోసం

### ఎస్ఐకి పదేళ్ల జైలు శిక్ష

**గుంటూరు :** గుంటూరు జిల్లా పోలీస్ శాఖను కుదిపేసిన ఘటనలో.. ప్రేమ పేరుతో యువతిని మోసం చేసిన ఎస్సై రవితేజకు కోర్టు కఠిన శిక్ష విధించింది. నగరంపాలెం ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సమయంలో యువతితో సన్నిహితంగా ఉంటూ.. ఆమెను మోసం చేసిన కేసులో రవితేజ దోషిగా తేలాడు. ఈ కేసును విచారించిన గుంటూరు 4వ జిల్లా అదనపు న్యాయస్థానం నిందితుడి చేసిన మోసం రుజువు కావడంతో అతడికి 10 సంవత్సరాల జైలు శిక్షను ఖరారు చేసింది. ప్రస్తుతం అమృతలూరు ఎస్సైగా పనిచేస్తున్నాడు. చట్టాన్ని కాపాడాల్సిన బాధ్యతలో ఉన్న పోలీస్ అధికారి ఇలా ప్రవర్తించడం అత్యంత దురదృష్టకరమని.. బాధిత యువతికి న్యాయం జరిగిందని, ఇలాంటి ఘటనలకు ఈ తీర్పు గట్టి హెచ్చరిక అంటూ కొందరు వారి అభిప్రాయాలను తెలుపుతున్నారు.

## వందేభారత్‌లో బిన్నంగా టిక్కెట్ క్యాన్సిలేషన్ రూల్

### నాలుగు గంటల ముందు వరకు నో రిటర్న్

**న్యూఢిల్లీ :** దేశంలో వందేభారత్ స్లీపర్ రైలు ఎట్టకేలకు పట్టాలెక్కింది. ఈ నేపథ్యంలో ఈ రైలు టికెట్లకు సంబంధించి రైల్వే మంత్రిత్వశాఖ కీలక ప్రకటన చేసింది. టికెట్ క్యాన్సిలేషన్ నిబంధనలను కఠినతరం చేసింది. సాధారణ రైళ్లతో పోలిస్తే ఈ రైలు టికెట్ క్యాన్సిలేషన్ ఛార్జీలు భిన్నంగా ఉంటాయి. సాధారణ రైళ్లలో



చివరి 4 గంటల వరకు టికెట్ రద్దు చేసినా పాక్షికంగా టికెట్ డబ్బులు వెనక్కి వస్తాయి. వందేభారత్ స్లీపర్ రైలులో మాత్రం అలా కాదు. ప్రయాణానికి 8 గంటల కంటే తక్కువ సమయం ఉంటే టికెట్ రద్దు చేసినా ఒక్క రూపాయి కూడా వెనక్కి ఇవ్వరు. ఈ మేరకు రైల్వే పాసింజర్స్ రూల్స్, 2015ను సవరించారు. 72 గంటల కంటే ముందు రద్దు చేస్తే టికెట్ ధరలో 25శాతం కోత విధిస్తారు. 72 గంటల నుంచి 8 గంటల మధ్య టికెట్ ధరలో 50శాతం కోత ఉంటుంది. ప్రయాణానికి 8 గంటల కంటే తక్కువ ఉన్నప్పుడు టికెట్ రద్దు చేస్తే డబ్బులు వాపస్ రావు. సాధారణ రైళ్లలో సాధారణ ఎక్స్‌ప్రెస్ లేదా మెయిల్ రైళ్లలో టికెట్ ధరలు ఫ్లాట్‌గా ఉంటాయి. తరగతిని బట్టి క్యాన్సిలేషన్ ఛార్జీలు వర్తిస్తాయి. 4 గంటల ముందు వరకు టికెట్ రద్దు చేసినా కొంత నగదు వెనక్కి వస్తుంది. వందేభారత్ స్లీపర్ రైలులో టికెట్ కన్ఫామ్ అయినవారికే ప్రయాణానికి అనుమతిస్తారు. ఆర్ఏసీ కి ఇందులో చోటులేదు. అంటే వెయిటింగ్ లిస్ట్, పాక్షికంగా కన్ఫామ్ అయిన ప్రయాణికులను ఈ రైలులో ప్రయాణానికి అనుమతించరు. అడ్వాన్స్ రిజర్వేషన్ పీరియడ్ నుంచే అంటే 60 రోజుల ముందు నుంచి అన్ని బెర్తులూ అందుబాటులో ఉంటాయి. ఇందులో మహిళలు, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ కోటా ఉంటుంది. ఇతర కోటాలకు చోటు లేదు. 45 ఏళ్లు పైబడిన మహిళలకు, 60 ఏళ్లు పైబడిన పురుషులకు సీట్ల అందుబాటును బట్టి లోయర్ బెర్తులను సిస్టమ్ ఆటోమేటిక్‌గా కేటాయిస్తుంది. 400 కిలోమీటర్ల కంటే తక్కువగా ఎంత దూరానికి ప్రయాణించినా కనీస టికెట్ ధర రూ.960 చెల్లించాల్సి ఉంటుంది.

## లిక్కర్ స్కామ్‌లో మరో కీలక పరిణామం

### ఎంపీ మిథున్ రెడ్డికి ఈడీ నోటీసులు

### 23న వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశం




**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్‌లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 23న వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలంటూ ఎంపీ మిథున్ రెడ్డికి జారీ చేసిన నోటీసుల్లో ఈడీ స్పష్టం చేసింది. ఈ లిక్కర్ స్కామ్‌లో ఆయన కీలక పాత్ర పోషించారని ఈడీ అనుమానిస్తోంది. అలాగే ఈ వ్యవహారంలో హవాలా, మనీ ల్యాండరింగ్ రూపంలో భారీఎత్తున అక్రమాలు జరిగినట్లు ఈడీ అనుమానిస్తోంది. ఈ నేపథ్యంలో వైసీపీ ఎంపీకి నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఈ కేసులో మిథున్ రెడ్డి అరెస్టయ్యారు. అనంతరం ఆయన్ని రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. ప్రస్తుతం ఆయన బెయిల్‌పై విడుదలైన విషయం విదితమే. మరోవైపు వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సైతం రెండ్రోజుల క్రితం ఈడీ నోటీసులు జారీ చేసింది. జనవరి 22వ తేదీన విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. వైసీపీ పభుత్వ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్‌పై జరిగిన విచారణలో ఇప్పటికే పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ స్కామ్ లో కీలక పాత్ర పోషించిన రాజ్ కసిరెడ్డి ఆస్తులను సైతం ప్రభుత్వానికి అటాచ్ చేశారు. అలాగే ఈ కేసులో విశ్రాంత ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలను అరెస్ట్ చేశారు. ప్రస్తుతం వారు బెయిల్‌పై బయట ఉన్నారు. ఈ స్కామ్‌లో తవ్వే కొద్ది కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అంతేకాకుండా.. ఎంపీ మిథున్ రెడ్డి ఈ కేసులో కీలక పాత్ర పోషించారనే ప్రచారం సాగుతోంది. దాంతో విచారణకు హాజరుకావాలంటూ ఆయనకు నోటీసులు జారీ చేసింది. ఆ ముందు రోజే విచారణకు హాజరు కావాలంటూ విజయసాయిరెడ్డికి ఈడీ నోటీసులు ఇచ్చింది. అయితే వైసీపీతోపాటు రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయిరెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.

## వైసీపీని చిత్తుగా ఓడిస్తాం

### తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో పోటీచేస్తాం

### విజయనగరం ఎంపీ అప్పలనాయుడు




**విజయనగరం :** ఏపీలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీని చిత్తుగా ఓడిస్తామని విజయనగరం ఎంపీ అప్పలనాయుడు స్పష్టం చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వార్డ్ మెంబర్ నుంచి కార్పొరేషన్ వరకు కూటమి అభ్యర్థులే విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. మాజీ సీఎం వైఎస్ జగన్ రెడ్డి ఐదేళ్లలో చేయలేని అభివృద్ధిని ముఖ్యమంత్రి చంద్రబాబు 16 నెలల్లో చేసి చూపించారని అన్నారు. ఇరు తెలుగు రాష్ట్రాలు చంద్రబాబుకు రెండు కళ్లు అని ఎంపీ అన్నారు. తెలంగాణలోనూ తెలుగుదేశం పార్టీకి మంచి ఆదరణ ఉందని చెప్పారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం పోటీచేసే అంశంపై పార్టీ నిర్ణయం తీసుకుంటుందని అప్పలనాయుడు వెల్లడించారు. బీఆర్ఎస్, వైసీపీ కుమ్మక్కై సీఎం చంద్రబాబు మీద ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. నదీ జలాలపై బురద రాజకీయాలు చేస్తున్నారన్న ÷ర్ అయ్యారు. జగన్ కోర్టుకు హాజరైతే బీఆర్ఎస్ వాళ్లు ఫ్లెక్సీలు పెట్టి స్వాగతం చెబుతున్నారని.. కేటీఆర్ ఖమ్మం వెళ్తే వైసీపీ నేతలు ఫ్లెక్సీలు పెడతారంటూ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ, బీఆర్ఎస్.. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం సరికాదని ఎంపీ అన్నారు. మాజీ సీఎం జగన్ బెంగళూరులో కూర్చుని కుట్రలు చేస్తున్నారని విజయనగరం ఎంపీ ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు కూడా బెంగళూరు ప్యాలెస్ నుంచే కుట్రలో భాగమవుతున్నారని విమర్శించారు. జగన్ ఐదేళ్లు సీఎంగా ఉండి రాయలసీమకు ఒక్క పరిశ్రమ అయినా తెచ్చారా అని ప్రశ్నించారు. జగన్,

బీఆర్ఎస్ నాయకులు సొంత వ్యాపారం కోసం కాకుండా అధికారంలో ఉన్నప్పుడు ఒక్కసారైనా ప్రజల సమస్యలపై చర్చించారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ రెండు పార్టీల నాయకులు టీడీపీపై అసూయపడుతున్నారని అప్పలనాయుడు అన్నారు.

## జగన్ పాలనలో ప్రజలకు అనేక ఇక్కట్లు

### ప్రజలనుంచి వస్తున్న ఫిర్యాదులే నిదర్శనం

### మంత్రి ఎన్ఎండి ఫరూక్ విమర్శలు



**అమరావతి :** గత వైసీపీ ప్రభుత్వ పాలనలో జగన్ రెడ్డి చేపట్టిన దుశ్చర్యలు, అక్రమాల వల్ల పేద ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏపీ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. జగన్ హయాంలో అంతా కూడా దోపిడి చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శలు చేశారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై ఎన్ఎండీ ఫరూక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం అమరావతి వేదికగా మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మీడియాతో మాట్లాడారు. సమస్య అంటూ తెలుగుదేశం పార్టీ గుమ్మం తొక్కిన వాటిల్లో 90 శాతం పిటిషన్లు జగన్ రెడ్డికి వ్యతిరేకంగా వస్తున్నాయని వెల్లడించారు. జగన్ రెడ్డి దానికి కూడా క్రెడిట్ కావాలంటాడేమో మరి అని ఎద్దేవా చేశారు. ఆయన ఫొటోలు పెట్టుకుంటే అది క్రెడిట్ ఎలా అవుతుందని సెటైర్లు గుప్పించారు. వైసీపీ పాలనలో ఒక్కటి కూడా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టిన దానికి జగన్ రెడ్డిదే క్రెడిట్ అంటూ ప్రచారం చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. భోగాపురం ఎయిర్ పోర్టును వ్యతిరేకించిన జగన్ రెడ్డి.. ఇటీవల ట్రైయిల్ రన్ నేపథ్యంలో క్రెడిట్ నాదే అంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు. అధికారంలోకి రావడంతోనే ప్రజావేదికను కూల్చివేశారని మండిపడ్డారు. గత ఐదేళ్ల పాలనలో జగన్ రెడ్డి హంద్రీనీవా నదికి చేసిందేంటి..? అని మంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు. ఏమి చేసినందుకు జగన్ రెడ్డి క్రెడిట్ ఇవ్వాలో చెప్పాలని ఆయన నిలదీశారు. ప్రజల తరపున పోరాటాలు చేసినందుకు టీడీపీ నాయకుల మీద జగన్ రెడ్డి అక్రమ కేసులు పెట్టించారన్న ÷ర్ అయ్యారు. దానికి సంబంధించిన క్రెడిట్ మాత్రం జగన్ రెడ్డికే ఇవ్వాలని ఎద్దేవా చేశారు. వారానికి ఒకసారి తాడేపల్లి ప్యాలెస్‌కి వస్తారని.. తన అనుకూల మీడియా ముందు నాలుగు గోడల మధ్య ఏదో గంటల తరబడి ప్రెస్ మీట్లు పెడతారని సెటైర్లు గుప్పించారు. మీడియా సమావేశం కాగానే వెంటనే బెంగళూరు వెళ్లిపోతారని.. అందుకే జగన్ రెడ్డిని కేరాఫ్ బెంగళూరు అనేదని దెప్పిపొడిచారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజధాని అమరావతిని కనీసం 33 వేల ఎకరాల్లో నిర్మించాలని అనలేదా అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చేసరికి అదే అమరావతిపై ఇష్టానుసారంగా మాట్లాడి మూడు రాజధానులు అంటూ మూడు ముక్కలాట ఆడారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని అమరావతిలో నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

● అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

**నిజామాబాద్, జనవరి 19( సమయం న్యూస్).** గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించేందుకు గాను శాఖల వారీగా పరిమితితో కూడిన ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. సమర్ధవంతంగా విధులు నిర్వహించిన సిబ్బందికి ప్రాధాన్యతనిస్తూ, ఈ నెల 21వ తేదీ లోగా పేర్లను ప్రతిపాదనల రూపంలో సిఫార్సు చేయాలని అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. దేశభక్తిని చాటేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారికి సూచించారు. అగ్నిమాపక శకటం అందుబాటులో ఉండాలని ఫైర్ డిపార్ట్మెంట్ వారికి, అంబులెన్స్, ప్రథమ చికిత్స కిట్ అందుబాటులో ఉంచాలని డీఎంహెచవతీతీచను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, అదనపు డీసీపీ బస్వారెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కార్టూన్ల ప్రదర్శనను ప్రారంభించిన కలెక్టర్



**కరీం నగర్ జనవరి 19( సమయం న్యూస్) :** తెలంగాణ కార్టూనిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజరాజేశ్వర డిగ్రీ,పీజీ కళాశాలలో రాష్ట్రస్థాయి కార్టూన్ల ప్రదర్శనను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సోమవారం ప్రారంభించారు. ఎసచవతీతీచరచవతీతీచర్ కళాశాల తెలుగు విభాగం సహకారంతో సహకారంతో సోమ, మంగళవారాల్లో ఈ కార్టూన్ల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రం నలుమూలలకు చెందిన వివిధ కార్టూనిస్టుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయని, ఆలోచింపజేస్తున్నాయని అన్నారు. యువతను కార్టూనిస్టులుగా ప్రోత్సహించాలని, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కార్టూనిస్టులు పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కార్టూనిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి వేముల రాజమౌళి, రిప్రెజెంటివ్ పర్సన్ కళ్యాణం శ్రీనివాస్, ఎస్ ఆర్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కల్వకుంట రామకృష్ణ, తెలుగు విభాగం అధ్యాపకులు, కార్టూనిస్టులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత..

● అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటాం యాలాల ఎస్సై విఠల్ రెడ్డి..



**యాలాల మండలం,జనవరి,19(సమయం న్యూస్) :** బొంరస్ పేట మండలం దుప్ చర్ల నుండి అక్రమంగా తరలిస్తున్న ఒక ఇసుక ట్రాక్టర్ ను యాలాల మండలం అచ్చుతపూర్ గెట్ సమీపంలో పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు యాలాల ఎస్సై విఠల్ రెడ్డి తెలిపారు. యాలాల మండల పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రజావాణికి 16 ఫిర్యాదులు

● వచ్చే అర్జీలను పెండింగులో పెట్టకుండా

● సత్వరమే పరిష్కరించాలి-కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట, జనవరి,19(సమయం న్యూస్) :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలనీ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 16 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది ఆరోగ్య సంరక్షణే మా ప్రాధాన్యత

● జిల్లా పోలీస్ కార్యాలయంలో మెగా హెల్త్ చెక్అప్ శిబిరం ప్రారంభించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్









**వికారాబాద్,జనవరి,19(సమయం న్యూస్) :** జిల్లా పోలీస్ యంత్రాంగం మరియు జిల్లా పోలీస్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో పోలీస్ అధికారులు, సిబ్బంది,హోం గార్డ్స్ అధికారుల మరియు వారి కుటుంబ సభ్యుల కోసం ఏర్పాటు చేసిన "మెగా ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని" జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వికారాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు,జిల్లాఏ ఆర్ విభాగం మరియు హోం గార్డులకు మరియు వారి కుటుంబ సభ్యులకు భారీ స్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. విధి నిర్వహణలో నిరంతరం మానసిక, శారీరక ఒత్తిడికి గురయ్యే పోలీసుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించడం, వారిలో ధైర్యాన్ని, దృఢత్వాన్ని నింపడమే ఈ మెగా శిబిరం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఎస్పీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. శిబిరంలో భాగంగా నిపుణులైన వైద్య బృందం సిబ్బందికి ఈసీజి, రక్తపోటు (బీపీ), షుగర్ లెవల్స్, బాడీ మాస్ ఇండెక్స్ (BMI)_meTerr మరియు హృదయ స్పందన రేటు వంటి ప్రాథమిక పరీక్షలతో పాటు.. జనరల్ ఫిజీషియన్, గైనకాలజిస్ట్ (స్త్రీ రోగ నిపుణులు),ఆర్థోపెడిక్ (కీళ్ల వ్యాధి నిపుణులు), కార్డియాలజిస్ట్ (గుండె సంబంధిత నిపుణులు), డెంటల్ మరియు కంటి పరీక్షలను అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించారు. కేవలం సిబ్బందికే కాకుండా, వారి కుటుంబ సభ్యులకు కూడా పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేయడమే కాక, తదుపరి చికిత్స కోసం తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే సూక్తి పోలీస్ వృత్తిలో ఉన్నవారికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. సమాజ రక్షణలో అహర్నిశలు శ్రమించే పోలీసులు తమ ఆరోగ్యం పట్ల ఏమాత్రం అశ్రద్ధ వహించకూడదని, పోలీస్ సిబ్బంది శారీరకంగా, మానసికంగ దృఢంగా ఉన్నప్పుడే ప్రజలకు మరింత వేగవంతమైన,సమర్థవంతమైన సేవలు అందించడం సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. మారుతున్న జీవనశైలి, పెరుగుతున్న పని ఒత్తిడి నేపథ్యంలో ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, పౌష్టికాహారం తీసుకోవడం మరియు తగినంత విశ్రాంతికి సమయం కేటాయించాలని తెలిపినారు. కేవలం జబ్బు పడినప్పుడు మాత్రమే కాకుండా, ఇలాంటి ముందస్తు వైద్య పరీక్షల ద్వారా భవిష్యత్తులో రాబోయే తీవ్ర అనారోగ్య సమస్యలను ఆదిలోనే అరికట్టవచ్చని ఆమె సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (ఐవీడఎూ) స్వర్ణ కుమారి , డిఆర్సిబి డీఎస్పీ జానయ్య, డిటిసి డిఎస్పి శ్రీనివాసులు, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ డీఎస్పీ వీరేష్, ఏఓ ఖజామోహినోద్దీన్ పాల్గొన్నారు. అలాగే ప్రముఖ వైద్యులు సత్యనారాయణ, రాజశేఖర్ రెడ్డి, జగదీష్, చంద్రకాంత్, చిరంజీవి తమ వైద్య సేవలను అందించారు. ఇట్టి కార్యక్రమం లో ప్రభుత్వ హాస్పిటల్,కంటినెంటల్, డాక్టర్. ఐ అగరర్వాల్, మాక్స్ విషన్, శ్రీ సాయి డెంటల్ ల డాక్టర్ లు, సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అశోక్,పలువురు సిఐ లు, ఆర్ఐ లు,ఎస్సై లు, ఆర్ఎస్ఐ లు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు. తమ సంక్షేమం కోసం ఇలాంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు పోలీస్ సిబ్బంది ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆర్గానిక్ పసుపు పంటకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్

● పసుపు బోర్డు తొలి వార్షికోత్సవ సభలో ఎం.పీ, కలెక్టర్ వెల్లడి

● సేంద్రీయ సాగుపై దృష్టి సారించాలని పసుపు రైతులకు పిలుపు

● ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని హామీ



**నిజామాబాద్, జనవరి 19 ( సమయం న్యూస్) :** జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆర్గానిక్ పసుపు పంటకు విస్తృత స్థాయిలో డిమాండ్ ఉన్నందున సేంద్రీయ విధానంలో పసుపు పంట సాగుపై దృష్టిని కేంద్రీకరించాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి, కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులకు పిలుపునిచ్చారు. జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేసి ఏడాది పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ హోటల్ కాన్ఫరెన్స్ హాల్ లో తొలి వార్షికోత్సవ సభ, రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎం.పీ అరవింద్ ముఖ్య అతిథిగా విచ్చేయగా, కలెక్టర్ ఇలా త్రిపాఠి, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బోర్డు కార్యదర్శిగా వ్యవహరిస్తున్న ఐ.ఏ.ఎస్ అధికారిని ఎన్.భవానిశ్రీ, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా పసుపు బోర్డు ద్వారా ఏడాది కాలంగా రైతులకు అందించిన తోడ్పాటు, చేపట్టిన కార్యక్రమాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బోర్డు చైర్మన్, కార్యదర్శులు వివరించారు. ఎం.పీ అరవింద్ మాట్లాడుతూ, పసుపు సాగులో నిజామాబాద్ జిల్లా ప్రత్యేకతను కలిగి ఉందని, మూడు దశాబ్దాలకు పైగా ఈ ప్రాంత రైతులు అలుపెరుగకుండా కొనసాగించిన పోరాటాలు, నిరవధిక కృషి ఫలితంగా జాతీయ పసుపు బోర్డును ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఏడాది క్రితం నిజామాబాద్ లో ఏర్పాటు చేసిందని అన్నారు. బోర్డు ఏర్పాటైన ఫలితంగా ఇక్కడి పసుపు పంటకు అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఏర్పడుతోందని, విదేశాలకు నిజామాబాద్ ప్రాంత పసుపు పంటను పరిచయం చేయడంలో బోర్డు సఫలీకృతం అయ్యిందని అన్నారు. మ-నుముందు బోర్డు ద్వారా పసుపు రైతులకు అనేక ప్రయోజనాలు చేకూరనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే దేశ వ్యాప్తంగా చూస్తే పసుపు పంట సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని అన్నారు. అయితే రైతులు ఆర్గానిక్ పసుపు పంటను సాగు చేస్తే మరింత డిమాండ్ ఉంటుందని ఎం.పీ సూచించారు. ఎన్ని వేల ఎకరాల విస్తీర్ణంలో సాగు చేసినా, ఆర్గానిక్ పసుపు పంటను మంచి డిమాండ్ తో కూడిన ధర పొందవచ్చని, ఈ మేరకు ట్రేడర్లను రప్పించే బాధ్యతను బోర్డు స్వీకరిస్తుందని అన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, పసుపు రైతుల సాధకబాధకాల గురించి తనకు స్పష్టమైన అవగాహన ఉందని, వారికి ప్రభుత్వ పరంగా జిల్లా యంత్రాంగం తరపున పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని భరోసా కల్పించారు. రైతులు పురాతన సంప్రదాయ పద్ధతులకు బదులుగా, అందుబాటులోకి వచ్చిన ఆధునిక, సాంకేతిక విధానాలలో నాణ్యమైన పసుపు పంటను సాగు చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఆధునిక యంత్ర పరికరాలను, నాణ్యమైన వంగడాలను వినియోగించడంతో పాటు, సేంద్రీయ విధానంలో పంటను సాగు చేస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి డిమాండ్ ఉంటుందని హితవు పలికారు. పసుపు ఎగుమతులను అంతర్జాతీయ స్థాయిలో జరిగేలా పసుపు బోర్డు విశేషంగా కృషి చేస్తోందని, రైతులు కూడా మరింత నాణ్యమైన పసుపు పంటను పండిస్తే మంచి మద్దతు ధర పొందవచ్చని సూచించారు. కేవలం పంట సాగుకే పరిమితం కాకుండా, పసుపు ప్రాసెసింగ్ విధానాలలోనూ శాస్త్రీయ పద్ధతులను అవలంభించాలని, ఎప్పటికప్పుడు అందుబాటులోకి వస్తున్న నూతన పద్ధతులపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. ఈ దిశగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని, పసుపు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ఉద్యానవ శాఖ సంయుక్త సంచాలకుడు శ్రీనివాస్ రావు, పసుపు బోర్డు అధికారులు, రైతులు, ట్రేడర్లు పాల్గొన్నారు.

# సి ఎం కప్ 2025 పోటీలలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి.



**అదిలాబాద్ జనవరి 19( సమయం న్యూస్) :** సీఎం కప్ --2025 పోటీలను ప్రతి ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెండవ విడత "ముఖ్యమంత్రి కప్ - 2025" నిర్వహణపై ఆయన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు చేపట్టిన సీఎం కప్--2025 పోటీలను అధికారులు సమన్వయం చేసుకొని విజయవంతం చేయాలన్నారు. ఈ పోటీలలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అయ్యేందుకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు.లిగ్రామ పంచాయతీ స్థాయి: జనవరి 17 నుండి 22, 2026 వరకు

మండల స్థాయి: జనవరి 28 నుండి 31, 2026 వరకు. అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి: ఫిబ్రవరి 3 నుండి 7, 2026 వరకు. జిల్లా స్థాయి: ఫిబ్రవరి 10 నుండి 14, 2026 వరకు. రాష్ట్ర స్థాయి: ఫిబ్రవరి 19 నుండి 26, 2026 వరకు 44 రకాల వివిధ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల వారు సంబంధిత https://satg.telangana. gov.in/cmcup/ ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలన్నారు. అర్హులైన క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం సీఎం కప్-- 2025 సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, జిల్లా క్రీడాల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనోహర్, ఎల్డియం ఉత్పల్ కుమార్, ఒలంపిక్ క్రీడా అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, వివిధ క్రీడల కోచ్లు, తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శిక్షణ ప్రారంభం.

- గ్రామాల అభివృద్ధి లో సర్పంచ్ ల పాత్ర కీలకం ...
- టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి.
- ప్రభుత్వ కార్యక్రమాలకు సర్పంచులే స్వయంగా హాజరు కావాలి ...
- అదనపు కలెక్టర్ మాధురి
- గ్రామాల సర్వత్రా అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర అత్యంత కీలకమని టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి



**సంగారెడ్డి జనవరి19( సమయం న్యూస్) :** సోమవారం సంగారెడ్డి పట్టణంలోని దుర్గాబాయి దేశ్ ముఖ్ మహిళా శిశు వికాస కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులకు టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) మాధురి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగం, ప్రజా న్యాయవ్యవస్థలో ప్రజాప్రతినిధుల పాత్ర, పంచాయతీరాజ్ చట్టంలోని కీలక అంశాలపై సర్పంచులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ... గ్రామాల్లో అన్ని రంగాల్లో అభివృద్ధి జరగాలంటే సర్పంచ్‌లు బాధ్యతాయుతంగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. సర్పంచ్‌లు సమర్థంగా పనిచేస్తే గ్రామాలకు మంచి పేరు వస్తుందని, పంచాయతీ రాజ్ చట్టం ద్వారా సర్పంచ్‌లకు కల్పించిన అధికారాలు, విధులను క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో శానిటేషన్, తాగునీటి సరఫరా వంటి ముఖ్య అంశాల్లో సర్పంచ్‌లు చురుకుగా వ్యవహరించాలి అని పేర్కొన్నారు. ప్రతి గ్రామాన్ని శుభ్రంగా ఉంచడం, పంచాయతీ రాజ్ చట్టంలోని గ్రామ పాలన విధులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ, గ్రామాభివృద్ధి పథకాలు, ఆదర్శ గ్రామపంచాయతీల నిర్మాణం వంటి అంశాలపై అవగాహన కల్పించడం సర్పంచ్‌ల ప్రధాన బాధ్యత అని చెప్పారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) మాధురి మాట్లాడుతూ ... గ్రామ స్వరాజ్యమే దేశ అభివృద్ధికి మూలమని తెలిపారు. ప్రజా ప్రతినిధులుగా సర్పంచులు తమ విధులు, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు సర్పంచులు స్వయంగా మాత్రమే హాజరుకావాలని, వాటిని ఇతరులకు అప్పగిం చరాదని స్పష్టం చేశారు. గ్రామపంచాయతీ ప్రాథమిక విధులు, పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణ, మొక్కల పెంపకం, ప్రజారోగ్యం, గ్రామ కార్యదర్శుల బాధ్యతలపై వివరించారు. గ్రామ అవసరాలను గుర్తించి, గ్రామపంచాయతీ స్థాయిలో అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసుకుని వాటిని క్రమపద్ధతిలో అమలు చేయాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీ తమ స్వంత అభివృద్ధి ప్రణాళికను రూపొందించి, నిధుల వినియోగంలో పారదర్శకత పాటిస్తూ ఆదర్శ గ్రామాల దిశగా అడుగులు వేయాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 613 మంది సర్పంచులకు శిక్షణ ఇవ్వనున్నట్లు, ఒక్కో బ్యాచ్‌కు 100 మందికి శిక్షణ అందిస్తామని జడ్పీ సీఈవో, జిల్లా పంచాయతీ అధికారి జానకి రెడ్డి తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాలు ఈరోజు నుంచి మార్చ్ 8వ తేదీ వరకు కొనసాగనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీఓలు అనిత, అమృత, సంజీవరావు, పంచాయతీరాజ్ అధికారులు, సర్పంచులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

-- పల్లెల్లో పర్యాటక అభివృద్ధితో ఆర్థిక ప్రగతి సాధ్యం

-- గ్రామపంచాయతీ సర్పంచుల శిక్షణ తరగతుల్లో

--జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం జనవరి19( సమయం న్యూస్). :** గ్రామాల సమగ్ర అభివృద్ధిలో గ్రామపంచాయతీ సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, ప్రభుత్వం అందిస్తున్న నిధులను నియమ నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా వినియోగించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సర్పంచులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ( ఓల్డ్ క్యాంపస్)లో ఏర్పాటు చేయగా, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని మొత్తం 471 మంది గ్రామపంచాయతీ సర్పంచులకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని విడతల వారీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులు19-01-2026 నుండి 23-01-2026 వరకు,03-02-2026 నుండి 07-02-2026 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ రోజు ప్రారంభమైన తొలి విడతలో భాగంగా జిల్లాలోని 14 మండలాలకు చెందిన 237 మంది నూతన గ్రామపంచాయతీ సర్పంచులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైందని అధికారులు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు గ్రామ పాలన, పరిపాలన విధానాలపై సమగ్ర అవగాహన కల్పించడమే ఈ శిక్షణ కార్యక్రమాల లక్ష్యమని అన్నారు. శిక్షణలో భాగంగా పంచాయతీ రాజ్ చట్టం, గ్రామ పాలనలో పాటించవలసిన విధులు, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, సర్పంచుల బాధ్యతలు, కర్తవ్యాలపై సవివరంగా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల ద్వారా గ్రామపంచాయతీలకు అందే వివిధ అభివృద్ధి పథకాల నిధులను సక్రమంగా వినియోగించుకుని, ప్రజల మౌలిక అవసరాలైన తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్యుత్, ఆరోగ్యం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సర్పంచులకు సూచించారు. గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అలాగే రో డ్లు, వీధిదీపాలు, విద్యుత్ స్తంభాలు, పబ్లిక్ టాయిలెట్లు వం టి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధు లను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు . ప్రతి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు సక్రమంగా ఉన్నాయా లేదా సర్పంచులు నిరంతరం పర్యవేక్షించాలని, చిన్నారులు, బాలింతలకు పోషకాహారం సముచితంగా అందుతున్నదీ లేనిదీ పరిశీలించాలని సూచి ం చారు. అలాగే అక్షరాస్యత పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పోస్ట్ ఆఫీస్‌లో ఖాతా తెరిచి సంవత్సరానికి రూ.500 చెల్లిస్తే ఇన్సూరెన్స్ లభించే ఎన్ఎస్‌పీఎస్ (చీఫ్రూ) పథకంలో గ్రామస్తులు చేరేలా సర్పంచులు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పథకం ద్వారా కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో అంత్యక్రియల నిమిత్తం రూ.20,000 ఆర్థిక సహాయం లభిస్తుందని వివరించారు. జిల్లాలో అనేక అందమైన పర్యాటక ప్రాంతాలు ఉన్నప్పటికీ సరైన ప్రచారం లేక అభివృద్ధికి దూరంగా ఉన్నాయని అన్నారు. ప్రతి సర్పంచ్ తమ గ్రామాల్లోని పర్యాటక ప్రదేశాలు, సహజ వనరులు, విశిష్టతలను విస్తృతంగా ప్రచారం చేస్తే అవి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెంది గ్రామాల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని తెలిపారు. సర్పంచులు కేవలం పంచాయతీ శాఖకే పరిమితం కాకుండా, గ్రామపం చాయతీలో జరిగే ప్రతి పనిలో అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని చొరవ తీసుకొని గ్రామాభివృద్ధికి నాయకత్వం వహించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే ప్రతి గ్రామంలో ఇప్ప, ఇప్పపువ్వు చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించాలని, దీని ద్వారా లక్షల రూపాయల ఆదాయం వచ్చే అవకాశముందని తెలిపారు. పశుసంపద పెంపుదలతో పాటు మేత సంపద సృష్టి జరిగి ప్రభుత్వ సబ్సిడీలు కూడా లభిస్తాయని వివరించారు. గ్రామాల్లోని 18 నుంచి 20 సంవత్సరాల లోపు నిరుద్యోగ యువతపై ప్రత్యేక దృష్టి సారించి, జిల్లా యంత్రాంగం నిర్వహించే ఇంటర్వ్యూలు, ఉపాధి అవకాశాలకు వారిని ప్రోత్సహించాలని, యువతను ప్రయోజకులుగా మార్చే దిశగా సర్పంచులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డీపీఓ సుధీర్, శిక్షణ డీపీఓ అనూష, డీఎల్పీఓలు ప్రభాకర్, రమణ, టీజీఐఆర్డీ సెంటర్ హెడ్ సుభాష్ చంద్ర గౌడ్, ట్రైనర్లు బన్సింగ్, రవీందర్ రెడ్డి, సునీల్ కుమార్, ముత్యాలరావు, హజ్రత్ వలి, ఏపీవో రంగ, ఎస్‌బీఎం రేవతి, డిటిఎం సందీప్, అరుణ్ కుమార్ పాల్గొన్నారు

# మేడారం మహా జాతరలో తప్పిపోతారనే భయం లేదిక.. గ్రేట్

**మేడారం ప్రత్యేక ప్రతినిధిజనవరీ19( సమయం న్యూస్)**

తెలంగాణా కుంభమేళాగా పేరుపొందిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఈసారి అత్యంత వైభవంగా నిర్వహించాలని తెలంగాణా సర్కార్ శతవిధాలా ప్రయత్నం చేస్తుంది. మంత్రి సీతక్క మేడారం మహా జాతర బాధ్యతను భుజాల మీద వేసుకుని మరీ పని చేస్తున్నారు. ఈసారి మేడారం జాతరలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలని భావిస్తున్నారు. దీంతో మేడారం జాతర సకల హంగులతో కొత్త రూపు సంతరించుకోబోతుంది.

**మేడారం మహా జాతరకు కమాండ్ కంట్రోల్ రూమ్**

జనవరి 28 నుంచి 31 వరకు జరగనున్న ఈ మహోత్సవం కోసం తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ఆధారిత వ్యవస్థలను ఉపయోగిస్తున్నారు. ఇక తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం భద్రతా ఏర్పాట్లపై సమీక్షించి, జాతరలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రారంభించారు.

**టీజీ క్వెస్ట్ అత్యాధునిక డ్రోన్ వ్యవస్థ**

మేడారం 2.0'లో భాగంగా మేడారం జాతరలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం, ఎవరూ తప్పిపోకుండా ప్రజలందరికీ సురక్షిత జాతర అనుభవం కలిగించేలా జాతర భద్రతను పర్యవేక్షించేందుకు 'టీజీ-క్వెస్ట్' అనే అత్యాధునిక ఏఐ డ్రోన్ వ్యవస్థను ప్రవేశపెట్టారు. ఈ వ్యవస్థ ద్వారా 30 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించిన అటవీ ప్రాంతం, జంపన్న వాగు, రద్దీ రోడ్లపై ఈ డ్రోన్లు నిరంతరం నిఘా ఉంటాయి.

**13 వేల మంది పోలీస్ సిబ్బంది సాంకేతిక నిఘాలో విధులు**

అవి మాత్రమే కాకుండా హీలియం బెలూన్లకు అమర్చిన పాన్-టిల్ట్-జూమ్ కెమెరాలు ఎత్తు నుంచి రద్దీని విశ్లేషిస్తాయి. తొక్కిసలాట జరిగే అవకాశమున్న ప్రాంతాలను ముందే పసిగట్టి అధికారులను అప్రమత్తం చేస్తాయి. దాదాపు 13 వేల మంది పోలీసు సిబ్బంది ఈ టెక్నాలజీ సర్వైలెన్స్ లో విధులు నిర్వహించనున్నారు. మేడారం జాతరలో చాలా పెద్ద సంఖ్యలో జనాలు వస్తారు కాబట్టి ఎక్కువ శాతం తప్పిపోయే అవకాశం ఉంటుంది.

**జియోట్యాగ్ బేస్డ్ మిస్సింగ్ పర్సన్స్ ట్రాకింగ్**

దాదాపు ఈసారి మూడు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్న క్రమంలో జాతరకు వచ్చే భక్తులు ఎవరూ తప్పిపోకుండా చర్యలను చేపడుతున్నారు. గత జాతరలో దాదాపు 30 వేల మంది వరకు తప్పిపోయిన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి 'జియోట్యాగ్ బేస్డ్ మిస్సింగ్ పర్సన్స్ ట్రాకింగ్' వ్యవస్థను తీసుకు వస్తున్నారు. వొడాఫోన్-ఐడియా సహకారంతో ఈ విధానం అందుబాటులో ఉంటుంది.

**క్యూఆర్ కోడ్ గల జియో ట్యాగ్‌లతో తప్పిపోకుండా చర్యలు**

పస్రా, తాడ్వాయి మార్గాల్లోని కౌంటర్లలో వృద్ధులు, పిల్లల వివరాలను నమోదు చేసి వారికి క్యూఆర్ కోడ్ గల జియోట్యాగ్‌లను కడతారు. దీంతో వారు ఎవరైనా తప్పిపోయినా ఈ ట్యాగ్ ను స్కాన్ చేయటం ద్వారా వారి పూర్తి వివరాలు తెలుస్తాయి. శబరిమలలో విజయవంతమైన ఈ విధానాన్ని ఇప్పుడు మేడారంలో అమలు చేయటానికి అధికారులు రంగం సిద్ధం చేశారు.

**భద్రాచలానికి మహర్దశ.. అయోధ్యను తలపించేలా!**

**శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేకంగా 12 క్రైమ్ బృందాలు**

తెలుగు, ఇంగ్లీష్‌తో పాటు హిందీ, తమిళ భాషల్లోనూ వివరాల నమోదుకు అవకాశం కల్పించారు. జాతరలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేకంగా 12 క్రైమ్ బృందాలు పనిచేస్తున్నాయి. పాత నేరస్థుల గుర్తింపునకు ఆసుపత్రి ప్రాంగణాలు, పార్కింగ్ స్థలాల వద్ద 'ఫేస్ రికగ్నిషన్' సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. అనుమానాస్పద వస్తువులను గుర్తించే రియల్-టైమ్ అలర్ట్ సిస్టమ్‌ను కూడా సిద్ధం చేశారు.

## TNGOs క్యాలెండర్ ను ఆవిష్కరించిన కలెక్టర్-ప్రతీక్ జైన్



**వికారాబాద్, జనవరి,19(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,అదనపు కలెక్టర్లు, ఇంచార్జి అదనపు కలెక్టర్ రాజేశ్వరి (రెవిన్యూ), సుధీర్ (లోకల్ బాడీ), జిల్లా రెవెన్యూ అధికారి మంగి లాల్, డి.ఆర్.డి.ఏ. శ్రీనివాస్, కలెక్టరేట్ ఏఓ. పర్వీన్ ఖాతున్, కలెక్టరేట్ రెవిన్యూ శాఖ సిబ్బంది.తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగులు తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ గారిచే క్యాలెండర్ ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది,ఎచ్+ూం ప్రెసిడెంట్ సెక్రటరీ,వికారాబాద్ జిల్లా తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు, మరియు కార్యదర్శులు, ఉపాధ్యక్షులు సంయుక్త కార్యదర్శులు, సహాయ అధ్యక్షులు, కార్య నిర్వాహక కార్యదర్శులు, ప్రచార కార్యదర్శులు, మరియు కార్యవర్గ సభ్యులు, పాల్గొన్నారు.

## ఉద్యోగ,ఉపాధిని దెబ్బతీసే లేబర్ కోడులు, విభీజీ రాంజీ పథకాన్ని రద్దు చేయాలి

- సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య



**సమయం న్యూస్ గజ్వేల్ జనవరి 19 :** ప్రజల ఉపాధిని దెబ్బతీసే లేబర్ కోడు లు, విద్యుత్ సవరణ చట్టం,వి బిజీ రాంజీ పథకాన్ని రద్దు చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసిందని వాటి స్థానంలో వేతనాలకోడు, పారిశ్రామిక సంబంధాల కోడ్, వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం కోడు, సాంఘిక భద్రత కోడ్ లను తయారు చేసిందని వీటి ద్వారా కార్మికులకు ఎలాంటి ఉపయోగం లేదని,కార్పొరేట్ పెట్టుబడుదారులు మాత్రమే ఉపయోగపడుతుందని అన్నారు. పరిశ్రమ అర్థాన్ని, కార్మికులు అర్థాన్ని మార్చివేశారని అన్నారు 50 మంది వరకు పరిశ్రమలో కాంట్రాక్ట్ కార్మికులను సారపరా చేసిన లైసెన్స్ అవసరం లేదని, ఇప్పటివరకు చట్ట ప్రకారం యజమాని బాధ్యత ఉండేదని రాబోయే కాలంలో పరిశ్రమ బాధ్యత కాకుండా కాంట్రాక్టర్ల బాధ్యత ఉంటుందని అన్నారు. దేశంలో రోజువారిగా పరిశ్రమ లో ప్రమాదాలు జరుగుతున్నాయని పరిశ్రమ తనిఖీలు చేయాల్సిన ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, కాలుష్య నియంత్రణ మండలి, శాఖల యొక్క తనిఖీలను తొలగించడం జరిగిందని అన్నారు దీంతో కార్మికుల యొక్క భద్రత ప్రమాదంలో ఉందని అన్నారు. 12 గంటల పని, మహిళలు రాత్రిపూట పని చేసే విధంగా చట్టాలు తయారు చేశారని అన్నారు. వామపక్షాలు ఒత్తిడి తో వచ్చిన ఉపాధి హామీ చట్టంతో గ్రామీణ ప్రాంతంలో వలసలు ఆగాయని, గ్రామంలో ఉపాధి లభించింది అని అన్నారు, కరోనా సమయంలో పట్నాల నుండి గ్రామాలకు వచ్చిన ప్రజలకు ఉపాధి లభించిందని అన్నారు. గత పది సంవత్సరాలుగా నిధులు గా నిధులను తగ్గిస్తూ, సుమారు పది లక్షల మందిని ఉపాధి పనులకు దూరం చేశారని అన్నారు. ఈ చట్టాన్నిరద్దుచేసి విబి జి రాంజీ పథకాన్ని తయారు చేశారని ఈ పథకంలో అనేక రూపాల్లో అడ్డంకులు పెట్టారని అన్నారు. విద్యుత్ సవరణ చట్టం ద్వారా ప్రజలపై భారం మోపుతున్నారని రాబోయే కాలంలో కరెంటు రీఛార్జ్ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మికులు వ్యవసాయ కూలీలు రైతాంగం కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి కుమార్ యాదగిరి స్వామి ప్రవీణ్ రాజు రమేశ్ నరసింహులు చంద్రం కనుకయ్య అభి తదితరులు పాల్గొన్నారు

## మద్దూర్ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం

- పాల్గొన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



**మద్దూర్ మున్సిపల్, జనవరి,19(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీ పరిధిలోని షా గార్డెన్ పంక్షన్ హాల్ లో బీఆరఎవతీతీచస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలతో,మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించిన పట్నం నరేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతోనే కొస్గి,కొడంగల్ మున్సిపాలిటీలుగా ఏర్పటూ చేసి అభివృద్ధి చేయడం జరిగింది. మద్దూరు మున్సిపాలిటి కూడా బీఆరఎవతీతీచస్ ప్రభుత్వంలోనే ప్రతిపాదించడం జరిగింది.మున్సిపల్ ఎన్నికల్లో బీఆరఎవతీతీచస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేద్దాం..పార్టీ అభ్యర్థులను అందరం కలిసి నిర్ణయిద్దాం...పార్టీ గుర్తుల మీద జరిగే ఎన్నికలు కాబట్టి అందరూ కలిసికట్టుగా పనిచేయాలి.మూడు మున్సిపాలిటీల్లో బీఆరఎవతీతీచస్ జెండా ఎగరవేయాలి.సర్పంచ్ ఎన్నికల్లో చూపిన పోరాట స్ఫూర్తిని మున్సిపల్ ఎన్నికల్లో కూడా కొనసాగిద్దాం.అధికార పార్టీని ఎదిరించి కొట్లాడుదాం..రెండేళ్లలో కాంగ్రెస్ సర్కార్ మున్సిపాలిటీలకు చేసిందేమీ లేదు...మున్సిపాలిటీల్లో బీఆరఎవతీతీచస్ చేసిన అభివృద్ధి గురించి,కాంగ్రెస్ ఎగ్గొట్టిన 6 గ్యారంటీలు,హామీల విషయం ప్రజల్లో చర్చ పెడదాం కొడంగల్ నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలు కైవసం చేసుకుందాం...ఈ కార్యక్రమంలో మద్దూరు మండల మరియు మున్సిపల్ బిఆరఎవతీతీచస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలేపల్లి ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు(జాతర)

● లడ్డు ప్రసాదం - పులిహోరకు వేలం పాట





**దుద్యాల మండలం, జనవరి,19(సమయం న్యూస్) :** పోలేపల్లి ఎల్లమ్మ జాతర సందర్భంగా పోలేపల్లి ఎల్లమ్మ తల్లి దేవస్థానం దగ్గర బ్రహ్మోత్సవాలు మరియు ఒక సంవత్సరం. లాడ్డు ప్రసాదం ఉ పులిహోరకు సోమవారం వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాట మర్పల్లి మండలం బూచన్ పల్లి ఆలయ ఈఓ శాంత్ కుమర్ పోలేపల్లి ఎల్లమ్మ దేవస్థానం మేనేజర్ రాజెందర్ రెడ్డి గార్ల అధ్వర్యంలో ఈ వేలం పాట నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో టేంకాయలు అమ్ముకోవడానికి వేలం పాట నిర్వహించాగా మహబూబ్ నగర్ చెందిన శ్యాంసుందర్ రెడ్డి రూ 5,57,600/-లకు దక్కించుకున్నారు గాత సంవత్సరం కంటే రూ 6600/-లు అధికం ఒక సంవత్సరం టేంకాయలు అమ్ముకోవడానికి వేలం పాట నిర్వహించగా మహబూబ్ నగర్ చెందిన శ్యాంసుందర్ రెడ్డి రూ 12,51,000/-లకు దక్కించుకున్నారు గాత సంవత్సరం కంటే రూ 84,000/-లు అధికంలడ్డూ ప్రసాదం మరియు పులిహోర అమ్ముకోనుటాకు వేల పాట నిర్వహించగా పోలేపల్లి గ్రామానికి చెందిన గిడ్డెని నరహరి రూ 4,26,000/-లకు దక్కించుకున్నారు గాత సంవత్సరం కంటే రూ 1000/-లు అధికం ఈ వేలం పాటలో దేవస్థానం మాజి చెన్మేన్లు,మాజి మేంబర్లు, గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లు మాజి ఎంపిటిసి మరియు గ్రామ పెద్దలు, గ్రామ యువత, దేవస్థానం పూజారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

● అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి




**ఖమ్మం, జనవరి 19: ( సమయం న్యూస్ ) :** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. జనవరి 26 నాడు కలెక్టర్ సందేశం తయారి నిమిత్తం ప్రతి శాఖ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి వివరాలు క్లుప్తంగా అందించాలని అన్నారు. ఏన్కూరు మండలానికి చెందిన మంగిలాల్ ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ నియమాలకు వ్యతిరేకంగా నడుస్తుందని దానిపై చర్యలు తీసుకోవాలని దరఖాస్తు సమర్పించగా జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ప్రజావాణి కార్యక్రమంలో డిఆరచవతీతీచ ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు.

● కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే-టీ. రామ్మోహన్ రెడ్డి



**పరిగి మండలం,జనవరి,19(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా పరిగి మండలం యాబాజిగూడ సర్పంచ్ కంకరి యాదమ్మ నరసింహులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారితో పాటు ఉప సర్పంచ్,వార్డు మెంబర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పరిగి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సమగ్రంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం. గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి" అని ఎమ్మెల్యే కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని, గ్రామాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటామని సర్పంచ్ తెలిపారు.

## క్రికెట్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు

● అందజేసిన కుల్కచర్ల ఎస్సై రమేష్ కుమార్





**కుల్కచర్ల మండలం, జనవరి,19(సమయం న్యూస్) :** పాంబాండ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో బండెనికిచర్ల గ్రామంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన మరియు రణరప్ గా నిలిచిన పెద్ద తండా మహమదాబాద్, బండివెనికిచెర్ల గ్రామ టీమ్ లకి, ముగింపు కార్యక్రమానికి వెళ్లి బహుమతులు అందజేసిన కుల్కచర్ల ఎస్సై రమేష్ కుమార్. సర్పంచు శ్రీనివాస్, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, పాంబాండ ఆలయ కమిటీ చైర్మన్ మహిపాల్ రెడ్డి, చేపలగూడెం స్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు

# సత్ఫలితాలిస్తోన్న 'సీ-మిత్ర'

- పది రోజుల్లోనే 1000 మంది బాధితులకు ఫోన్ కాల్స్
- 200 ఫిర్యాదు డ్రాఫ్టులను సిద్ధం చేసిన వర్చువల్ పోలీసులు
- ఇప్పటివరకు 100 ఎఫ్ఐఆర్‌ల నమోదు
- సీ-మిత్ర పనితీరుపై బాధితుల హర్షం






**హైదరాబాద్ జనవరి19( సమయం న్యూస్) :** సైబర్ నేర బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేందుకు హైదరాబాద్ పోలీసులు చేపట్టిన వినూత్న కార్యక్రమం 'సీ-మిత్ర' సత్ఫలితాలను ఇస్తోంది. దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో చేపట్టిన ఈ విధానం.. అమల్లోకి వచ్చిన కేవలం పది రోజుల్లోనే వందల మందికి భరోసానిచ్చింది. ఈ స్వల్ప వ్యవధిలో సీ-మిత్ర బృందం 1000 మంది బాధితులకు స్వయంగా ఫోన్ చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకుంది. రోజుకు సగటున 100 ఫోన్ కాల్స్ చేస్తున్నారు. బాధితుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో 200 మందికి పక్కాగా ఫిర్యాదు డ్రాఫ్టులను సిద్ధం చేసి పంపింది. వారి నుంచి సంతకం చేసిన ప్రతులు అందగానే.. ఎక్కడా జాప్యం లేకుండా 100 కిపైగా ఎఫ్ఐఆర్ లను నమోదు చేశారు. గంటల తరబడి స్టేషన్లలో పనిలేకుండా, నిమిషాల్లోనే వర్చువల్ పోలీసులు స్పందిస్తుండటం, ఎఫ్ఐఆర్ కాపీలు నేరుగా మొబైల్‌కే వస్తుండటంతో బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ఇంటి నుంచే ఫిర్యాదు.. ఫోన్ కు ఎఫ్ఐఆర్ కాపీ**

సైబర్ నేర బాధితులు 1930 నంబరుకు లేదా జాతీయ పోర్టల్‌లో ఫిర్యాదు చేస్తే సరిపోతుంది. ఆ వెంటనే 'సీ-మిత్ర' బృందం రంగంలోకి దిగుతుంది. బాధితులకు ఫోన్ చేసి వివరాలు ఆరా తీసి, ఏఐ సాంకేతికతతో లీగల్ అంశాలతో కూడిన పక్కా ఫిర్యాదు డ్రాఫ్ట్‌ను సిద్ధం చేసి వాట్సాప్ లేదా మెయిల్‌కు పంపిస్తారు. బాధితులు ఆ ఫిర్యాదును ప్రింట్ తీసుకొని, సంతకం చేసి బషీర్‌బాగ్ సైబర్ క్రైమ్ స్టేషన్‌కు కొరియర్ లేదా పోస్ట్ ద్వారా పంపాలి. ఆ కాపీ అందగానే పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి, ఆ వివరాలను బాధితుల మొబైల్‌కే మెసేజ్ రూపంలో పంపిస్తున్నారు. సీ-మిత్ర సేవలను వేగంగా బాధితులకు అందించేందుకు 24 మందితో కూడిన ప్రత్యేక బృందాన్ని సైబర్ క్రైం విభాగం ఏర్పాటు చేసింది. రెండు షిఫ్ట్ ల్లో ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ 'వర్చువల్ హెల్ప్‌డెస్క్' బాధితులకు అందుబాటులో ఉంటుంది. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని సైబర్ నేర బాధితులకు ఇబ్బందులు కలగకుండా సత్వర న్యాయం అందించాలనే ఉద్దేశంతో వినూత్న కార్యక్రమం సీ-మిత్రను జనవరి 9వ తేదిన నగర పోలీస్ కమిషనర్ శ్రీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ గారు ప్రారంభించారు.

**పోలీసులా కాదు.. ఒక సోదరిలా!: దీక్షిత, మహిళా కానిస్టేబుల్**

సాధారణంగా మోసపోయామన్న బాధలో ఉన్నవారు పోలీస్ స్టేషన్‌కు రావాలంటేనే భయపడతారు. కానీ, వేమే స్వయంగా ఫోన్ చేసి.. 'భయపడకండి, మీకు న్యాయం చేయడానికి మేమున్నాం' అని చెప్పగానే వారి గొంతులో కనిపించే ధైర్యం వెలకట్టలేనిది. ఒకప్పుడు స్టేషన్ కు రావాలంటే ఆలోచించే సామాన్యుడికి, పోలీసులకు మధ్య 'సీ-మిత్ర' ఒక బలమైన వారధిలా నిలిచింది. నేను ప్రతి రోజు 20 మంది బాధితులకు ఫోన్ చేస్తా. ఒక సోదరిలా వారి సమస్యను విని, ఇంటి నుంచే ఫిర్యాదు తీసుకుంటున్నప్పుడు బాధితులు చూపిస్తున్న కృతజ్ఞత మా బాధ్యతను మరింత పెంచుతోంది.

**భవిష్యత్తులో 'సీ-మిత్ర' బంద్ అవ్వాలన్నదే మా లక్ష్యం: పృథ్వీక, మహిళా కానిస్టేబుల్**

టెక్నాలజీని, మానవతా దృక్పథాన్ని జోడించి హైదరాబాద్ పోలీస్ సృష్టిస్తున్న ఈ 'డిజిటల్ విప్లవం'లో.. ప్రజలకు ఇంత వేగంగా సేవలందిస్తున్నందుకు నాకు చాలా గర్వంగా ఉంది. గతంలో సైబర్ మోసం జరిగితే.. ఫిర్యాదు ఎలా రాయాలి? ఏ సెక్షన్లు వర్తిస్తాయి? అని తెలియక బాధితులు సతమతమయ్యేవారు. కానీ 'సీ-మిత్ర'తో ఆ ఇబ్బందులు ఇప్పుడు లేవు. బాధితుల నుంచి మంచి స్పందన వస్తోంది. ఫోన్ చేసి వివరాలు అడగానే సానుకూలంగా స్పందించి.. అన్ని వివరాలు తెలియజేస్తున్నారు. భవిష్యత్ లో హైదరాబాద్ లో ఒక్క సైబర్ బాధితుడు కూడా లేకుండా చేసి.. సీ-మిత్ర బంద్ అయ్యే విధంగా మేమంతా పనిచేస్తున్నాం.

## ప్రజల అంచనాలకు అనుగుణంగా గ్రామ పరిపాలన అందించాలి

● సర్పంచుల ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.







**నారాయణపేట, జనవరి,19(సమయం న్యూస్) :** కొత్తగా ఎన్నికైన సర్పంచులకు ఏర్పాటు చేసిన ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని సర్పంచులు సద్వినియోగం చేసుకుని ప్రజల అంచనాలకు అనుగుణంగా తమ తమ గ్రామాలలో మంచి పరిపాలన అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ఆదేశానుసారం గ్రామీణాభివృద్ధి సంస్థ సహకారంతో జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో సోమవారం నూతనంగా ఎన్నికైన సర్పంచుల మొదటి బ్యాచ్ శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..గతేడాది డిసెంబర్ 17 వరకు జిల్లాలో మూడు విడతలలో సర్పంచుల ఎన్నికలను పూర్తి చేశామని తెలిపారు. అదే నెల 24 న స్వయాన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలోని కోస్గి పట్టణంలో కొత్తగా ఎన్నికైన నారాయణ పేటజిల్లా ( కొడంగల్ నియోజకవర్గంలోని) సర్పంచులను సన్మానించారు. దీనిని బట్టి సీఎం సర్పంచులకు ఎంత ప్రాధాన్యత ఇచ్చారో.. ఎంత ప్రాముఖ్యత ఉందో మనం తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో సోమవారం నుంచి ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగానే మన జిల్లా కేంద్రంలోనూ ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించుకున్నాం అని ఆమె చెప్పారు. 5 రోజుల పాటు నిర్వహించే ఈ శిక్షణా కార్యక్రమంలో సీనియర్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు అందుబాటులో ఉంటారని, 2018 పంచాయతీ రాజ్ చట్టంపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తారని, అలాగే సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల విధులు, బాధ్యతలు, అధికారాలు గురించి వివరిస్తారన్నారు. ముమ్ముందు మరిన్ని శిక్షణా కార్యక్రమాలను కూడా నిర్వహించుకుందాం అని ఆమె తెలిపారు. మీకు ఏ ఏ అధికారాలు ఉన్నాయో తెలిస్తే గ్రామ పరిపాలన కు దోహద పడతాయని చెప్పారు. అలాగే ఒక సర్పంచు ఎమ్మెల్యే, ఎంపీ లతో ఎలా సమన్వయం చేసుకోవాలో తెలుస్తుంది అన్నారు. ఒక విద్యార్థిలా శిక్షణ తరగతులలో చెప్పిన అంశాలను శ్రద్ధగా వినాలని, విన్న విషయాలను ఆచరించాలని ఆమె సూచించారు. ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శుల విధులు, అనుమతులు, ఉపాధి హామీ పథకం కింద గ్రామాలలో ఏమేమి పనులు చేయాలో శిక్షణ ద్వారా తెలుస్తుందన్నారు. కాగా శిక్షణలో రోజూ సాయంత్రం పోలీసు, వ్యవసాయ, ఉద్యాన, విద్యా, హౌసింగ్ కార్పొరేషన్ శాఖలకు చెందిన సీనియర్ అధికారులచే ఆయా శాఖల గురించి ప్రత్యేక క్లాస్ పెట్టించాలని డీపీఓ సుధాకర్ రెడ్డి ని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. వాటితో పాటు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, పేదలకు అందే న్యాయ సలహాల గురించి వివరించాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. మన జిల్లా అన్ని జిల్లాల కంటే వెనక బడిన జిల్లా, యంగెస్ట్, లేటెస్ట్ జిల్లా ఇది అని, ఈ శిక్షణ కార్యక్రమాన్ని వంద శాతం ఉపయోగించుకుని జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని, గ్రామాల్లో ప్రజలు మెచ్చేలా పాలన సాగించాలని కలెక్టర్ ఆకాక్షించారు. అవసరమైతే ఇంకా నిష్ణాతులను పిలిపించి శిక్షణ ఇప్పిద్దాం అన్నారు. ఐదు రోజుల పాటు జరిగే శిక్షణ కు అందరూ సకాలంలో హాజరు కావాలని, ఉదయం, మధ్యాహ్నం రెండుసార్లు హాజరు తీసుకుని, ఫోటోలతో కూడిన హాజరు ను స్థానిక అధికారులు ఉన్నతాధికారులకు పంపించాల్సి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. క్రమశిక్షణతో శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని, తాము ఓటు వేసి గెలిపించిన సర్పంచి మంచి పాలకుడు అని ప్రజలు మెచ్చుకునేలా పరిపాలన చేయాలని కలెక్టర్ సూచించారు. కాగా సోమవారం ప్రారంభమైన మొదటి బ్యాచ్ శిక్షణా కార్యక్రమంలో దామరగిద్ద, ధన్వాడ, కోస్గి, గుండుమల్, మద్దూరు మండలాలకు చెందిన అన్ని గ్రామాల సర్పంచులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీడీవో మొగులప్ప,ఆయా మండలాల ఎంపీడీవోలు, ఎంపివోలు, పంచాయతీ కార్యదర్శులు,డీపీవో కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీ భవన్ లో జిల్లా కార్యనిర్వాహక సమావేశం




● పాల్గొన్న శ్రీజ్యోతి భీమ్ భరత్

**చేవెళ్ల, జనవరి 19 ( సమయం న్యూస్) :** ఈ రోజు గాంధీ భవన్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లాల కార్యనిర్వాహక సమావేశంలో రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ హాజరయ్యారు ... ఈ సందర్భం గా రంగా రెడ్డి జిల్లా లోని అన్ని మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని శ్రీజ్యోతి భీమ్ భరత్ పిలుపునిచ్చారు. గాంధీ భవన్ లో జరిగిన సమావేశం లో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలన్నారు , అందరూ కలిసికట్టుగా పనిచేస్తే కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు. కార్యకర్తలు కష్టపడి పనిచేస్తే ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అన్ని జిల్లా ల అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు...

## వీబీ జీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలంటూ పల్లెబాట

మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జుకన్నగారి శ్రీకాంత్ రెడ్డి



**చేవెళ్ల, జనవరి 19 (సమయం న్యూస్):** వీబీ జీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలంటూ డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సిం హారెడ్డి ఆధ్వర్యంలో నేటి నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వర కు పల్లెబాట కార్యక్రమం చేప ట్టలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జుకన్నగారి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చేవెళ్ల మండలంలో ఆలూరు ప్రారంభించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని పునరుద్ధరించాలని ఆలూరు గ్రామం నుంచి డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి పల్లె బాట పట్టనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి, మాజీ మేయర్ బొంతు రాంమోహన్, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పామేన భీం భరత్ హాజరుకానున్నారని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.

# మద్యం సేవించి వాహనం నడపడం ఒక వ్యక్తినే కాదు,
# ఒక కుటుంబం మొత్తపు జీవితాన్ని నాశనం చేస్తుంది

- డీఎస్పీ నల్లపు లింగయ్య
- బ్లాక్ స్పాట్ల సందర్శన
- రోడ్ సేఫ్టీ, డ్రంక్ అండ్ డ్రైవింగ్‌పై అవగాహన కార్యక్రమాలు





**నారాయణపేట, జనవరి,19 (సమయం న్యూస్) :** రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే ప్రధాన లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అరైవ్ -- అలైవ్'కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజున బ్లాక్ స్పాట్ల సందర్శన, రోడ్డు భద్రత మరియు డ్రంక్ అండ్ డ్రైవింగ్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్ నుండి కొండారెడ్డిపల్లి చెరువు వెళ్లే ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నందున అక్కడ ఉన్న బ్లాక్ స్పాట్‌ను గుర్తించి అక్కడ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రత, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే నష్టాలు, అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ.... రోడ్డు ప్రమాదాల వల్ల ఒక వ్యక్తితో పాటు ఒక కుటుంబం మొత్తం జీవితం ఎలా ప్రభావితమవుతుందో ప్రజలకు, వాహనదారులకు వివరించారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ఎదురయ్యే ప్రమాదాలు, చట్టపరమైన పరిణామాలపై కూడా సవివరంగా తెలియజేశారు. మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానాలు, జైలు శిక్ష లేదా సామాజిక సేవ (సోషల్ సర్వీస్) విధించే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా వినియోగించడం ఎంత ముఖ్యమో వివరించారు. మద్యం మత్తులో నిర్లక్ష్యంగా వాహనం నడిపితే ప్రాణాంతక ప్రమాదాలు సంభవిస్తాయని హెచ్చరించారు. మద్యం సేవించి రాంగ్ రూట్‌లో వాహనం నడపడం వల్ల జరిగే ప్రమాదాలు మరియు వాటిపై తీసుకునే చట్టపరమైన చర్యల గురించి తెలియజేశారు. మత్తులో అతివేగంగా వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ ప్రాణాలకు ముప్పు అని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనం నడిపితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం, అవసరమైతే జైలు శిక్ష కూడా విధించబడుతుందని తెలిపారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదం జరిగితే, అది హత్యకు సమానమైన నేరం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగి అయితే, శిక్ష పడిన పక్షంలో సస్పెన్షన్ చర్యలు తప్పవని తెలిపారు. సురక్షితంగా రోడ్డు దాటడం, లేన్ డిసిప్లిన్ పాటించడం ఎంత ముఖ్యమో కూడా వాహనదారులకు వివరించారు. మద్యం సేవించి, అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన లేదా శాశ్వత వికలాంగులుగా మారిన వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు, మానసిక వేదన మరియు కుటుంబంపై పడిన తీవ్ర ప్రభావం గురించి వారి ద్వారా ప్రజలకు, వాహనదారులకు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలందరూ మద్యం సేవించి వాహనం నడపకుండా, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ తమ కుటుంబాలను, సమాజాన్ని సురక్షితంగా ఉంచాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ శివశంకర్, ఎసచవతీతీచ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఎస్సై కృష్ణ చైతన్య, AMVI సాయి తేజ రెడ్డి,గాయత్రి, వాహనదారులు, డ్రైవర్లు, ప్రజలు తది తరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ పెట్టుకోవడం మీ హక్కు కాదు, బాధ్యత

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**



**చేవెళ్ల, జనవరి:19 (సమయం న్యూస్) :** చేవెళ్ల పట్టణంలో ఫ్యూచర్ సిటీ చేవెళ్ల పోలీసుల ఆధ్వర్యంలో ౼ాతీతీఅజవ ౼ాశ్రీఅజవ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల శాసనసభ్యులు "కాలే యాదయ్య" మరియు "డీసీపీ యోగేష్ గౌతమ్" పాల్గొన్నారు. తెలంగాణ పంచాయతీ చాంబర్ జిల్లా అధ్యక్షులు రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా సొంతంగా 50 హెల్మెట్లను కొనుగోలు చేసి ఎమ్మెల్యే మరియు డీసీపీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. వారు హెల్మెట్ ధరించి వాహనాలను నడిపి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారూ మాట్లాడుతూ.....ప్రియమైన ప్రజలారా, యువత సోదర సోదరీమణుల ౼ారా, నమస్కారం.. ఈ రోజు నేను మీ ముందుకు రావడానికి ఒకే ఒక ముఖ్యమైన కారణం ఉంది --- మీ ప్రాణాల భద్రత. రోడ్డు ప్రమాదాలు హెచ్చరిక ఇవ్వవు. ఒక్క క్షణం నిర్లక్ష్యరౌ జీవితాంతం బాధను మిగులుస్తుంది. ప్రత్యేకంగా రెండు చక్రాల వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణించడం మనం తరచూ చూస్తున్నాం.

ఇది కేవలం చట్ట ఉల్లంఘన కాదు --- ప్రాణాలతో చేసే ప్రమాదకర ఆట.

హెల్మెట్ పెట్టుకోవడం ఫైన్ భయంతో కాదు,
మీ కుటుంబం కోసం, మీ భవిష్యత్తు కోసం.

- మీరు ఇంటి నుంచి బయటకు వెళ్తే తల్లిదండ్రులు, భార్యభర్తలు, పిల్లలు

"సురక్షితంగా తిరిగి రావాలని కోరుకుంటారు. ఆ నమ్మకానికి హెల్మెట్ గౌరవం.

యువతకు నా ప్రత్యేక విజ్ఞప్తి.

- స్టైల్ కోసం, తొందర కోసం హెల్మెట్ వదలకండి.

నిజమైన స్టైల్ అంటే బాధ్యత.
కానీ నిజమైన భద్రత మీ చేతుల్లోనే ఉంది.

- హెల్మెట్ పెట్టుకోండి
- ట్రాఫిక్ నిబంధనలు పాటించండి.
- ఇతరులకు కూడా అవగాహన కల్పించండి.

మీ ప్రాణం విలువైనది. మీ జీవితం మీ కుటుంబానికి అవసరం. అందరం కలిసి సురక్షిత చేవెళ్ల -- సురక్షిత తెలంగాణ వైపు అడుగులేద్దాం, ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు...

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు


- అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను



**నారాయణపేట, జనవరి,19(సమయం న్యూస్) :** గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీను అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. 26 న ఉదయం 9 గంటలకు పరేడ్ మైదానంలో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ జాతీయ జెండా ఆవిష్కరిస్తారని, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. దేశభక్తిని చాటేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారికి సూచించారు. గార్డ్ ఆఫ్ హానర్ పోలీసు శాఖ అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉండాలని ఫైర్ డిపార్ట్మెంట్ వారికి, అంబులెన్స్, ప్రథమ చికిత్స కిట్ అందుబాటులో ఉంచాలని డీఎంహెచచవతీతీచను ఆదేశించారు. సౌండ్ సిస్టమ్ తహసీల్దార్ నారాయణపేట, డి.యం.సివిల్ సప్లై స్నాక్స్ స్వీట్స్ తదితర ఏర్పాట్లు చూడాలని సూచించారు. ఈ సమావేశంలో డి.ఎస్.పి.లింగయ్య, ఆర్ ఆర్.డి.ఓ.రామచందర్ వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీ లేని రుణాలకు సంబంధించిన చెక్కులు మరియు ఇందిరమ్మ చీరల పంపిణీ..

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి



**కొడంగల్ మున్సిపల్(మం)జనవరి,19(సమయం న్యూస్) :** కొడంగల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ఆవరణలో జరుపబడినమెప్మా స్వయం సహాయక సంఘ మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాలకు సంబంధించిన చెక్కు మరియు ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో 2023-24 మరియు 2024-25 సం. లో బ్యాంకు లింకేజి ద్వారా రుణాలు తీసుకున్న 119 స్వయం సంఘాలకు గాను మొత్తం రూ.5061136 లక్షల రూపాయలు చెక్కు ను అందజేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా,కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి మరియు మునిసిపల్ కమీషనర్ బలరాం నాయక్, మాజీ వైస్ చైర్ పర్సన్ ఉషారాణి, మాజీ కౌన్సిలర్లు శంకర్ నాయక్, బి. ఎం రమేష్, యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు కృష్ణం రాజు,కొడంగల్ నియోజకవర్గం టీపీసీసీ మెంబెర్ యూసుఫ్,పట్టణ అధ్యక్షులు నయీమ్, ప్రజా ప్రతినిధులు, మెప్మా సిబ్బంది, మెప్మా రిసోర్స్ పర్సన్లు మరియు మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## కోస్గి శివాజీ చౌక్ బ్లాక్ స్పాట్ వద్ద రోడ్డు భద్రత నియమాల పై అవగాహన

- సీఐ సైదులు.
- అతివేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం,
- ట్రాఫిక్ నియమాలు పాటించక పోవడమే ప్రమాదాలకు కారణం-సీఐ



**కోస్గి మున్సిపల్(మం)జనవరి,19(సమయం న్యూస్) :** ఆరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా నారాయణపేట జిల్లా కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలోని శివాజీ చౌక్ వద్ద తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో, ఆ ప్రాంతాన్ని బ్లాక్ స్పాట్గా గుర్తించి రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కోస్గి సీఐ సైదులు, ఎస్సై బాలరాజు హాజరై శివాజీ చౌక్ వద్ద ఆటో డ్రైవర్లు, వాహనదారులు మరియు స్థానిక ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కోస్గి సీఐ సైదులు మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అతివేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడమేనని తెలిపారు. ముఖ్యంగా బ్లాక్ స్పాట్ ప్రాంతాలలో వాహనదారులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, వేగ నియంత్రణ పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగించాలని, ఆటో డ్రైవర్లు ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణ నష్టం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే ట్రాఫిక్ నియమాలు పాటించాలని, రాంగ్ రూట్‌లో వెళ్లకుండా ఉండడం, రాత్రి వేళల్లో లైట్లు సరిగా పనిచేసేలా చూసుకోవడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్సై బాలరాజు మాట్లాడుతూ... పోలీస్ శాఖ లక్ష్యం శిక్ష విధించడం కాదని, ప్రజల ప్రాణాలను కాపాడటమేనని తెలిపారు. అందుకే ఆరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరిలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, వాహనదారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామపాలనలో సర్పంచ్ లు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం, జనవరి 19: ( సమయం న్యూస్ ) :** గ్రామాభివృద్ధిలో సర్పంచ్ పదవిని ఒక హోదాగా కాకుండా బాధ్యతగా తీసుకుని, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టు కోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. టిటిడిసీ సమావేశ మందిరం లో జిల్లాలో నూతనంగా గెలుపొందిన గ్రామ పంచాయతీ సర్పంచులకు సోమవారం నుండి ఐదురోజుల పాటు నిర్వహించే శిక్షణ తరగతులలో అదనపు కలెక్టర్ పి. శ్రీజతో కలిసి, గ్రామ పాలనలో సర్పంచ్ ల పాత్ర, బాధ్యతలు, ప్రజలకు అందించవలసిన సేవలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. గ్రామ పాలనలో పంచాయతీ సెక్రెటరీతో సమన్వయం చేసుకుంటూ సమర్థవంతమైన పరిపాలన అందించాలని సూచించారు. గ్రామాలలో పారిశుధ్యంపై దృష్టి సారించాలని, ప్రతి రోజు ఉదయం ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరణ జరగాలని, గ్రామ ప్రజలు బయటకు వచ్చే సమయానికి ఊరంతా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీధి దీపాల నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని, ప్రతి కాలనీతో పాటు ప్రధాన కేంద్రాల్లో సరిపడా వీధి లైట్లు ఏర్పాటు చేసి నిర్వహణ చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో పచ్చదనం పెంపొందించేందుకు నర్సరీలు అభివృద్ధి చేయాలని, ఉన్న చెట్లకు నీరు పోయడం, కొత్త మొక్కలు నాటి సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీకి మరింత ఆదాయం పెరిగేలా సరైన సమయంలో పన్నుల వసూలు చేపట్టాలని, తద్వారా పంచాయతీ నిధులు సమకూర్చుకోవాలని సూచించారు. గ్రామాలలో ఉన్న మిషన్ భగీరథ ట్యాంకులను కాలానుగుణంగా శుభ్రపరిచి స్వచ్ఛమైన తాగునీరు ప్రజలకు అందించాలని, పంచాయతీ సిబ్బందికి ప్రతి నెలా వేతనాలు సమయానికి చెల్లించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ప్రజల సమస్యలకు తక్షణ స్పందన, గ్రామాలలో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గ్రామ పంచాయతీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించి ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సర్పంచులకు సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో దీక్షా రైనా, శిక్షణా తరగతుల పర్యవేక్షకురాలు విద్యాలత, సంబంధిత శాఖల అధికారులు, ఖమ్మం జిల్లాలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## యువత శ్రేయస్సు కోసం తాత్కాలిక క్రీడ మైదానం ఏర్పాటు

- దేవనుర్ గ్రామ సర్పంచ్ రేణుకాదేవి కిషన్ రావు



**యలాల్ మండలం,జనవరి 19(సమయం న్యూస్) :** యువత శ్రేయస్సు కోసం తాత్కాలిక క్రిడా మైదానం ఏర్పాటు చేయడం జరిగిందని దేవనుర్ గ్రామ సర్పంచ్ రేణుకాదేవి కిషన్ రావు పేర్కొన్నారు. సోమవారం యాలాల మండలం దేవనూరు గ్రామంలో యువతను దృష్టిలో పెట్టుకొని క్రీడా మైదానాన్ని ట్రాక్టర్ సహాయంతో చదును చేశారు. ఈ సందర్భంగా దేవనుర్ గ్రామ సర్పంచ్ రేణుకాదేవి కిషన్ రావు మాట్లాడుతూ...గత సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం యువతకు మరియు పాఠశాల విద్యార్థులకు క్రీడ మైదానాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామ యువకులు ముందుకు వచ్చి క్రీడ మైదానాన్ని స్వధినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ంతో గ్రామ యువకులు వర్షం వ్యక్తం చేశారు.

## టీయుటీఎఫ్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**యాలాల మండలం, జనవరి,19(సమయం న్యూస్) :** తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయుటీఎఫ్) యాలాల మండల శాఖ తరపున నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేష్ ప్రసాద్, దీపక్ రాథోడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో టీయుటీఎఫ్ ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శివప్ప, మండల ఉపాధ్యక్షుడు సంజీవ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## జిల్లాలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందించి రానున్న వేసవిలో దాహార్తి తీర్చేలా చర్యలు తీసుకోవాలి..

● జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట, జనవరి,19(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లాలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందించి రానున్న వేసవిలో దాహార్తి తీర్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ తన చాంబర్ లో జిల్లా త్రాగునీరు పరిశుభ్రత మిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో తాగునీరు సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వాటర్ ట్యాంకులలో పరిశుభ్రంగా ఉంచేలా ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తూ నాణ్యమైన నీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని మండలాల ఎంపీఓలు తాగునీటి సరఫరా, వాటర్ ట్యాంకుల పరిశుభ్రత అంశాలపై సమావేశాలు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. డిఆర్డిఓ మొగు లప్ప,మిషన్ భగీరథ డి.ఈ.రంగారావు, డిపివో సుధాకర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


## మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే టీ. రామ్మోహన్ రెడ్డి



**పరిగి మున్సిపల్(మం)జనవరి,19(సమయం న్యూస్) :** పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో భాగంగా స్వయం సహాయక మహిళా సంఘాలకు రూ.23 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కులను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అధికారులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు అన్నీ మహిళల పేరుమీదనే ఇస్తున్నామని తెలిపారు. ప్రతి లబ్ధిదారునికి నెలకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తున్నామని, పేదల కడుపునిండా భోజనం పెట్టాలనే ఉద్దేశంతోనే ఈ పథకాన్ని ప్రారంభించామని అన్నారు.ఆడబిడ్డలు ఆశీర్వదిస్తేనే ఇల్లు అయినా,ప్రభుత్వం అయినా చల్లగా ఉంటుంది అని అందుకే ప్రతి పథకంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ, ముఖ్యంగా మహిళల సాధికారతకు పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.అనంతరం పరిగి మునిసిపాలిటీ పరిధిలోని 2వ వార్డు మల్లెమోని గూడలో ప్రజలకు తాగునీటి వసతి కల్పించేందుకు నూతన బోరు వేయించారు.అలాగే ఖాన్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన బోరు మోటర్‌ను ప్రారంభించి ప్రజలకు నీటి సరఫరా అందుబాటులోకి తీసుకొచ్చారు.

## వడ్డీ లేని రుణాల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

● రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క.



**నారాయణపేట, జనవరి,19(సమయం న్యూస్) :** మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక పథకాల ద్వారా చేయూత అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో వడ్డీ లేని రుణాల పథకంలో భాగంగా పట్టణ మహిళా సంఘాల సభ్యులకు రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క అన్నారు.సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సి ఈ ఓ దివ్య దేవరాజన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, మెప్మా అధికారులు, బ్యాంకు అధికారులతో వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, అర్హులైన స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మహిళ సంఘాలలో సభ్యులుగా లేని వారిని రేషన్ కార్డు ఆధారంగా గుర్తించాలని, పంపిణీ కార్యక్రమంలో రద్దీ లేకుండా చూడాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలోని నారాయణ పేట, కోస్గి , మద్దూరు, మక్తల్ మున్సిపాలిటీలకు చెందిన పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియను ప్రారంభించడం జరిగిందని, రెండు రోజులలో ఆ ప్రక్రియ ను పూర్తి చేసేలా మున్సిపాలిటీ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ మంత్రికి వివరించారు.

# 1380 కోట్లతో 81 సోలార్ గ్రామాల ఏర్పాటుకు చర్యలు

● డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**ఖమ్మం , జనవరి 19:( సమయం న్యూస్ ) :** పైలెట్ ప్రాజెక్టు క్రింద రాష్ట్ర ప్రభుత్వం 1380 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా 81 సోలార్ గ్రామాల ఏర్పాటు దిశగా చర్యలు తీసుకున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సోమవారం బోనకల్ మండలంలోని రావి నూతల మోడల్ సోలార్ గ్రామాన్ని ఎన్.పి.డి.సి.ఎల్. సీఎండి వరుణ్ రెడ్డి, రెడ్కో సీఎండి ఏ. శరత్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి ప్రారంభించి గ్రామస్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి ఇంటిపై ప్రభుత్వం పూర్తి ఖర్చు భరిస్తూ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసి ఉత్పన్నమైన విద్యుత్తును సొంత అవసరాలకు వినియోగించుకుంటూ, మిగిలింది గ్రిడ్ కు విక్రయించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టు క్రింద 1380 కోట్ల ఖర్చుతో 81 సోలార్ గ్రామాలను తీసుకోవడం జరిగిందని, ఖమ్మం జిల్లాలో 27 గ్రామాలు ఉండగా, అందులో బోనకల్ మండలంలో ఉన్న అన్ని 22 గ్రామాలను 306 కోట్లతో పైలెట్ ప్రాజెక్ట్ క్రింద ఎంపిక చేశామని అన్నారు. 24 కోట్ల రూపాయలతో రావినూతల గ్రామంలో సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి సోలార్ రూఫ్ టాప్ సంవత్సరానికి 14 వేల యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి చేస్తుందని, అవసరమైన విద్యుత్ మనం వినియోగించు కొని, మిగిలినది గ్రిడ్ కు అమ్ముకుంటే ప్రభుత్వం యూనిట్ కు 2 రూపాయల 57 పైసల చొప్పున చెల్లించడం జరుగుతుందని అన్నారు.గతంలో ప్రజలు విద్యుత్ బిల్లులు చెల్లించేవారని, నేడు అదే విద్యుత్ శాఖ ప్రజలకు నగదు చెల్లించేలా పథకాన్ని రూపొందించామని అన్నారు. ఈ పథకాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని, అవసరం మేంకు మాత్రమే కరెంట్ వాడుకుంటూ మిగిలిన విద్యుత్తు అమ్మడం ద్వారా ఆదాయం పొందాలని డిప్యూటీ సీఎం సూచించారు.బోనకల్ మండలంలో ప్రతి రైతుకు వ్యవ సాయ పంప్ సెట్ లు కూడా సోలార్ ద్వారా నడిచేలా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పంట ఉత్పత్తితో పాటు విద్యుత్ ఉత్పత్తి ద్వారా కూడా రైతులు ఆదాయం పొందేలా చర్యలు చేపట్టామని అన్నారు. సోలార్ పంప్ సెట్ ను షెడ్ లా కూడా ఉపయోగ పడుతుందని అన్నారు. పంట పొలాల్లో మిగిలిపోయిన గడ్డిని కాల్చి వేయడం వల్ల పర్యావరణం కలుషితం అవుతుందని, రైతులు ఎవరు దయచేసి పొలాలకు నిప్పు పెట్టవద్దని డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. పర్యావరణ కాలుష్యం వల్ల మన జీవనానికి ప్రమాదం ఏర్పడుతుందని, రైతులు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఎం తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్త కళల కార్పోరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, విద్యుత్ శాఖ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ గణతంత్ర వేడుకల్లో తెలంగాణ ఒగ్గుడోలు గర్జన

● రిపబ్లిక్ డే పరేడ్--2026కు ఎంపికైన 16మంది వికారాబాద్ జిల్లా కళాకారులు



**యాలాల్ మండలం,జనవరి,19(సమయం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రానికి మరోసారి జాతీయ స్థాయిలో గర్వకారణంగా నిలిచే ఘట్టం ఇది.భారత ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఢిల్లీ కర్తవ్యపథ్ వేదికగా నిర్వహించే 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు--2026లో తెలంగాణ రాష్ట్రం నుంచి ఒగ్గుడోలు విన్యాసం కళా ప్రదర్శనకు అధికారికంగా ఎంపిక లభించింది.ఈ సందర్భంగా సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ (ాజ్జజజ) ఆధ్వర్యంలో తెలంగాణ ఒగ్గుడోలు కళను జాతీయ వేదికపై ప్రతిష్టాత్మకంగా ప్రదర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో జనగామ జిల్లా లింగాల గణపురం మండలం మాణిక్యపురం గ్రామానికి చెందిన ప్రఖ్యాత ఒగ్గు కళాకారుడు,ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ జాతీయ పురస్కార గ్రహీత డాక్టర్ ఒగ్గు రవి ాజ్జజజ ప్రత్యేక ఆహ్వానం పంపింది డా. ఒగ్గు రవి నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన 30 మంది కోడె ఒగ్గు కళాకారులతో కూడిన బృందం జనవరి 8వ తేదీన ఢిల్లీ చేరుకుంది.ఈ బృందంలో వికారాబాద్ జిల్లా యాలాల మండలం నుండి 6మంది కళాకారులు పగిడిపల్లి గ్రామనికి సాలేటి నరేష్,సాలేటి నరేందర్,జుంటిపల్లి నుండి నితిన్.మహేష్,జక్కేపల్లి,నవీన్ కుమార్,ఎన్కేపల్లి నుండి లక్ష్మప్పకు అవకాశం దక్కడం తెలంగాణ కళాజాతికి, ముఖ్యంగా వికారాబాద్ జిల్లా ఒగ్గు కళాకారుల సమాజానికి అపూర్వ గౌరవంగా నిలిచింది.ఈ నెల జనవరి 8వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఢిల్లీ కర్తవ్యపథ్‌లో కఠినమైన రిహార్సల్స్ నిర్వహించనున్నారు.అనంతరం జనవరి 26న,గౌరవ భారత రాష్ట్రపతి,భారత ప్రధాని సహా దేశ విదేశాల ప్రముఖుల సమక్షంలో,కోట్లాది మంది వీక్షించే గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో ఈ ఒగ్గుడోలు విన్యాసం ప్రదర్శన ఇవ్వనున్నారు మండలం నుండి 6మంది ఎంపికపై జిల్లా ఒగ్గుబీర్ల కళాకారుల సంఘం సభ్యులు,సీనియర్ కళాకారులు,గ్రామ పెద్దలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ,తెలంగాణ గ్రామీణ సంస్కృతికి ఇది చారిత్రక ఘట్టమని కొనియాడారు. తరతరాలుగా వస్తున్న ఒగ్గుడోలు కళను జాతీయ వేదికపై నిలిపిన ఈ అవకాశం భవిష్యత్ తరాలకు ప్రేరణగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని, గ్రామీణ జానపద కళల ప్రాభవాన్ని దేశమంతటికి చాటి చెప్పే ఈ ఒగ్గుడోలు విన్యాసం ప్రదర్శన,రాష్ట్రానికి మ-రోసారి జాతీయ గౌరవాన్ని తీసుకురానుందనే విశ్వాసం వ్యక్తమవుతోంది అన్నారు,


# సంక్షేమ పథకాల అమలు నారాయణపేట నుంచే మొదలు

● జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట, జనవరి,19(సమయం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన ( హైలెట్) సంక్షేమ పథకాల అమలును నారాయణపేట జిల్లా నుంచే శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొనారు.సోమవారం నారాయణ పేట జిల్లా కేంద్రంలోని మున్సిపాల్టీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలోని కోస్గి, మద్దూరు మున్సిపాలిటీల్లోనూ సోమవారం ఇందిరా మహిళా శక్తి సంబరాలను ప్రారంభించడం జరిగింది చెప్పారు. జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ లోనూ ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా మహిళా సంఘాల కు రూ.1.41 కోట్ల వడ్డీ లేని రుణాలు, పట్టణ మహిళలకు 7 వేల ఇందిరా మహిళా శక్తి చీరలు వచ్చాయని, వాటిని ప్రతి వార్డులో మహిళలకు పంపిణీ చేయాలని, రెండు రోజుల్లో అందరికి చీరలను పంపిణీ చేయించాలని కమిషనర్ నర్సయ్య ను కలెక్టర్ ఆదేశించారు. నారాయణ పేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మహిళా పెట్రోల్ బంక్ ను మొదటగా ఇక్కడే సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరిగిందని, ఇదే తరహాలో ప్రతీ జిల్లాలో మహిళా పెట్రోల్ బంక్ పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు అని ఆమె తెలిపారు. నారాయణ పేటకు వెళ్ళి పెట్రోల్ బంక్ నిర్వహణ తీరు ను పరిశీలించాలని ఇతర జిల్లాల అధికారులకు సీఎం సూచించిన విషయాన్ని కలెక్టర్ ప్రస్తావించారు. కోస్గి లో పెట్రోల్ బంక్ కావాలని అక్కడ మహిళలు కోరుతున్నారని చెప్పారు. ఒక్క పెట్రోల్ బంక్ మాత్రమే కాకుండా మహిళలు వ్యాపారం, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, రైస్ మిల్లు లు, ఇతర చిన్న చిన్న బిజినెస్ లు పెట్టుకునేందుకు అవసరమైన రుణాలు ఇవ్వడానికి ,అనుమతులు మంజూరు చేయడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారని ఆమె తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు జారీ చేయడం జరిగిందని, పట్టణంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని అందరికి బిల్లులు క్లియర్ అయ్యాయని ఆమె తెలిపారు. ఇంకా ఇండ్లు లేని అర్హులైన వారికి కూడా మంజూరు చేస్తామని నిబంధనల మేరకు నిర్మాణాలను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం వడ్డీలేని రుణాల చెక్కును, మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను కలెక్టర్ పంపిణీ చేశారు.అంతకు ముందు మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో రూ. 35 లక్షల నిధులతో నిర్మించిన మహిళా సంఘాల మీటింగ్ హాల్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, జిల్లా ఆస్పత్రి సలహా కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ కుంభం శివ కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు కాంత్ కుమార్, ఆర్టీఏ మెంబర్ పోషల్ రాజేష్, మున్సిపల్ కమిషనర్ నర్సయ్య, మేనేజర్ అజీమ్, మున్సిపల్ అధికారులు, మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు, ఆర్పీ లు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# లండన్‌కు వెళ్లిపోయిన కోహ్లీ



మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియాకు ఘోర పరాజయం ఎదురవ్వడంతో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ లండన్‌కు వెళ్లిపోయాడు. సోమవారం ఉదయమే ముంబై ఎయిర్‌పోర్ట్‌లో లండన్ లట్ ఎక్కాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఆదివారం ఇండోర్ వేదికగా మూడో వన్డేలో న్యూజిలాండ్ 41 పరుగుల తేడాతో భారత్‌ను చిత్తు చేసిన సంగతి తెలిసిందే. న్యూజిలాండ్ విధించిన 338 పరుగుల లక్ష్యఛేధనలో భారత్ 296 పరుగులకు ఆలౌటైంది. విరాట్ కోహ్లీ(108 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 124) సెంచరీతో ఒంటరి పోరాటం చేసినా ..నితీష్ కుమార్ రెడ్డి(57 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 53), హర్షిత్ రాణా(43 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 52) హాఫ్ సెంచరీలతో రాణించినా ఫలితం లేకపోయింది. ఈ పరాజయంతో మూడు వన్డేల సిరీస్‌ను టీమిండియా 1-2తో న్యూజిలాండ్‌కు కోల్పోయింది. భారత గడ్డపై న్యూజిలాండ్ వన్డే సిరీస్ గెలవడం ఇదే తొలిసారి. మరో ఐదు నెలల వరకు టీమిండియాకు వన్డే మ్యాచ్‌లు లేకపోవడంతో విరాట్ కోహ్లీ లండన్‌కు వెళ్లిపోయాడు. విరాట్ కోహ్లీ తన ఫ్యామిలీతో లండన్‌లో కాపురం పెట్టిన సంగతి తెలిసిందే. తన ఇద్దరు పిల్లలు వామిక, అకాయ్‌లకు సెలెబ్రిటీ హోదా ఉండకూడదని, మీడియాకు దూరంగా ఉంచాలనే కారణాలతో విరాట్ కోహ్లీ-అనుష్క శర్మలు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే అంతర్జాతీయ టీ20లతో పాటు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన కోహ్లీ.. కేవలం వన్డే ఫార్మాట్‌లోనే కొనసాగుతున్నాడు. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో తొలి రెండు వన్డేల్లో డకౌట్ అయిన కోహ్లీ.. మూడో వన్డేలో హాఫ్ సెంచరీతో చెలరేగాడు. అక్కడి నుంచి తన ఫామ్‌ను కొనసాగిస్తూ పాత కోహ్లీలా చెలరేగుతున్నాడు. సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌లో రెండు సెంచరీలతో పాటు హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. తాజాగా న్యూజిలాండ్‌తో ముగిసిన సిరీస్‌లో తొలి వన్డేలో 93 పరుగులు.. ఆఖరి మ్యాచ్‌లో 124 పరుగులతో రాణించాడు. టీమిండియాకు మరో ఐదు నెలల పాటు వన్డే మ్యాచ్‌లు లేవు. ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా జూలై 14న బర్మింగ్ హామ్ వేదికగా భారత్ తొలి వన్డే ఆడనుంది. ప్రస్తుతం టీమిండియా ఫోకస్ అంతా ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్ మీదే ఉంది. అలాగే జనవరి 21 నుంచి న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్ ఆడనుంది. ప్రపంచకప్ ముగిసిన వెంటనే మార్చి 26న ఐపీఎల్ 2026 ప్రారంభం కానుంది.

# రోహిత్ శర్మ వన్డే కెరీర్‌కు ఎండ్ కార్డ్ పడినట్లేనా?




న్యూజిలాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో భారత మాజీ కెప్టెన్, స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ ఘోరంగా విఫలమవ్వడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మూడు మ్యాచ్‌ల్లో కలిపి కేవలం 61 పరుగులు మాత్రమే చేయడంతో, 2027 వన్డే ప్రపంచ కప్‌లో ఆయన స్థానంపై నీలి నీడలు కమ్ముకున్నాయి. టీ20, టెస్ట్ క్రికెట్‌కు ఇప్పటికే వీడ్కోలు పలికిన రోహిత్ శర్మ, ప్రస్తుతం కేవలం వన్డే ఫార్మాట్‌పైనే దృష్టి పెట్టారు. అయితే, తాజా సిరీస్‌లో ఆయన ప్రదర్శన నిరాశపరచడం అభిమానుల్లో ఆందోళన కలిగిస్తోంది. కోచ్ గంభీర్ ఎప్పుడూ కుర్రాళ్లకు అవకాశాలు ఇవ్వాలని మొగ్గు చూపుతుంటారు. 2027 ప్రపంచ కప్ నాటికి జట్టును యువతతో నింపాలని ఆయన భావిస్తున్నారు. రోహిత్ వయస్సు రీత్యా ఆయన ఫిట్‌నెస్, ఫామ్‌ను గంభీర్ నిశితంగా గమనిస్తున్నారు. గిల్ సారథ్యంలో కొత్త తరం జట్టును నిర్మించే క్రమంలో సీనియర్లను పక్కన పెట్టే సాహసం గంభీర్ చేస్తారా అనేది ఇప్పుడు ఆసక్తికరం. న్యూజిలాండ్ సిరీస్‌లో విరాట్ కోహ్లీ తన ఫామ్‌ను నిలబెట్టుకోగా, రోహిత్ మాత్రం తడబడ్డారు. గతంలో దక్షిణాఫ్రికా సిరీస్‌లో ఇద్దరూ రాణించి విమర్శలకు సమాధానం ఇచ్చారు. కానీ ఇప్పుడు రోహిత్ వరుసగా విఫలమైతే, గంభీర్ కఠిన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. 2027 ప్రపంచ కప్ దక్షిణాఫ్రికా వేదికగా జరగనుంది. దక్షిణాఫ్రికాలోని వేగవంతమైన పిచ్‌లపై రోహిత్ శర్మకు ఉన్న అనుభవం, ఆయన ఆడే 'పుల్ షాట్లు' జట్టుకు ప్లస్ పాయింట్ అవుతాయి. రోహిత్ క్రీజులో ఉంటే ప్రత్యర్థి బౌలర్లకు ఉండే భయం అంతా ఇంతా కాదు. ఈ కోణంలో చూస్తే ఆయన అనుభవం జట్టుకు ఎంతో అవసరం. ఒకవేళ రోహిత్ శర్మ జట్టులో లేకపోతే, ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు యశస్వి జైస్వాల్ సిద్ధంగా ఉన్నారు. యువ ఆటగాడైన జైస్వాల్ తన దూకుడైన ఆటతీరుతో ఇప్పటికే అందరి దృష్టిని ఆకర్షించారు. రోహిత్ స్థానంలో ఓపెనర్‌గా జైస్వాల్‌ను సిద్ధం చేయాలనే ఆలోచనలో కూడా మేనేజ్‌మెంట్ ఉన్నట్లు తెలుస్తోంది.

ఒకవేళ రోహిత్ శర్మ జట్టులో లేకపోతే, ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు యశస్వి జైస్వాల్ సిద్ధంగా ఉన్నారు. యువ ఆటగాడైన జైస్వాల్ తన దూకుడైన ఆటతీరుతో ఇప్పటికే అందరి దృష్టిని ఆకర్షించారు. రోహిత్ స్థానంలో ఓపెనర్‌గా జైస్వాల్‌ను సిద్ధం చేయాలనే ఆలోచనలో కూడా మేనేజ్‌మెంట్ ఉన్నట్లు తెలుస్తోంది.

# ఒక్క ఫెయిల్యూర్‌తో విమర్శలా?

## ప్రెస్‌మీట్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్



న్యూజిలాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను భారత్ 2-1 తేడాతో కోల్పోయింది. దీనికితోడు స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ ఆటతీరు, ఫామ్?పైనా అందోళన నెలకొంది. ఈ సిరీస్‌లో భారీ అంచనాలతో బరిలో దిగిన రోహిత్ ఘోరంగా విఫలమయ్యాడు. చేసిన తప్పు పదే పదే చేస్తూ చేతులారా వికెట్ కోల్పోయాడు. అయితే మ్యాచ్ అనంతరం రోహిత్ ఫామ్, ఫ్యూచర్?పై కెప్టెన్? శుభ్?మన్ గిల్‌కు ప్రెస్‌మీట్‌లో ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. మ్యాచ్ తర్వాత జరిగిన విలేకరుల సమావేశంలో రోహిత్ ఫామ్ గురించి గిల్‌ను విలేకర్లు ప్రశ్నించారు. దీనికి గిల్, రోహిత్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడని, ఒక్క సిరీస్ ప్రదర్శన ఆధారంగా అతడి ఫామ్‌ను ప్రశ్నించడం సరైనది కాదని గిల్ బదులిచ్చాడు. 'రోహిత్ భాయ్ ప్రస్తుతం మంచి ఫామ్?లో ఉన్నాడు. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా సిరీస్ నుంచి అదే రిథమ్ కొనసాగిస్తున్నాడు. ఈ సిరీస్‌లో కూడా రోహిత్‌కు తొలి రెండు మ్యాచ్‌ల్లో మంచి ఆరంభాలే దక్కాయి. కానీ వాటిని భారీ స్కోర్లుగా మార్చలేకపోయాడు. ప్రతి మ్యాచ్‌లోనూ ఓపెనర్లు సెంచరీ సాధించడం కష్టం. కానీ రోహిత్ మాత్రం ఎల్లప్పుడూ దాని కోసమే ప్రయత్నిస్తాడు' అని గిల్ రిప్లై ఇచ్చాడు. ఈ సిరీస్?లో రోహిత్ నుంచి పెద్ద ఇన్నింగ్స్ ఒక్కటీ రాలేదు. మూడు మ్యాచ్?ల్లో అతడు 20.33 సగటుతో మొత్తం 61 పరుగులు మాత్రమే చేశాడు. ఒక్క అర్ధ సెంచరీ కూడా చేయలేకపోయాడు. తొలి వన్డేలో 26 పరుగులు చేసి ఔటైన రోహిత్, రెండో మ్యాచ్‌లో 24 రన్స్‌కు పెవిలియన్ చేరాడు. ఇక తాజాగా ఇండోర్ వేదికగా జరిగిన మూడో వన్డేలో 13 బంతుల్లో 11 పరుగులకే ఔట్ అయ్యాడు. ఛేదనలో రోహిత్ వికెట్ భారత్ విజయావకాశాలను దెబ్బతీసింది. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత రోహిత్ దాదాపు ఎనిమిది నెలల తర్వాత అదే ఏడాది అక్టోబర్?లో ఆస్ట్రేలియా సిరీస్‌తో అంతర్జాతీయ క్రికెట్లో బరిలోకి దిగాడు. ఆ సిరీస్‌లో మూడు మ్యాచ్?ల్లో 101.00 యావరేజ్‌తో 202 పరుగులు చేశాడు. ఇందులో ఒక హాఫ్ సెంచరీ, ఒక సెంచరీ ఉంది. దీంతో రోహిత్‌కు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు లభించింది. ఆ తర్వాత డిసెంబర్‌లో సౌతాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో మూడు ఇన్నింగ్స్‌లో 48.67 సగటుతో 146 పరుగులు చేశాడు. ఇందులో రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. తాజాగా జరిగిన కివీస్ సిరీస్‌లోనే రోహిత్ విఫలమయ్యాడు.

# టీ20 వరల్డ్‌కప్ నుంచి బంగ్లాదేశ్ ఔట్




ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా భారత్ వేదికగా జరిగే తమ మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు చేసిన విజ్ఞప్తికి అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) నిరాకరించినట్లు తెలుస్తోంది. మెగా టోర్నీకి తక్కువ సమయం ఉండటంతో వేదికల తరలింపు సాధ్యం కాదని బీసీబీకి ఐసీసీ స్పష్టం చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే జనవరి 21లోపు భారత్‌కు వచ్చేది రానిది తేల్చుకోవాలని బీసీబీకి ఐసీసీ డెడ్‌లైన్ విధించినట్లు ప్రముఖ క్రికెట్ వెబ్‌సైట్ ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్‌ఫో పేర్కొంది. అయితే ఈ విషయంపై ఐసీసీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన అయితే రాలేదు. ఒకవేళ బంగ్లాదేశ్ మొండిపట్టుతో ఉంటే టోర్నీ నుంచి తప్పించనున్నారు. బంగ్లా స్థానంలో తదుపరి ర్యాంక్ కలిగిన స్కాట్లాండ్ జట్టు వరల్డ్‌కప్ మ్యాచ్‌లు ఆడే అవకాశం ఉంది. ఫిబ్రవరి 7 నుంచి 8 వరకు జరిగే టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి భారత్, శ్రీలంక ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. అయితే భద్రతా కారణాలను సాకుగా చూపుతూ బంగ్లాదేశ్

తమ మ్యాచ్‌లను భారత్ నుంచి శ్రీలంకకు తరలించాలని ఐసీసీకి లేఖ రాసింది. ఫిబ్రవరి 7 నుంచి టోర్నీ ప్రారంభం కానున్న నేపథ్యంలో.. ఇంత తక్కువ సమయంలో వేదికలను తరలించడం సాధ్యం కాదని ఐసీసీ చెబుతోంది. అయినా బీసీబీ మొండి పట్టు వీడటం లేదు. ఈ క్రమంలోనే ఢాకాలో జరిగిన సమావేశంలో బీసీబీకి ఐసీసీ డెడ్‌లైన్ విధించినట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్ జట్టు భద్రతకు ఎలాంటి ముప్పు వాటిల్లదని ఐసీసీ హామీ ఇచ్చినట్లు సమాచారం. ఇంగ్లండ్, ఇటలీ, నెపాల్, వెస్టిండీస్‌తో గ్రూప్ సీలో ఉన్న బంగ్లాదేశ్.. లీగ్ దశలో భారత్ వేదికగా నాలుగు మ్యాచ్‌లే ఆడాల్సి ఉంది. ఫిబ్రవరి 7న కోల్‌కతాలోని ఈడెన్ గా÷-ర్డ్స్‌లో తమ తొలి మ్యాచ్ లో వెస్టిండీస్‌తో.. ఇదే వేదికగా ఫిబ్రవరి 9న ఇటలీ, ఫిబ్రవరి 14న ఇంగ్లండ్‌తో బంగ్లాదేశ్ తదుపరి మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఫిబ్రవరి 17న ముంబైలోని వాఖండే వేదికగా నేపాల్‌తో మూడో మ్యాచ్ ఆడనుంది. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో ఆ జట్టు ఆటగాళ్లను ఐపీఎల్ నుంచి బహిష్కరించాలని భారత్ వ్యాప్తంగా డిమాండ్లు రావడంతో ముస్తాఫిజుర్ రెహ్మాన్ ను కేకేఆర్ తొలగించిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై ఆగ్రహంగా ఉన్న బీసీబీ భద్రత పరమైన కారణాలను తెరమీదికి తెచ్చింది.

# ఓటమికి ప్రధాన కారణం మన ఫీల్డింగ్

## క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్



న్యూజిలాండ్ జట్టుతో స్వదేశంలో జరిగిన వన్డే సిరీస్‌ను టీమిండియా 2-1 తేడాతో కోల్పోవడంపై క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చివరి వన్డేలో విరాట్ కోహ్లీ(124) అద్భుత సెంచరీతో పోరాడినా టీమిండియాకు ఓటమి తప్పలేదు. ఈ నేపథ్యంలో జట్టు వైఫల్యాలపై పోస్టుమార్టం చేసిన సునీల్ గవాస్కర్.. ఓటమికి ప్రధాన కారణం బ్యాటింగ్ లేదా బౌలింగ్ కాదని.. మన ఫీల్డింగ్ అని కుండబద్ధలు కొట్టారు. న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ సైమన్ డౌల్‌తో జరిగిన చర్చలో గవాస్కర్ భారత జట్టు ఫీల్డింగ్ ప్రమాణాలను తప్పుపట్టారు. ముఖ్యంగా మిడిల్ ఓవర్లలో ఫీల్డర్లు చూపిన ఉదాసీనత కివీస్ బ్యాటర్లకు వరంగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు. 'నేను పేర్లు చెప్పాలని అనుకోవడం లేదు కానీ, కొంతమంది ఆటగాళ్లు చాలా తేలికగా సింగిల్స్ ఇచ్చేశారు. దీనివల్ల బౌలర్లు సృష్టించిన ఒత్తిడి మొత్తం నీరుగారిపోయింది' అని గవాస్కర్ మండిపడ్డారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి సీనియర్లు ఫీల్డింగ్‌లో చురుగ్గా ఉన్నప్పటికీ, మిగతా జట్టులో ఆ చురుకుదనం కనిపించలేదని ఆయన విమర్శించారు. సులభంగా స్ట్రైక్ రొటేట్ చేసే అవకాశం ఇవ్వడం వల్ల డారిల్ మిచెల్, ÷-లగెన్ ఫిలిప్స్ వంటి బ్యాటర్లు ఎలాంటి రిస్క్ తీసుకోకుండానే సెటిల్ అయిపోరోహిత్, కోహ్లీల ఫిట్‌నెస్‌ను సమర్థించిన గవాస్కర్.. జట్టులోని మిగతా యువ ఆటగాళ్ల నిబద్ధతపై పరోక్షంగా ప్రశ్నలు సంధించారు. ఆధునిక క్రికెట్‌లో ఫీల్డింగ్ అనేది మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే అంశమని, అక్కడ అలసత్వం ప్రదర్శించడం క్షమించరాని నేరమని ఆయన పేర్కొన్నారు. మొత్తానికి శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని ఈ యువ జట్టు ఫీల్డింగ్ విభాగంలో మరింత కష్టపడాల్సి ఉందని, లేకపోతే రాబోయే సిరీస్‌లలో కూడా ఇలాంటి పరాజయాలు తప్పవని సునీల్ గవాస్కర్ హెచ్చరించారు.

# చరిత్ర సృష్టించిన వీనస్ విలియమ్స్



అమెరికా టెన్నిస్ స్టార్ వీనస్ విలియమ్స్ చరిత్ర సృష్టించింది. ఆస్ట్రేలియా ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ చరిత్రలోనే సింగిల్స్ ఆడిన అత్యంత పెద్ద వయసున్న మహిళా క్రీడాకారిణిగా నిలిచింది. 45 ఏళ్ల వయసులో ఆమె ఈ టోర్నీ ఆడి ఈ అరుదైన ఘనతను అందుకుంది. ఈ క్రమంలో ఆమె జపాన్‌కు చెందిన కిమికో డేట్ (44 ఏళ్లు) రికార్డ్‌ను బద్దలు కొట్టింది. వీనస్ విలియమ్స్ ర్యాంక్ 576 కాగా.. వైల్డ్ కార్డ్ ఎంట్రీ ద్వారా ఆమె ఈ టోర్నీలో ఆడింది. మహిళల సింగిల్ తొలి రౌండ్ మ్యాచ్‌లో వీనస్ విలియమ్స్ 7 6, 3 6, 4 6 తేడాతో సెర్బియాకు చెందిన ఓల్గా డానిలోవిచ్ చేతిలో ఓటమిపాలైంది. ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌ను వీనస్ విలియమ్స్ తృటిలో చేజార్చుకుంది. తొలి సెట్ గెలిచిన ఆమె రెండో సెట్‌లో ఓటమిపాలైంది. మూడో సెట్‌లో 4 0తో ఆధిక్యంలో నిలిచి ఆధిపత్యం చెలాయించింది. కానీ ప్రత్యర్థి ఓల్గా పుంజుకొని వీనస్ విలియమ్స్‌ను మట్టికరిపించింది. 1998లో 17 ఏళ్ల వయసులో ఆస్ట్రేలియా ఓపెన్‌లోకి అరంగేట్రం చేసిన వీనస్ విలియమ్స్.. తొలి టోర్నీలోనే క్వార్టర్స్‌కు చేరుకుంది. గత 28 ఏళ్లుగా ఆస్ట్రేలియా ఓపెన్ ఆడుతున్నా.. టైటిల్ మాత్రం అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. 2003, 2017లో ÷నైల్ చేరినప్పటికీ.. తన సోదరి సెరెనా విలియమ్స్ చేతిలో ఖంగుతిన్నది. తాజా ఆస్ట్రేలియా ఓపెన్ టోర్నీలో వీనస్ సింగిల్స్‌లో ఓడిపోయినప్పటికీ.. ఎకటెరినా అలెక్సాండ్రోవాతో కలిసి డబుల్స్ విభాగంలో పోటీపడుతుంది. పురుషుల సింగిల్స్‌లో స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాజ్ శుభారంభం చేశాడు. తొలి రౌండ్ మ్యాచ్‌లో అల్కరాజ్ 6 3,7 6(7 6), 6 2 తేడాతో ఆస్ట్రేలియా ప్లేయర్ ఆడమ్ వాల్ట్‌ను ఓడించాడు. జర్మనీకి చెందిన యానిక్ హాన్ఫ్‌మాన్‌తో అతను రెండో రౌండ్‌లో ఆడనున్నాడు. గత నాలుగు ఆస్ట్రేలియా ఓపెన్ గ్రాండ్ స్లామ్ టోర్నీల్లో అల్కరాజ్‌కు నిరాశే ఎదురైంది. అతను క్వార్టర్గ ÷నైల్స్ కూడా ధాటలేదు. గతేడాది నొవాక్ జకోవిచ్ చేతిలో ఓడిన అల్కరాజ్.. అంతకుముందు అలెగ్జాండర్ జ్వెరెవ్ చేతిలో ఖంగుతిన్నాడు. ఈ సారి ఆస్ట్రేలియా ఓపెన్‌లో విజేతగా నిలిస్తే.. ఏడు గ్రాండ్ స్లామ్ టైటిళ్లు గెలిచిన అతి పిన్న వయస్కుడిగా నిలుస్తాడు. 24 ఏళ్ల వయసులో రాఫెల్ నాదల్, 23 ఏళ్ల వయసులో బోర్గ్ ఈ ఫీట్ సాధించారు.



# వరుణ్‌తేజ్ మూవీ కొరియన్ కనకరాజు

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' పై అభిమానుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ హారర్ కామెడీ-ఫాంటసీ ఎంటర్‌టైనర్ నుంచి తాజాగా విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ సినిమా పై క్రేజ్‌ను మరింత పెంచింది. వరుణ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా ప్రాజెక్ట్ టైటిల్‌తో పాటు గ్లింప్స్‌ను విడుదల చేయగా, అది అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ సినిమాతో వరుణ్ తేజ్ తొలిసారిగా హారర్ ఫాంటసీ జానర్‌లో అడుగుపెడుతున్నారు. గ్లింప్స్‌లో ఆయన మాస్ లుక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విదేశాల్లోని ఒక పోలీస్ స్టేషన్ నేపథ్యంలో సాగే సన్నివేశంలో, కమెడియన్ సత్యను పోలీసులు కొడుతుండటం, ఆ సమయంలో కామెడీ ట్రాక్ నడుస్తూనే హీరో స్టైలిష్‌గా ఎంట్రీ ఇవ్వడం ప్రేక్షకులకు హుషారును కలిగిస్తోంది. 'వీడు మన కనకరాజు కాదమ్మో' అంటూ సత్య చెప్పే డైలాగ్‌కు, 'నేను తిరిగొచ్చేశా' అంటూ వరుణ్ తేజ్ కొరియన్ భాషలో ఇచ్చే కౌంటర్ ప్రత్యేకంగా హైలైట్ అవుతోంది. ఈ సన్నివేశం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. అలాగే సీనియర్ నటి తులసి, కమెడియన్ సత్య కీలక పాత్రల్లో కనిపించనున్నారు. యువీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టెయిన్మెంట్స్ బ్యానర్లపై ఈ సినిమాను భారీ స్థాయిలో సంయుక్తంగా నిర్మిస్తున్నారు. లెజెండరీ కంపోజర్ తమన్ స్వరాలు సమకూరుస్తున్నారు. వరుణ్ తేజ్ ? తమన్ కాంబోలో గతంలో వచ్చిన 'తొలిప్రేమ' సినిమా మ్యూజికల్‌గా పెద్ద హిట్ కావడంతో, ఈ సినిమాపై కూడా మ్యూజిక్ పరంగా భారీ అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతున్న ఈ సినిమాను సమ్మర్ సీజన్‌లో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. గత కొంతకాలంగా వరుణ్ తేజ్‌కు సరైన కమర్షియల్ హిట్ పడకపోవడంతో, 'కొరియన్ కనకరాజు'తో ఆయన బలమైన కమ్‌బ్యాక్ ఇస్తారని అభిమానులు ఆశిస్తున్నారు. హారర్, కామెడీ, ఫాంటసీ అంశాలను మేళవిస్తూ రూపొందుతున్న ఈ సినిమా, వరుణ్ తేజ్ కెరీర్‌లో ఒక ప్రత్యేకమైన మైలురాయిగా నిలుస్తుందేమో అన్న అంచనాలు ఇండస్ట్రీలో వినిపిస్తున్నాయి.




# సెకండ్ ఇన్నింగ్స్‌లో రేణూదేశాయ్

టాలీవుడ్ ప్రేక్షకులకు రేణు దేశాయ్ పేరు ప్రత్యేక పరిచయం అవసరం లేదు. సెకండ్ ఇన్నింగ్స్‌లో భాగంగా ఆమె కీలక పాత్రలకే ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతున్నారు. రవితేజ హీరోగా నటించిన టైగర్ నాగేశ్వరరావు సినిమాలో కనిపించిన రేణు దేశాయ్, ఆ తర్వాత కూడా పలు అవకాశాలు తనను వెతుక్కుంటూ వచ్చినట్టు ఇటీవల వెల్లడించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన రేణు దేశాయ్, సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన సర్కారు వారి పాట సినిమాలో తనకు అవకాశం వచ్చిందని తొలిసారిగా వెల్లడించారు. ఆ చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్ర కోసం దర్శక నిర్మాతలు తనను సంప్రదించారని, కథ, పాత్ర రెండూ తనకు బాగా నచ్చాయని ఆమె చెప్పారు. నటించాలనే ఆసక్తి కూడా ఉన్నప్పటికీ, కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల ఆ అవకాశాన్ని వదులుకోవాల్సి వచ్చిందని తెలిపారు. అయితే ఆ కారణాలేమిటన్నది మాత్రం ఆమె స్పష్టంగా చెప్పలేదు. ఆ విషయాలు బయటపెడితే అనవసరమైన వివాదాలు చెలరేగే అవకాశం ఉందని భావించి మౌనంగా ఉండటం మంచిదని నిర్ణయించుకున్నట్టు రేణు చెప్పారు. ఈ వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు మొదలయ్యాయి. నిజంగా వ్యక్తిగత సమస్యలే కారణమా? లేక ఆ అవకాశాన్ని చేజార్చిన మరో నేపథ్యం ఉందా? అనే చర్చ నడుస్తోంది. మహేష్ బాబు సినిమాలో రేణు దేశాయ్ కనిపించలేకపోవడం అభిమానులను నిరాశపరిచినా, ఆమె సెకండ్ ఇన్నింగ్స్‌పై మాత్రం అంచనాలు పెరుగుతున్నాయి. టైగర్ నాగేశ్వరరావు తర్వాత తాజాగా బ్యాడ్ గర్ల్స్ సినిమాలో కీలక పాత్రలో నటించి మరోసారి తన నటనతో ఆకట్టుకున్నారు. సెకండ్ ఇన్నింగ్స్‌లో ఆమె ప్రయాణం ఇప్పుడు కొత్త దిశగా సాగుతోందన్నది అభిమానుల అభిప్రాయం.



# అందరినీ ప్రేమించే తత్వం భారత్ సొంతం

## ఎఆర్ రహమాన్ వ్యాఖ్యలను విభేదించిన తస్లీమా నస్రీన్





తాను ముస్లిం కావడం వల్లే బాలీవుడ్‌లో అవకాశాలు తగ్గాయని, మారిన అధికార సమీకరణాలు కూడా అందుకు ఓ కారణం కావొచ్చని ఆస్కార్ అవార్డు గ్రహీత, సంగీత దర్శకుడు ఏఆర్ రెహ్మాన్ ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఆ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ చేసిన వ్యాఖ్యలను బాలీవుడ్ ప్రముఖులతో సహా అందరూ ఖండిస్తున్నారు. తాజాగా సంచలన రచయిత తస్లీమా నస్రీన్ కూడా స్పందించారు. ఆమె తన ఎక్స్ అకౌంట్‌లో ఓ పోస్టు చేశారు. ఏఆర్ రెహ్మాన్ మనోవేదనను ఆమె తప్పుపట్టారు. రెహ్మాన్ ముస్లిం వ్యక్తే అని, భారత్‌లో ఆయన ఓ ఫేమస్ వ్యక్తి అని, ఇతర ఆర్టిస్టులకన్నా ఆయన సంపాదన ఎక్కువే అని, బహుశా సంపన్న సంగీత దర్శకుడు అయి ఉంటారని, కానీ ముస్లిం కావడం వల్లే బాలీవుడ్‌లో అవకాశాలు రావడం లేదని రెహ్మాన్ ఫిర్యాదు చేస్తున్నారని ఆమె చెప్పారు. బాలీవుడ్‌లో షారూక్ బాద్‌షా అని, సల్మాన్, ఆమిర్, జావిద్ అక్తర్, షబానా అజ్మీ అందరూ సూపర్ స్టార్లే అని ఆమె తెలిపారు. సంపన్నులు, ఫేమస్ వ్యక్తులకు ఎక్కడ ఇబ్బందికర పరిస్థితులు ఉండవని, ప్రాంతం ఏదైనా, కులం ఏదైనా, వర్గం ఏదైనా సమస్య ఉండదని తస్లీమా అన్నారు. కానీ నాలాంటి పేదలకు సమస్యలు ఉంటాయన్నారు.తాను హేతువాదినని, ఎక్కడకు వెళ్లినా సమస్యలు ఎదుర్కొన్నట్లు చెప్పారు. కానీ ఏఆర్ రెహ్మాన్‌ను హిందువులు, ముస్లింలు, బౌద్ధులు, క్రైస్తవులు, హేతువాదులు విశ్వసిస్తారని, ఆయన మీద జాలిపడే సందర్భం కాదు అన్నట్లు తస్లీమా నస్రీన్ అన్నారు.

# హ్యాట్రిక్‌కి ఒక్క అడుగు దూరంలో!

అందాల మీనాక్షి చౌదరి మంచి విజయంతో కొత్త ఏడాదిలోకి గ్రాండ్ గా అడుగు పెట్టింది. సంక్రాంతి కానుకగా రిలీజ్ అయిన -అనగనగా ఒక రాజు- తో డీసెంట్ హిట్ అందుకుంది. ఇందులో మీనాక్షి పాత్రకు మంచి పేరొచ్చింది. మరి ఈ విజయంతో ఎలాంటి అవకాశాలు అందుకుంటుందో చూడాలి. గత ఏడాది సంక్రాంతికి కూడా అమ్మడు -సంక్రాంతికి వస్తున్నాం-తో భారీ విజయాన్నే అందుకుంది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఏకంగా 300 కోట్ల వసూళ్లనే సాధించింది. కానీ ఆ తర్వాత నటిగా మాత్రం బిజీ కాలేకపోయింది. అక్కడో కారణం ఉంది. హీరోయిన్ పరంగా ఆ సినిమా క్రెడిట్ అంతా ఐశ్వర్యా రాజేష్ కొట్టేసింది. కానీ ఆ సక్సెస్ తో ఐశ్వర్య కూడా బిజీ కాలేదు. మరి తాజా సక్సెస్ తోనైనా మీనాక్షి బిజీ అవుతుందా? అన్నది చూడాలి. కానీ లైనప్ పరంగా చూస్తే? మీనాక్షి చౌదరి హ్యాట్రిక్ విజయానికి ఒక్క అడుగు దూరంలో ఉంది. -సంక్రాంతికి వస్తున్నాం-, -అనగనగా ఒక రాజు-తో బ్యాక్ టూ బ్యాక్ విజయాలు అందుకుంది. అమ్మడి ఖాతాలో మరో విజయం పడితే హ్యాట్రిక్ నమోదైనట్లే. అందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రస్తుతం నాగచైతన్య హీరోగా నటిస్తోన్న మిస్టికల్ థ్రిల్లర్ -వృషకర్మ-లో హీరోయిన్ గా నటిస్తోంది. కార్తీక్ వర్మ దండు దర్శకత్వం వహిస్తోన్న ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. -విరూపాక్ష-తో ఫ్లాప్ ల్లో ఉన్న సాయితేజ్ కు సరికొత్త ఇమేజ్ తీసుకొచ్చిన దర్శకుడతను. -విరూపాక్ష- బాక్సాఫీస్ వద్ద 100 కోట్ల వసూళ్లను సాధించింది.ఆ తర్వాత మరే సినిమా డైరెక్ట్ చేయకుండా -వృషకర్మ-పైనే పని చేసాడు. ఈ సినిమా ను కూడా కార్తీక్ చెక్కుతున్నాడు. చైతన్యకు బ్లాక్ బస్టర్ ఇవ్వాలనే కసితో పనిచేస్తున్నాడు. ఇందులో నాగచైతన్య సాహసకుడి పాత్రలో కనిపించనున్నాడు. మీనాక్షి చౌదరి పాత్రకు అంతే ప్రాధాన్యత ఉంది. దీంతో ఈ సినిమా విజయం సాధిస్తే? మీనాక్షి ఖాతాలో హ్యాట్రిక్ నమోదవుతుంది. మీనాక్షి బ్యూటీ రేసులో వెనుకబడటానికి ప్రధాన కారణం ఒకటుంది. అమ్మడు గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటుం ది. పెదవి ముద్దులు..ఇంటిమేట్ సీన్స్ అంటే నో చెబుతుంది. డీసెంట్ రోల్స్ మినహా ప్రయోగాలకు వెనుకా డుతుంది. కానీ ఉన్న కాంపిటీషన్‌లో వెనక్కి తగ్గితే అవకాశాలు అందుకోవడం కష్టం అని తెలిసినా? ఛాన్స్ తీసు కోవడం లేదు. మరి కొత్త ఏడాది ఏమైనా కొత్తగా ఆలోచిస్తుందేమో చూడాలి.



# దుల్కర్ హీరోయిన్ సాత్విక గ్లింప్స్ విడుదల

దుల్కర్ సల్మాన్ హీరోగా పవన్ సాధినేని తెరకెక్కిస్తోన్న చిత్రం 'ఆకాశంలో ఒక తార'. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. తాజాగా ఈ సినిమాలో హీరోయిన్‌ను పరిచయం చేశారు. సాత్విక వీరవల్లి ఇందులో కథానాయికగా నటించనున్నట్లు తెలుపుతూ గ్లింప్స్ విడుదల చేశారు. కనీస వసతులు కూడా లేని పల్లెటూరిలో పుట్టిన అమ్మాయి తన కలలను ఎలా సాధించుకుంది అనే కథాంశంతో ఈ చిత్రం రూపొందనున్నట్లు గ్లింప్స్ ఆధారంగా తెలుస్తోంది. వేసవి కానుకగా ఈ సినిమా విడుదల కానుంది.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131

# స్థానిక నిధి ఆడిట్ వ్యవస్థలను బలోపేతం పై జాతీయ వర్క్‌షాప్



**హైదరాబాద్, జనవరి 19,( సమయం న్యూస్). :** స్థానిక నిధి ఆడిట్ (ఎల్‌ఎఫ్‌ఏ) డైరెక్టరేట్లు మరియు రాష్ట్ర ఆడిట్ విభాగాల కోసం మూడు రోజుల జాతీయ వర్క్‌షాప్ నేడు హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీ రాజ్ లో ప్రారంభమైంది. ఈ వర్క్‌షాప్‌ను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా మార్గదర్శకత్వంలో ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆడిట్ ఆఫ్ లోకల్ గవర్నెన్స్ (ఐసీఏఎల్‌జీ) సహకారంతో సెంటర్ ఫర్ ఇంటర్నల్ ఆడిట్ ఇన్ రూరల్ డెవలప్‌మెంట్ ( నిర్వహిస్తున్నాయి.జనవరి 19 నుండి 21, 2026 వరకు జరగనున్న ఈ వర్క్‌షాప్, రాష్ట్ర మరియు స్థానిక నిధి ఆడిట్ విభాగాల సామర్థ్యాలను బలోపేతం చేయడం మరియు దేశవ్యాప్తంగా పంచాయతీ రాజ్ సంస్థలు (పీఆర్‌ఐలు) మరియు పట్టణ స్థానిక సంస్థలలో ఆడిట్ వ్యవస్థల ప్రభావం, ఏకరూపత మరియు ప్రభావాన్ని పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రారంభ సెషన్ దీప్ ప్రజ్వలన్ తో ప్రారంభమైంది, తరువాత నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ పంచాయతీ రాజ్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి. నరేంద్ర కుమార్ స్వాగత ప్రసంగం చేశారు. డైరెక్టర్ జనరల్ తన ప్రసంగంలో, స్థానిక ప్రభుత్వాలలో జవాబుదారీతనం, పారదర్శకత మరియు ఆర్థిక క్రమశిక్షణను నిర్ధారించడంలో స్థానిక నిధి ఆడిటర్లు మరియు రాష్ట్ర ఆడిట్ విభాగాల కీలక పాత్రను నొక్కిచెప్పారు, ముఖ్యంగా పదిహేనవ ఆర్థిక కమిషన్ కింద పెరిగిన నిధుల ప్రవాహాల సందర్భంలో. సామర్థ్య నిర్మాణం, క్రాస్-స్టేట్ లెర్నింగ్ మరియు ఐటి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు కంప్యూటర్ అసిస్టెడ్ ఆడిట్ టెక్నిక్‌లు (క్యాట్‌లు) స్వీకరించడం ద్వారా సాధారణ ఆడిట్ సవాళ్లను పరిష్కరించాల్సిన అవసరాన్ని ఆయన హైలైట్ చేశారు మరియు స్థానిక ప్రభుత్వ ఆడిట్ వ్యవస్థలను బలోపేతం చేయడంలో రాష్ట్రాలకు మద్దతు ఇవ్వడానికి యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించారు.ప్రారంభ ప్రసంగం డిప్యూటీ కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ (స్థానిక ప్రభుత్వ ఆడిట్) శ్రీ మనీష్ కుమార్ చేశారు, ఆయన లు మరియు పట్టణ స్థానిక సంస్థలలో ఆడిట్ యొక్క రాజ్యాంగ ఆదేశాన్ని హైలైట్ చేశారు మరియు స్థానిక పాలనలో పారదర్శకత మరియు జవాబుదారీతనం నిర్ధారించడంలో స్థానిక నిధి ఆడిట్ యొక్క కీలక పాత్రను నొక్కి చెప్పారు. పంచాయితీ రాజ్ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ సుశీల్ కుమార్ లోహాని పాల్గొన్న వారిని ఉద్దేశించి ప్రసంగించారు మరియు స్థానిక ప్రభుత్వాలలో ప్రజాస్వామ్య వికేంద్రీకరణ మరియు ఆర్థిక క్రమశిక్షణను బలోపేతం చేయడంలో బలమైన ఆడిట్ విధానాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆడిట్ ఆఫ్ లోకల్ గవర్నెన్స్ డైరెక్టర్ జనరల్ శ్రీ హెచ్.కె. ధర్మదర్శి, రాష్ట్ర మరియు స్థానిక నిధి ఆడిట్ సంస్థల వృత్తిపరమైన సామర్థ్యాలను పెంపొందించడంలో మరియు దేశవ్యాప్తంగా స్థానిక పాలనలో ఏకరీతి, సాంకేతికత ఆధారిత మరియు ఫలితాల ఆధారిత ఆడిట్ పద్ధతులను ప్రోత్సహించడంలో ఈ వర్క్‌షాప్ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ వర్క్‌షాప్‌ను పరిచయం చేస్తూ, సెంటర్ ఫర్ ఇంటర్నల్ ఆడిట్ ఇన్ రూరల్ డెవలప్‌మెంట్ మరియు కోర్సు డైరెక్టర్ హెడ్ (ఇన్-చార్జ్) డాక్టర్ యు. హేమంత కుమార్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం మునుపటి వర్క్‌షాప్‌ల నుండి నేర్చుకున్న విషయాలను ఏకీకృతం చేయడం, రాష్ట్ర-నిర్దిష్ట ఉత్తమ పద్ధతులు మరియు సవాళ్లను పరిశీలించడం మరియు దేశవ్యాప్తంగా ఆడిట్ వ్యవస్థలను బలోపేతం చేయడానికి కార్యాచరణ వ్యూహాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఈ వర్క్‌షాప్‌లో స్థానిక ప్రభుత్వ అకౌంటింగ్, ఆడిట్ ప్రక్రియల ప్రామాణీకరణ, ఆడిట్ పరిశీలనల పరిష్కారం మరియు ఆడిట్‌లో సాంకేతికత మరియు వినూత్న సాధనాల వినియోగంపై ప్లీనరీ సెషన్‌లు మరియు నేపథ్య సమూహ చర్చలు ఉంటాయని ఆయన తెలియజేశారు.వివిధ రాష్ట్రాల నుండి ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్స్ మరియు అకౌంటెంట్ జనరల్స్, పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ, సీఏజీ మరియు ఐసీఏఎల్‌జీ నుండి సీనియర్ అధికారులు మరియు నిపుణులు మరియు రాష్ట్ర ఆడిట్ మరియు స్థానిక నిధి ఆడిట్ విభాగాల డైరెక్టర్లు/ప్రతినిధులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొంటున్నారు. స్థానిక నిధి ఆడిట్ యొక్క సంస్థాగత చట్రాన్ని మరియు వృత్తిపరమైన సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి, తద్వారా దేశంలో మెరుగైన స్థానిక పాలనకు దోహదపడే నిర్దిష్ట సిఫార్సులతో చర్చలు ముగుస్తాయని భావిస్తున్నారు.

# మాదకద్రవ్యాల నిషేధానికి పటిష్ట చర్యలు తీసుకోవాలి

జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను.



**నారాయణపేట, జనవరి,19(సమయం న్యూస్) :** జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధానికి పటిష్ట చర్యలు చేపట్టాలని నారాయణపేట జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్ లో మాదకద్రవ్యాల నిషేధం(యాంటీ నార్కోటిక్)పై ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం డ్రగ్స్ పై సీరియస్ గా ఉందని మన జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలతో పాటు జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి, ఆయా కమిటీల నేతృత్వంలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. మహా నగరాలలో పాఠశాలల విద్యార్థులకు చాక్లెట్ రూపంలో మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నారని చెప్పారు. మన జిల్లాలో పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, డిగ్రీ,జూనియర్ జూనియర్ కళాశాలలోనే కాకుండా పాఠశాలలలోనూ మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.సమావేశంలో డి.ఎస్.పి నల్లపు లింగయ్య మాట్లాడుతూ .. మక్తల్, ఊట్కూర్ లో గంజాయి పట్టుకుని కేసులు నమోదు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లాలోని జూనియర్, డిగ్రీ కళాశాలలలో పాటు మిగతా విద్యా సంస్థలలో కూడా డ్రగ్స్ నిషేధంపై విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని చెప్పారు. పోలీసు శాఖ, ఎక్సైజ్ శాఖ అధికారులే కాకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో మాదకద్రవ్యాల నిషేధాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని ఆయన సూచించారు.జిల్లాలో జరిగే ప్రతీ కార్యక్రమంలో మాదకద్ర వేల నిషేధ అంశాన్ని ఒక సబ్జెక్టు గా పెట్టుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచందర్,ఆర్డీవో మేఘా గాంధీ, జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, డీ ఈ ఓ గోవింద రాజులు, ఏవో శ్రీధర్, ఎక్సైజ్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి గారూ.. మీరు తెలంగాణ ముఖ్యమంత్రా?

# లేక ఫ్యాక్షన్ ముఠా నాయకుడా?

**- ఎమ్మెల్సీ డాక్టర్ శ్రవణ్ దాసోజు ధ్వజం.**

**హైదరాబాద్: జనవరి19( సమయం న్యూస్)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవలంబిస్తున్న అప్రజాస్వామిక ధోరణి, ఆయన వాడుతున్న "లూస్ కానన్" (అదుపులేని) భాషపై బీఆరచవతీతీచస్ ఎమ్మెల్సీ డాక్టర్ శ్రవణ్ దాసోజు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ మేరకు ఆదివారం ఆయన ముఖ్యమంత్రికి ఒక బహిరంగ లేఖను విడుదల చేశారు. ఈ లేఖలోని ప్రధానాంశాలు ఇలా ఉన్నాయి:

1. క్రిమినల్ కుట్ర – రౌడీ భాష

ముఖ్యమంత్రి హోదాలో ఉండి 'పాతిపెట్టండి', 'బొంద పెట్టండి', 'దిమ్మలు కూల్చండి' వంటి హింసాత్మక పదజాలం వాడటం చూస్తుంటే, మీరు ముఖ్యమంత్రిలా కాకుండా ఒక ఫ్యాక్షన్ ముఠా నాయకుడిలా కనిపిస్తున్నారని శ్రవణ్ విమర్శించారు. ఇది కేవలం రాజకీయ ప్రసంగం కాదు, సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టే ఒక పక్కా 'క్రిమినల్ కాన్స్పిరసీ' (నేరపూరిత కుట్ర) అని ఆయన ధ్వజమెత్తారు.

2. కాంగ్రెస్ జెండా.. టీడీపీ అజెండారేవంత్ రెడ్డి తీరుపై విస్మయం వ్యక్తం చేస్తూ.. "అధికారం కాంగ్రెసే కానీ, ఆత్మ మాత్రం టీడీపీదే" అని శ్రవణ్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ జెండా కప్పుకుని, లోపల తన పాత యజమాని చంద్రబాబు నాయుడి అజెండాను అమలు చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. తన 'ప్లాన్-బి'లో భాగంగా టీడీపీని మళ్ళీ లేపేందుకు ( రేవంత్ ప్రయత్నిస్తున్నారని, ఇది ఒక రకమైన "రాజకీయ వ్యభిచారం" అని మండిపడ్డారు.

3. సొంత పార్టీ సీనియర్ల అణిచివేతకాంగ్రెస్‌ను తన గుప్పిట్లోకి తెచ్చుకోవడానికి సీనియర్ నేతలైన భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటి వారిని క్రమపద్ధతిలో బలహీనపరుస్తున్నారని శ్రవణ్ ఆరోపించారు. ఢిల్లీ అధిష్టానానికి పంగనామాలు పెడుతూ, ఇటు టీడీపీతో, అటు బీజేపీతో కోవర్ట్ సంబంధాలు నెరుపుతున్నారని విమర్శించారు.

4. ఆర్థిక అజ్ఞానం – డొల్ల వాగ్దానాలు

రాష్ట్రం ఆర్థికంగా అధోగతి పాలవుతున్నా, సంపద సృష్టించే తెలివి లేక 'ఫ్యూచర్ సిటీ', '5 ట్రిలియన్ ఎకానమీ' అంటూ రేవంత్ ప్రజలకు రంగుల కలలు చూపిస్తున్నారని విమర్శించారు. రిటైర్డ్ ఉద్యోగులకు కనీసం బెనిఫిట్స్ ఇవ్వలేని స్థితిలో ఉండి, పెద్ద పెద్ద మాటలు మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు.

5. కేసీఆర్ – తెలంగాణ జాతిపిత ..తెలంగాణ విముక్తి కోసం సర్వస్వం త్యాగం చేసిన కేసీఆర్ గారు ప్రజల గుండెల్లో 'తెలంగాణ జాతిపిత'గా ఎప్పటికీ నిలిచి ఉంటారని శ్రవణ్ స్పష్టం చేశారు. అటువంటి మహనీయుడిని, తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక అయిన బీఆరచవతీతీచస్ పార్టీని తూలనాడటం సూర్యుడిపై ఉమ్మి వేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ముగింపు: "అధికారం శాశ్వతం కాదు, మీ అహంకారమే మీ వినాశనానికి దారితీస్తుంది" అని హెచ్చరిస్తూ, రేవంత్ రెడ్డి తన తీరు మార్చుకోవాలని శ్రవణ్ దాసోజు హితవు పలికారు.

# కోస్గి మున్సిపల్ ఎన్నికల సందర్బంగా ముఖ్య సమావేశం

● పాల్గొన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



**కోస్గి మున్సిపల్, జనవరి,19(సమయం న్యూస్) :** మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతోనే కొస్గి,కొడంగల్ మున్సిపాలిటీలుగా ఏర్పటూ చేసి అభివృద్ధి చేయడం జరిగింది. మద్దూరు మున్సిపాలిటి కూడా బీఆరచవతీతీచస్ ప్రభుత్వంలోనే ప్రతిపాదించడం జరిగింది. మున్సిపల్ ఎన్నికల్లో బీఆరచవతీతీచస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేద్దాం..పార్టీ అభ్యర్థులను అందరం కలిసి నిర్ణయిద్దాం...పార్టీ గుర్తుల మీద జరిగే ఎన్నికలు కాబట్టి అందరూ కలిసికట్టుగా పనిచేయాలి.మూడు మున్సిపాలిటీల్లో బీఆరచవతీతీచస్ జెండా ఎగరవేయాలి.సర్పంచ్ ఎన్నికల్లో చూపిన పోరాట స్ఫూర్తిని మున్సిపల్ ఎన్నికల్లో కూడా కొనసాగిద్దాం.అధికార పార్టీని ఎదిరించి కొట్లాడుదాం..రెండేళ్లలో కాంగ్రెస్ సర్కార్ మున్సిపాలిటీలకు చేసిందేమీ లేదు...మున్సిపాలిటీల్లో బీఆరచవతీతీచస్ చేసిన అభివృద్ధి గురించి,కాంగ్రెస్ ఎగ్గొట్టిన 6 గ్యారంటీలు, హామీల విషయం ప్రజల్లో చర్చ పెడదాం కొడంగల్ నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలు కైవసం చేసుకుందాం...ఈ కార్యక్రమంలో కోస్గి మండల మరియు మున్సిపల్ బిఆరచవతీతీచస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

కమీషనర్ ఆర్.వి.కర్ణన్



**హైదరాబాద్, జనవరి 19,,( సమయం న్యూస్) :** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, విన్నపాలను సత్వరమే పరిష్కరించాలని జిహెచచవతీతీచంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జీహెచచవతీతీచంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి నగరంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు కమీషనర్ కు తమ విన్నపాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అందిన ఫిర్యాదులను కమీషనర్ క్షుణ్ణంగా పరిశీలించి సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమీషనర్ ఆర్.వి కర్ణన్ మాట్లాడుతూ... ప్రజల విన్నపాల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని అధికారులను ఆదేశించారు. అర్జీదారులు ఒకే సమస్య పై పదేపదేకుండా హెచచవతీతీచడి లు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. జిహెచచవతీతీచంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 41 విన్నపాలు ,ఫిర్యాదులు అందాయి.జిహెచచవతీతీచంసి పరిధిలోని 12 జోన్లలో మొత్తం 168 అర్జీలు వచ్చాయి. అందులో శంషాబాద్ జోన్ వ్యాప్తంగా 53, మల్కాజ్గిరి జోన్ ఆఫీస్ లో 32, కుత్బుల్లాపూర్ జోన్ ఆఫీస్ లో 23, కూకట్ పల్లి జోన్ ఆఫీస్ లో 17, శేరిలింగంపల్లి జోన్ ఆఫీస్ లో 11, ఎల్బీనగర్ జోన్ ఆఫీస్ లో 8, రాజేంద్రనగర్ జోన్ ఆఫీస్ లో 7, సికింద్రాబాద్ జోన్ ఆఫీస్ లో 6, గోల్కొండ జోన్ ఆఫీస్ లో 5, ఉప్పల్ జోన్ ఆఫీస్ లో 4, చార్మినార్‌జోన్ ఆఫీస్ లో 2 ఫిర్యాదులు వచ్చాయి.

కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ లు రఘు ప్రసాద్, సత్యనారాయణ, వేణు గోపాల్, అలివేలు మంగతాయారు, పంకజ, యు.బి.డి డైరెక్టర్ వెంకటేశ్వర్లు, సి సి పి శ్రీనివాస్, చీఫ్ వాల్యుయేషన్ ఆఫీసర్ రజినీకాంత్ రెడ్డి, జాయింట్ కమిషనర్ తిప్పర్తి యాదయ్య,అడిషనల్ సి సి పి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# లక్నో నగరాన్ని సందర్శించిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ , శాసన మండలి డిప్యూటీ చైర్మన్ , లేజిస్లేచర్ బృందం



**హైదరాబాద్ 19 లక్నోసమయం న్యూస్( సమయం న్యూస్) :** తెలంగాణ శాసన మండలి చైర్మన్ మరియు శాసన మండలి డిప్యూటీ చైర్మన్ , తెలంగాణ శాసన మండలి సెక్రెటరీ డా. నరసింహా చార్యులు , తెలంగాణ శాసన సభ సెక్రెటరీ ఆర్ . తిరుపతి , తెలంగాణ లేజిస్లేచర్ ఆఫీసర్లు , ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర రాజధాని లక్నో సిటీలో పర్యటించారు. 86 వ ఆల్ ఇండియా ప్రెసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ ప్రోగ్రాంలో పాల్గొనేందుకు తెలంగాణ లేజిస్లేచర్ బృదం నిన్న లక్నో సిటీకి చేరుకున్నారు. స్టడీ టూర్ లో భాగంగా నేడు లక్నో నగరంలోని ప్రసిద్ధ ప్రాంతాలు అయిన బార ఇమాం బార , బుల్ బులయియా , మరియు చోట ఇమాం బార , క్లాక్ టవర్ లను సందర్శించడం జరిగింది . ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ ఓ.యస్ .డి వి. గోవర్ధన్ రెడ్డి , శాసన మండలి డిప్యూటీ చైర్మన్ పియస్ బి. యాదగిరి , తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ భద్రతా పై అవగాహన



**మహబూబాబాద్ జనవరి19( సమయం న్యూస్) :** రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని జెఎన్టీయు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ వ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించడం, జీబ్రా క్రాసింగ్ లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేయడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం పొగమంచు కాలంలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు...ప్రతీ ఒక్కరు బాధ్యతయుతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని డి ఎస్ పి తిరుపతి రావు అన్నారు ఈ కార్యక్రమంలో సి ఐ మహేందర్ రెడ్డి ట్రాఫిక్ ఎస్ ఐ అరుణ్ కుమార్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ ఎం.సాయి చరణ్, కళాశాల ప్రిన్సిపల్ బలరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులను రక్షిద్దాం

### రోడ్డు ప్రమాద క్షతగాత్రుల వైద్యానికి మొదటి గంట గోల్డెన్ అవర్

### జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ



**విజయవాడ:** రోడ్డు ప్రమాదాలలో గాయపడిన క్షతగాత్రులకు సకాలంలో వైద్యం అందకపోవడం వల్లన అనేక మరణిస్తున్నారని ప్రమాదం జరిగిన మొదటి గంట ఎంతో అమూల్య మైందని, ఆ సమయంలో సరైన చికిత్స అందించగలిగితే దాదాపుగా మరణాలను నివారించవచ్చని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ అన్నారు. స్థానిక జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లా రవాణా శాఖ అధికారులు రూపొందించిన గుడ్ సమరిటన్ పోస్టర్‌ను జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి ఎస్. ఇలక్కియ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి మొదటి గంట చాలా కీలకమైన సమయమని, దీనినే గోల్డెన్ అవర్ గా పరిగణించాలన్నారు .ఈ మొదటి గంటలో సరైన వైద్యం అందించినట్లయితే, ప్రాణాలు కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని బాధితులు త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని ఆమె అన్నారు. ప్రమాదాలకు గురైన వారిని ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు చాలా మంది భయపడుతున్నారని, కేసుల్లో ఇరుక్కుంటామేమోనని ఆందోళన చెందుతున్నారని, కానీ అలాంటి భయం అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం రహవీర్ చట్టం తీసుకువచ్చిందని, మోటారు వాహనాల చట్టం సెక్షన్ 134 (ఏ) ప్రకారం రహవీర్ (గుడ్ సమరిటన్) లకు రక్షణ కల్పించబడుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాద సమాచారాన్ని ఫోన్ ద్వారా పోలీసులకు లేదా అత్యవసర సర్వీసులకు తెలియజేసిన వారు, క్షతగాత్రులను ఆసుపత్రిలో చేర్పించిన వారు, తమ పేరు లేదా వ్యక్తిగత సమాచారం ఇవ్వాల్సిన అవసరం లేదని, ఎవరూ వత్తిడి చేయరని ఆమె చెప్పారు. ప్రమాద బాధితులను ఆసుపత్రిలో చేర్పించి వెళ్లిపోవచ్చని తెలిపారు. గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రిలో చేర్పించిన రహవీర్ (గుడ్ సమరిటన్)లకు ప్రభుత్వం ప్రోత్సాహక బహుమతిగా రూ. 25 వేలు అందజేస్తుందని అన్నారు. ప్రమాద బాధితులకు తమ వంతు బాధ్యతగా సహాయం అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవోలు కె. బాలకృష్ణ, కె. మాధురి, కె. వెంకటేశ్వరరావు, మోటార్ వెహికల్ తనిఖీ అధికారులు ఎ. ఉదయ శివ ప్రసాద్, డివి రమణ, మహమ్మద్ అలీ పాల్గొన్నారు.

# అర్జీదారుల సంతృప్తే పనితీరుకు గీటురాయి

### ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి

### జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు 133 అర్జీలు

### జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ



**విజయవాడ:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిబద్ధతతో, నాణ్యతతో పరిష్కరించాలని.. అర్జీదారుల సంతృప్తే అధికారుల పనితీరుకు గీటురాయని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు. సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో రెవెన్యూ క్లినిక్, శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో నాన్ రెవెన్యూ పీజీఆర్ఎస్ అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఇలక్కియ, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం తదితరులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. 62 రెవెన్యూ అర్జీలు, 71 రెవెన్యూ యేతర అర్జీలు కలిపి మొత్తం 133 అర్జీలు వచ్చాయి. రెవెన్యూ యేతర అర్జీల్లో పురపాలక శాఖకు 18, పంచాయతీరాజ్ శాఖకు 16, పోలీసు శాఖకు 16, డీఆర్డీఏకు 4, పౌర సరఫరాల శాఖకు మూడు అర్జీలు వచ్చాయి. విద్య, ఆరోగ్యం, గృహ నిర్మాణం, రహదారులు-భవనాల శాఖలకు రెండు చొప్పున అర్జీలు రాగా డ్వామా, ఇరిగేషన్, విభిన్న ప్రతిభావంతులు, లేబర్, ఖజనా, పర్యాటకం, రవాణా శాఖలకు ఒక్కో అర్జీ వచ్చాయన్నారు. వీటిపై ప్రత్యేక దృష్టిపెట్టి క్షేత్రస్థాయి అధికారులతో పటిష్ట సమన్వయంతో జాప్యానికి తావులేకుండా పరిష్కరించాలన్నారు. ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి, క్షేత్రస్థాయి అధికారుల సహకారంతో నిర్దేశ గడువులోగా అర్జీలు పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఇలక్కియ సూచించారు. నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

# వేమన పద్యాలు.. సామాజిక చైతన్య దీపికలు

### జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ



**విజయవాడ:** ప్రజాకవి, సంఘ సంస్కర్త యోగి వేమన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని.. ఆయన పద్యాలు సామాజిక చైతన్యానికి ప్రతీకలు అని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు. సోమవారం యోగి వేమన జయంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులతో కలిసి యోగి వేమన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సామాజిక చైతన్యంతో కూడిన వేమన పద్యాల సాహిత్య ఔన్నత్యాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జేసీ ఇలక్కియ మాట్లాడుతూ సమాజంలోని వివిధ సమస్యలను భిన్న కోణాల్లో స్పృశించి.. వేమన తన పద్యాల్లో విలువలను చొప్పించారని పేర్కొన్నారు. నేటి తరానికి యోగి వేమన జీవితం, శతక సాహిత్యం గురించి అవగాహన పెంపొందించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సరళ భాషలో, ఉదాహరణలతో వేమన పద్యాలు ప్రతి ఒక్కరి హృదయాలను స్పందింపజేస్తాయని జేసీ ఇలక్కియ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల వేదికలో 31 ఫిర్యాదుల స్వీకరణ



### సత్వర పరిష్కారానికి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలు

**అనకాపల్లి:** జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మొత్తం 31 ఫిర్యాదులను స్వీకరించారు. దీనిలో భాగంగా.. భూ తగాదాలు 15, కుటుంబ కలహాలు 1, ఇతర విభాగాలకు చెందినవి 15 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ తుహిన్ సిన్హా సంబంధిత అధికారులను ఆదేశిస్తూ, ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని సూచించారు. ఏడు రోజుల్లోపు విచారణ పూర్తిచేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. చేపట్టిన చర్యల నివేదికలను జిల్లా పోలీసు కార్యాలయానికి తప్పనిసరిగా సమర్పించాలని ఎస్పీ స్పష్టం చేశారు. ఫిర్యాదు దారులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్న ఎస్పీ.. ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన బాధ్యత. ప్రజా సమస్యలను చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించడంలో అనకాపల్లి జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖ ఉత్సవ్‌లో స్థానిక కళాకారులకు అవకాశాలివ్వండి

### జిల్లా కలెక్టర్‌కు అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు లేఖ



**నర్సీపట్నం:** ఈ నెల 23 నుంచి ప్రారంభం కానున్న ప్రతిష్టాత్మక 'విశాఖ ఉత్సవ్' సంబరాల్లో స్థానిక కళాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం విశాఖపట్నం జిల్లా కలెక్టర్ కు ఒక లేఖ రాశారు. విశాఖ ఉత్సవ్ జరగనుండటం పట్ల స్పీకర్ అయ్యన్న హర్షం వ్యక్తం చేసారు. గతంలో జరిగిన ఉత్సవాల్లో స్థానిక కళాకారులను ప్రోత్సహిస్తూ జిల్లా యంత్రాంగం వారికి అవకాశాలు కల్పించిన విషయాన్ని గుర్తుచేశారు. గత ఆదివారం స్థానిక కళాకారులు తనను కలిసి, ఉత్సవాల్లో తమ కళను ప్రదర్శించేందుకు అవకాశం ఇప్పించాలని వినతిపత్రం సమర్పించినట్లు ఆయన లేఖలో పేర్కొన్నారు. వేలాదిమంది కళాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వారి కోరిక సమంజసమని స్పీకర్ అభిప్రాయపడ్డారు. ప్రధాన వేదిక వద్ద వీలుకాకపోయినా, వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసే ఇతర వేదికల వద్దనైనా స్థానిక కళాకారులకు అవకాశం కల్పిస్తే బాగుంటుందని ఆయన సూచించారు. కళాకారులు ఇచ్చిన వినతిపత్రాన్ని పరిశీలించి, గతంలో మాదిరిగానే వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కలెక్టర్‌ను కోరారు.

# చల్లపల్లి ఎస్ఐగా దుర్గా ఆంజనేయులు



**చల్లపల్లి:** నూతన ఎస్ఐగా దంపనబోయిన దుర్గా ఆంజనేయులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గుడ్లవల్లేరు పోలీస్టేషన్లో పీఎస్ఐగా పనిచేసిన ఆయన చల్లపల్లి ఎస్ఐగా తొలిపోస్టింగ్ అందుకుని ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. చల్లపల్లి ఎస్ఐగా పనిచేసిన కె.వై.దాస్ కంకిపాడు ఎస్-2గా బదిలీపై వెళ్లారు.

# ఐవీఎం సేవలు స్ఫూర్తిదాయకం



**చల్లపల్లి:** పేదవర్గాలకు అండగా ఉంటూ విద్య, వైద్యం, జీవనోపాధికి సహాయం అందిస్తున్న ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ సేవలు స్ఫూర్తిదాయకం అని ఎల్విప్రసాద్ హాస్పటల్ ఆప్తమాలజీ కన్సల్టెంట్ డాక్టర్ జి.దివ్య అన్నారు. చల్లపల్లి మండలం పురిటిగడ్డలో ఐవీఎం ఆధ్వర్యంలో పురిటిగడ్డ, నడకుదురు, యార్లగడ్డ గ్రామాలకు చెందిన 100 మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులను వితరణగా అందచేశారు. సోమవారం ఐవీఎం హోంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ దివ్య, ఐవీఎం డైరెక్టర్ డా.వేములపల్లి సురేష్ రోజా దంపతులతో కలిసి పేదలకు సరుకులను పంపిణీ చేశారు. ప్రతి నెలా నిరుపేదలకు సహాయం చేయటంతోపాటు పర్మినెంట్ ప్రాజెక్టులో భాగంగా ప్రతిభావంతులైన పేద పిల్లలకు ప్రతి ఏటా ఫీజులు కట్టి చదివించటం, ఉన్నతవిద్యకు సహకారం అందించటం ముదావహం అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధి వేములపల్లి విజయ తదితరులు పాల్గొన్నారు.

# బౌద్ధ స్థూపాన్ని సందర్శించిన రామారావు



**ఘంటసాల:** గ్రామంలోని ప్రముఖ బౌద్ధ స్థూపాన్ని పద్మశ్రీ అవార్డు గ్రహీత రామారావు సందర్శించారు. జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రె పాటి వెంకట రామకృష్ణ బౌద్ధ స్థూపాన్ని, బౌద్ధ శిల్ప సంపద గురించి వివరించారు. ఈ సందర్భంగా రామారావును ఎమ్మెల్యే తనయుడు మండలి వెంకట్రామ్ (రాజా), వెంకట రామకృష్ణ దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఘంటసాల చరిత్రకు సంబంధించిన పుస్తకాలను వెంకట రామకృష్ణ రామారావుకు అందజేశారు.

# విద్యుత్ శాఖ ఈఈగా రామకృష్ణ



**నర్సీపట్నం:** ఆపరేషన్ డివిజన్ విద్యుత్ శాఖ కార్యనిర్వహణ ఇంజినీర్ (ఈఈ)గా రామకృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పెదబొడ్డేపల్లి లోని విద్యుత్ శాఖ కార్యాలయంలో ఆయన అధికారికంగా విధుల్లో చేరారు. ఇప్పటి వరకు నర్సీపట్నం డివిజన్‌లో ఈఈగా పనిచేసిన అప్పారావును అనకాపల్లికి బదిలీ చేశారు. ఆయన స్థానంలో కశింకోట విద్యుత్ శాఖలో విధులు నిర్వహించిన రామకృష్ణను నియమించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంతో పాటు సాంకేతిక పరమైన విద్యుత్తు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. సిబ్బంది సమన్వయంతో ప్రభుత్వ లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేస్తామని ఏపిఈపిడిసిఎల్ ఈఈ రామకృష్ణ పేర్కొన్నారు.